సూర్య 17వ వసంతంలోకి... www.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 7 మే 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 192

పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం బహళ చతుర్దశి ఉ.11.00, అశ్వని మ.3.14, వర్జ్యం మ.11.28 నుంచి 12.58 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.06 నుంచి 8.57 వరకు

## వైసిపీ పాలనలో అభివృద్ధి నిల్

# అవినీతి ఫుల్

- మూడు రాజధానుల పేరిట ఏపీ లూటీ
- ఏపీలో మద్యం నిషేధమని అధికారంలోకి వచ్చి మద్యం సిండికేట్‌గా మారింది
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి డబుల్ ఇంజిన్ సర్కారు రావాలి
- కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీలతో గెలిపించండి
- రాజమండ్రి ఎన్నికల సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ






ఆంధ్రప్రదేశ్ అభివృాద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కారు ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ) అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. గోదావరి మాతకు ప్రణామాలు.. ఈ నేల మీదే ఆదికవి నన్నయ్య తొలి కావ్యం రాశారు. ఇక్కడి నుంచే ఇప్పుడు కొత్త చరిత్ర లిఖించబోతున్నాం అంటూ మోదీ తెలుగులో తన ప్రసంగం ప్రారంభించారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వం అవినీతిని జెట్ స్పీడ్‌తో పరిగెత్తించింది. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని పూర్తిగా తిరస్కరిస్తారు.



## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

- తీవ్ర ఒత్తిడికి గురైన మార్కెట్లు
- 17 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 33 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

వివరాలు-5లో



3 లో

## ఏపీ కొత్త డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా

### ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు

ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్నికల సంఘం సోమవారం ఆదేశాలు జారీ చేసింది. సీఎస్ జవహర్ రెడ్డికి ఈసీ సమాచారం అందించింది. వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించింది. కాగా, వరుస ఫిర్యాదులతో డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిపై ఈసీ బదిలీ వేటు వేసిన సంగతి తెలిసిందే.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మానసిక వైకల్యంతో

# ఉన్న సైకో జగన్

- పదవి కోసం ఎంతకైనా తెగించే దుర్మార్గుడు జగన్
- పాపాపు సొమ్ముతో పెద్దిరెడ్డికి కొవ్వెక్కింది
- పెద్దిరెడ్డి, ఆయన తమ్ముడు, కొడుకు ముగ్గురు కలిసి చిత్తూరు జిల్లాను దోచేశారు
- తంబళ్లపల్లె ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు

రాయలసీమలో పుట్టాను. రాయలసీమ బిడ్డను నేను. ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు సభకు వచ్చారు. సూర్యుడు మిమ్మల్ని చూసి భయపడుతున్నారు. రాయలసీమ మనదే. గత ఎన్నికల్లో రాయలసీమలో 52 సీట్లకు గాను 49 సీట్లు సైకో గెలిచాడు.



3 లో

## 5 ట్రిలియన్ ఎకానమీలో భాగస్వాములవుతాం



3 లో

- వికసిత్ భారత్ మోడీ కల... వికసిత్ ఏపీ చంద్రబాబు, పవన్ లక్ష్యం
- ధ్వంసమైన రాష్ట్రాన్ని నమో సహకారంతో ముందుకు తీసుకెళ్తాం
- రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి సహయం, సహకారాలు అందించండి
- వేమగిరి ఎన్నికల ప్రచారసభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

# వైఎస్ వారసుడిని నేనే

- షర్మిల వ్యాపారం చేసుకోవాలి
- ఒకరికి మించి రాజకీయాల్లోకి వస్తే.. అది కుటుంబంలో చీలిక
- రేవంత్ ద్వారా చంద్రబాబు షర్మిలను నాపై ప్రయోగించారు
- షర్మిల వల్ల నాకెలాంటి నష్టముండదు
- ఓ జాతీయ చానెల్ ఇంటర్వ్యూలో జగన్

వైఎస్ రాజకీయ వారసుడిగా తనకు మాత్రమే గుర్తింపు ఉందని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఒక తరంలో ఒకే కుటుంబం నుంచి ఒకరికి మించి రాజకీయాల్లోకి వస్తే.. అది అనివార్యంగా కుటుంబంలో చీలికకు దారితీస్తుందని తన సోదరి షర్మిలను ఉద్దేశించి అన్నారు. ఆయన ఓ జాతీయ చానెల్ ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఏపీ రాజకీయాల్లో జగన్ ఓ వైపు- మిగతా వాళ్లంతా మరోవైపు అన్నట్లుగా ఎన్నికలు జరుగుతున్న విషయం చూస్తూనే ఉన్నాం. తాను సింగిల్ అంటూ ఆయన కూడా చెప్పుకుంటున్నారు.



2 లో

## అంతా ఇంతే!




ఆయనలాగా రెండోసారి మీరే సీఎం అవుతారా సార్

## ఏపీ ప్రజల తరపున మోడీకి

# చేతులెత్తి నమస్కరిస్తున్నా

- రాజమండ్రి సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగం
- ప్రధాని మోడీని వేనోళ్ల కొనియాడిన జనసేనాని
- ప్రధాని గొంతెత్తితే ప్రతి పౌరుడి అణువణువు కదిలిపోతుందని వ్యాఖ్యలు
- ప్రధాని ఎంతో పెద్దమనసుతో కూటమికి ఆశీస్సులు తెలిపారని వెల్లడి

వేమగిరిలో ఏర్పాటు చేసిన కూటమి సభకు జనసేనాని పవన్ కల్యాణ్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీని వేనోళ్ల కీర్తించారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని, భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ అని కొనియాడారు.



3 లో

# బిఆర్ఎస్‌ను బిజెపికి తాకట్టు పెట్టారు

- మోడీ తెలంగాణకి ఇచ్చింది ఏమీ లేదు గాడిద గుడ్డు తప్పితే
- కెసిఆర్ ఈటల పగలు కుస్తీ రాత్రి దోస్తీ
- ఎంపీ ఎన్నికల్లో టిఆర్ఎస్ దిష్టిబొమ్మలను పెట్టారు
- నామమాత్రంగా పోటీ చేస్తుంది
- ఈటల రాజేందర్ కెసిఆర్‌తో కలిసి తెలంగాణను విధ్వంసం చేయలేదా
- దొంగలకు సద్దులు కట్టింది ఈటల రాజేందర్ కాదా
- పదేళ్లు మంత్రిగా ఉండి ఎప్పుడైనా ఉప్పల్ వచ్చావా
- దేశంలో అధికారంలోకి రాబోయే ఇండియా కూటమియే
- సీఎం రేవంత్ రెడ్డి

పార్లమెంట్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితిని భారతీయ జనతా పార్టీకి తాకట్టు పెట్టిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం ఉప్పల్ కార్నర్ మీటింగ్ లో ముఖ్యమంత్రి మాట్లాడారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పదేళ్లుగా తెలంగాణ నుండి లక్షలాది కోట్ల రూపాయల నిధులు తీసుకొని తెలంగాణ అభివృాద్ధికి ఇచ్చింది గాడిద గుడ్డు తప్పితే మరేమీ లేదని విమర్శించారు.



6 లో

## నిర్మాణదారుల సమస్యలను పరిష్కరిస్తా : సుజనా చౌదరి




విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించి భవన నిర్మాణ కార్మికులకు బిల్డర్లకు అండగా ఉంటానని పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏపీ చైర్మన్ నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం భవానీపురం ఎస్ కన్వెన్షన్ సెంటర్లో విజయవాడ బిల్డర్స్ కాంట్రాక్టర్స్ – బిల్డింగ్ వర్కర్స్ ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుజనా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భవన నిర్మాణదారుల సమస్యలను పరిష్కరించి అసంఘటితరంగ కార్మికులకు అండగా నిలబడతానన్నారు. జగన్ అనాలోచిత నిర్ణయాలతో నిర్మాణరంగం కుదేలైందని మూడు ముక్కలాటతో అమరావతి పనులు నిలిపివేయడంతో కార్మికులు పొట్ట చేత పట్టుకుని పొరుగు రాష్ట్రాలకి వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.ఐదేళ్ల పాలనలో నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేసి పైశాచిక ఆనందం పొందాడన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం కొనసాగించి ఉంటే లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించేవన్నారు. నిర్మాణరంగం కుదేలవడం వలన బిల్డర్లు డీలాపడిపోయారని కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. టీడీపీ హయాంలో కళకళలాడిన నిర్మాణరంగం ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. సిమెంట్ ఇసుక స్టీల్ ధరల పెంపు కూడా నిర్మాణాలపై ప్రభావం చూపిందని ధరల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అమరావతిని అభివృద్ధి చేసి నిర్మాణదారులను కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాద్ క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వైవి రమణారావు క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ జాయింట్ సెక్రటరీ రమేష్ అంకినీడు పరుచూరి కిరణ్ బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ ప్రెసిడెంట్ మండవ వసంత్ ప్రతినిధులు రామకోటయ్య పెనుగొండ సుబ్బా రాయుడు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# వైసిపీ పాలనలో అభివృద్ధి నిల్, అవినీతి ఫుల్

- మూడు రాజధానుల పేరిట ఏపీ లూటీ
- ఏపీలో మద్యం నిషేధమని అధికారంలోకి వచ్చి మద్యం సిండికేట్‌గా మారింది
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి డబుల్ ఇంజిన్ సర్కారు రావాలి
- కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీలతో గెలిపించండి
- రాజమండ్రి ఎన్నికల సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ



రాజమహేంద్రవరం: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కారు ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ) అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. గోదావరి మాతకు ప్రణామాలు.. ఈ నేల మీదే ఆదికవి నన్నయ్య తొలి కావ్యం రాశారు. ఇక్కడి నుంచే ఇప్పుడు కొత్త చరిత్ర లిఖించబోతున్నాం అంటూ మోదీ తెలుగులో తన ప్రసంగం ప్రారంభించారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వం అవినీతిని జెట్ స్పీడ్‌తో పరిగెత్తించింది. అభివృద్ధి సున్నా.. అవినీతి వందశాతం. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని పూర్తిగా తిరస్కరిస్తారు. రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి చెందాలంటే ఎన్డీయే ప్రభుత్వం ఉండాలి. వైకాపా సర్కారు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. ఈ రాష్ట్రం ప్రతిభావంతులైన యువతకు నెలవు. టెక్నాలజీలో ఏపీ యువత శక్తిని ప్రపంచం గుర్తించింది. దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో రాష్ట్రం కూడా అంతే స్పీడ్‌తో అభివృద్ధి చెందాలి. కానీ, కేంద్ర ప్రాజెక్టుల అమలును రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేసింది. డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు పూర్తి అప్రమత్తంగా ఉండాలి. పదేళ్ల క్రితం దేశాన్ని కాంగ్రెస్ పార్టీ అధోగతి పాలు చేసింది. ఈడీ.. ఈడీ.. అంటూ ఇండియా కూటమి గగ్గోలు పెడుతోంది. కాంగ్రెస్ నేతల వద్ద గుట్టల కొద్దీ డబ్బు బయట పడుతోంది. ఆ పార్టీ నేతల డబ్బును మెషీన్లు కూడా లెక్కపెట్టలేకపోతున్నాయి

మూడు రాజధానులు చేస్తామన్నారు.. చేయలేదు కానీ, మూడు రాజధానుల పేరిట ఏపీని లూటీ చేశారు. ఏపీలో మద్యం నిషేధిస్తామని అధికారంలోకి వచ్చిన వైకాపా.. గద్దె నెక్కిన తర్వాత మద్యం సిండికేట్‌గా తయారైంది. వైకాపా ప్రభుత్వానికి అవినీతి నిర్వహణ తప్ప.. రాష్ట్ర ఆర్థిక నియంత్రణ తెలియదు. రాష్ట్ర ఖజానాను వైకాపా ఖాళీ చేసింది. పోలవరం కోసం కేంద్రం రూ.15వేల కోట్లు ఇచ్చింది. కానీ, ఆ ప్రాజెక్టును ఈ ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసింది. రైతుల ఆశలపై వైకాపా ప్రభుత్వం నీళ్లు చల్లింది. కూటమి ప్రభుత్వం వచ్చాక పోలవరం సహా ఏపీ సమస్యలన్నీ పరిష్కరిస్తాం. రాజధానికి కేంద్రం రూ.15వేల కోట్లు ఇవ్వాలనుకుంది. కానీ, కేంద్రం నిధులను రాష్ట్ర ప్రభుత్వం అందుకోలేక పోయింది. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక చరిత్ర ఉన్న భూమి. రాముడి చరిత్రను సినిమాల ద్వారా ఎన్టీఆర్ ఇంటింటికీ తీసుకెళ్లారు. అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠను కాంగ్రెస్ బహిష్కరించింది. ఆ కార్యక్రమానికి వచ్చిన ఒక నేతను కాంగ్రెస్ బహిష్కరించింది. దిల్లీ– ముంబయి కారిడార్ మాదిరి విశాఖ–చెన్నై కారిడార్ నిర్మాణం చేపడతాం. విశాఖ–చెన్నై కారిడార్‌తో కాకినాడ పోర్టుకు సరకు రవాణా సులభతరం అవుతుంది. చెన్నై–కోల్‌కతా హైవే, రాజమహేంద్రవరం విమానాశ్రయం ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మారుస్తాయి. ఏపీకి మోదీ గ్యారంటీ, చంద్రబాబు నేతృత్వం, పవన్ విశ్వాసం ఉన్నాయి. కూటమి అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించాలి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కూటమికి ఓటేయండి అని మోదీ విజ్ఞప్తి చేశారు.



**దేశానికి గుండె ధైర్యం మోదీ: పవన్ కల్యాణ్**

అయోధ్యకు శ్రీరామచంద్రుడిని తీసుకొచ్చిన మహానుభావుడు నరేంద్రమోదీ అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. భారత సమాజానికి గుండె ధైర్యమే మోదీ అని కొనియాడారు. పదేళ్ల పాలనలో శత్రువులు భారత్‌వైపు కన్నెత్తి చూడాలంటే భయపడే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. భారత్ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి ప్రధాని మోదీ. ఆయన గొంతెత్తితే దేశంలో అణువణువూ స్పందిస్తోంది. కేంద్ర పథకాలను వైకాపా తన పథకాలుగా చెప్పుకొంటోంది. కేంద్ర పథకాలను జగన్ అందిపుచ్చుకోలేకపోయారు. ఐదు కోట్ల మంది ప్రజలను హింసించారు. కేంద్రం ఇచ్చే ఇళ్లకు జగనన్న కాలనీలు అని పేరు పెట్టుకున్నారు. ఏపీలో లక్షలాది మంది యువత ఉన్నారు. దేశానికి జాతీయ జెండాను అందించిన నేల ఇది. మోదీ వికసిత్ భారత్ కలలో మేమూ భాగస్వాములవుతాం. గతంలో పద్మఅవార్డులు రాజకీయాలు చేసే వారికే వచ్చేవి. కానీ, మోదీ ప్రధాని అయిన తర్వాత అర్హులైన వారికే దక్కుతున్నాయి అని పవన్ అన్నారు.

**నరేంద్రమోదీ విశ్వజీత్: లోకేశ్**

ప్రధాని నరేంద్ర మోదీ విశ్వజీత్ ( విశ్వాన్ని జయించినవారు) అని నారా లోకేశ్ అన్నారు. భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపుతున్నారని చెప్పారు. దేశానికి మోదీ అవసరం ఎంతో ఉంది. దేశం దశ.. దిశ మార్చింది నమో అనే నాలుగు అక్షరాలు. వికసిత్ భారత్ మోదీ కల.. వికసిత్ ఏపీ బాబు, పవన్ కల. పొత్తు కోసం త్యాగం చేసి పవన్ కల్యాణ్ తొలి అడుగు వేశారు 226 రోజులపాటు 3వేల కి.మీపైగా పాద యాత్ర చేసి.. ప్రజల కష్టాలను చూశాను. తెదేపా హయాంలో రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టించాం. విశాఖను ఐటీ హబ్‌గా చేశాం. యువతకు ఉపాధి ఎలా అందించాలో చంద్రబాబుకు బాగా తెలుసు. జగన్ పాలనలో మొదటి బాధితులు యువతే. కొత్త కంపెనీలు తేకపోగా.. పాత కంపెనీలను వెళ్లగొట్టారు. మంగళగిరిలోని ఎయిమ్స్ ఆస్పత్రికి రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు కూడా ఇవ్వలేకపోయింది అని లోకేశ్ విమర్శించారు.

## రాష్ట్రంలో ఐదేళ్లు సుస్థిర పాలన



నిండ్ర, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రం లో ఐదేళ్లు సుస్థిర పాలన అందించామని, భారీ మెజారిటీతో మళ్ళీ గెలిపిస్తే సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా పిలువునిచ్చారు. నిండ్ర మండలం శ్రీరాంపురం, కావనూరు, చవరంబాకం, కె.ఆర్.పురంలలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ మరోసారి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, నగరిలో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. నిండ్ర మండలం శ్రీరాంపురం, కావనూరు, చవరంబాకం, కె.ఆర్.పు రం లలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి రోజమ్మకు అడుగడుగునా ఘనస్వాగతం లభించింది. మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలుకగా, యువత జగనన్నకు రోజమ్మ కు జేజేలు పలికి బ్రహ్మరథం పట్టారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, నగరి నియోజకవర్గంలో తాను గత ఐదేళ్ళలో అమలు చేసిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఎన్నికల ప్రచారంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, వైస్ ప్రెసిడెంట్లు క్రియాశీల సభ్యులు, జే.సి.ఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కమిటీ చైర్మన్లు, మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ కొత్త డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా



అమరావతి : ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్నికల సంఘం సోమవారం ఆదేశాలు జారీ చేసింది. సీఎస్ జవహర్ రెడ్డికి ఈసీ సమాచారం అందించింది. వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించింది. కాగా, వరుస ఫిర్యాదులతో డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిపై ఈసీ బదిలీ వేటు వేసిన సంగతి తెలిసిందే. కొత్త డీజీపీ కోసం ముగ్గురి పేర్లు పంపించాలని ఆదివారం ఎన్నికల సంఘం సీఎస్ ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో ముగ్గురి పేర్లతో కూడిన ప్యానల్ ను రాష్ట్ర ప్రభుత్వం ఈసీకి పంపించింది. సీనియార్టీ జాబితాలో ఉన్న ఐపీఎస్ అధికారులు ద్వారకా తిరుమలరావు, మాదిరెడ్డి ప్రతాప్, హరీష్ కుమార్ గుప్తా పేర్లను కొత్త పోలీస్ బాస్ పోస్ట్ కోసం సిఫార్సు చేసింది. వీరిలో హరీష్ కుమార్ గుప్తాను కొత్త డీజీపీగా నియమిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయించింది. 1992వ బ్యాచ్ కు చెందిన హరీష్ గుప్తా ప్రస్తుతం హోంశాఖ కార్యదర్శిగా ఉన్నారు. కాగా, ద్వారకా తిరుమలరావు 1990వ బ్యాచ్ కు చెందిన వారు కాగా, మాదిరెడ్డి ప్రతాప్ 1991వ బ్యాచ్ కు చెందినవారు.

## ప్రధాని నరేంద్ర మోడీకి ఏపీ సమస్యల హారం



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రధాని నరేంద్ర మోదీకి ఏపీ సమస్యల హారంతో స్వాగతం పలుకుతున్నామని, జైభారత్ నేషనల్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతిన వెంకట రామారావు చెప్పారు. దేశానికి ప్రధాని అయి ఉండి, సార్వత్రిక ఎన్నికల సమయంలో విజయవాడ నగరానికి వచ్చి రోడ్ షో చేస్తున్నందుకు ఆయన్ని అభినందిస్తున్నామన్నారు. విజయవాడ ప్రెస్ క్లబ్ లో సోమవారం పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇంత దూరం వచ్చిన ప్రధాని మోదీజీ తమ పశ్చిమ నియోజకవర్గంలో పర్యటిస్తే ఇంకా మేలు జరుగుతుందని, కేవలం బందరు రోడ్డులో రోడ్ షో చేస్తే ఎవరికి ఉపయోగం అని విమర్శించారు. ఇంతకాలం ఆంధ్రప్రదేశ్ ని పట్టించుకోని ఆయన ఇవుడు ఏ ముఖం పెట్టుకుని ఇక్కడికి వస్తారని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, నిర్దిష్ట రైల్వే జోన్ కల్పించకుండా ఇక్కడిని వచ్చి ఏం లాభమని పోతిన వెంకట రామారావు ఎద్దేవా చూశారు. అమరావతికి స్వయంగా తానే వచ్చి నాడు శంకుస్థాపన చేసి, పదేళ్ళ వరకు నోరెందుకు మెదపలేదని ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, అమరావతి రాజధానిపై ప్రకటన, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ, నిర్దిష్ట రైల్వే జోన్... ఇలా అన్నిసమస్యల్ని పరిష్కరించిన తర్వాతే ఆయన ఇక్కడికి ప్రచారానికి రావాలన్నారు.

## రూ.600 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి




విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గాన్ని తాను ఎమ్మెల్యేగా ఉన్న 2014‘19 సంవత్సర కాలంలో 600 కోట్ల రూపాయలతో వివిధ రకాల అభివృద్ధి పనులు నిర్వహించినట్టు మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన మీట్‌ది ప్రెస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ప్రకాష్‌నగర్‌లో మోడల్ రైతు బజారును ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సత్యనారాయణపురంలో అంతిమయాత్ర భవన్‌ను నిర్మించానని తెలిపారు. అద్దెకు ఉన్నవారి కుటుంబ సభ్యులు ఎవరైనా చనిపోతే ఇంటి యజమానులు మృతదేహాన్ని అక్కడికి రానిచ్చేవారు కాదు. అంతేగాకుండా విదేశాలలో ఉన్న వారు ఇక్కడికి రావాలంటే కనీసం రెండు రోజులు సమయం పడుతుంది. ఈలోగా మృతదేహాన్ని ఎక్కడ భద్రపరచాలో తెలియని అయోమయంలో పడిపోయేవారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అంతిమ యాత్ర భవన్‌ను తాను నిర్మించినట్టు చెప్పారు. సింగ్‌నగర్ ఫ్లైఓవర్‌పై విపరీతంగా ట్రాఫిక్ రద్దీ పెరగడంతో, రామకృష్ణాపురంలో బుడమేరు వద్ద ఆర్.యు.బి నిర్మించానన్నారు. 16 డివిజన్లలలో ప్రాథమిక వైద్య కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. టిడ్కో లో లక్ష ఇళ్ల ప్రతిపాదనలో 10 వేలు ఇళ్లు నిర్మించామని తెలిపారు. వైకాపా ప్రభుత్వ హయాంలో మధురానగర్ ఆర్.యు.బి ఐదు సంవత్సరాల కాలం సాగదీశారని, దీనిని బట్టి వారి పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుందన్నారు.

## అనంతపురం డీఐజీ అమ్మిరెడ్డిపై ఈసీ వేటు




అమరావతి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనంతపురం జిల్లాలోని పలువురు అధికారులపై ఎన్నికల సంఘం బదిలీ వేటు కొనసాగుతోంది. ఇటీవల ఎస్పీ అన్బురాజన్‌ను బదిలీ చేసిన ఈసీ, తాజాగా అనంతపురం డీఐజీ అమ్మిరెడ్డిపై వేటు వేసింది. తక్షణమే విధుల నుంచి రిలీవ్ కావాలని ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు ఎన్నికల విధులు అప్పగించొద్దని ఉన్నతాధికారులను ఆదేశించింది. ఆ బాధ్యతలను దిగువ స్థాయి అధికారికి అప్పగించాలని సూచించింది. వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ విపక్షాల నుంచి ఫిర్యాదులు రావడంతో ఈసీ చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.కాగా, అధికార వైసీపీకి అమ్మిరెడ్డి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ప్రతిపక్షాల నుంచి ఫిర్యాదులు రావడంతో ఎన్నికల సంఘం ఆయనపై చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, ఇటీవలే అనంతపురం జిల్లా ఎస్పీ అన్బురాజన్ ను బదిలీ చేసిన ఈసీ.. ఆయన స్థానంలో అమిత్ బర్దర్ ను నియమించింది. వైసీపీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారనే ఫిర్యాదులతోనే అన్బురాజన్ ను బదిలీ చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు, అనంతపురం అర్బన్ డీఎస్పీగా వీరరాఘవరెడ్డి స్థానంలో టీ.వీ.వీ ప్రతాప్ కుమార్, రాయచోటి డీఎస్పీగా సయ్యద్ అహ్మద్ భాషా స్థానంలో రామచంద్రరావును నియమిస్తూ ఎన్నికల సంఘం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం బాధ్యతలు స్వీకరించాలని కొత్త డీఎస్పీలను ఆదేశించింది.

# వైఎస్ వారసుడిని నేనే

- షర్మిల వ్యాపారం చేసుకోవాలి
- ఒకరికి మించి రాజకీయాల్లోకి వస్తే.. అది కుటుంబంలో చీలిక
- రేవంత్ ద్వారా చంద్రబాబు షర్మిలను నాపై ప్రయోగించారు
- షర్మిల వల్ల నాకెలాంటి నష్టముండదు
- ఓ జాతీయ చానెల్ ఇంటర్వ్యూలో జగన్




అమరావతి :వైఎస్ రాజకీయ వారసుడిగా తనకు మాత్రమే గుర్తింపు ఉందని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఒక తరంలో ఒకే కుటుంబం నుంచి ఒకరికి మించి రాజకీయాల్లోకి వస్తే.. అది అనివార్యంగా కుటుంబంలో చీలికకు దారితీస్తుందని తన సోదరి షర్మిలను ఉద్దేశించి అన్నారు. ఆయన ఓ జాతీయ చానెల్ ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఏపీ రాజకీయాల్లో జగన్ ఓ వైపు– మిగతా వాళ్లంతా మరోవైపు అన్నట్లుగా ఎన్నికలు జరుగుతున్న విషయం చూస్తూనే ఉన్నాం. తాను సింగిల్ అంటూ ఆయన కూడా చెప్పుకుంటున్నారు. టీడీపీ–బీజేపీ–జనసేనతో కూడిన మిత్రపక్షాలు ఓ వైపు– జగన్ ఓ వైపు ఎన్నికల్లో హోరాహోరీ తలపడుతున్నారు. అయితే ఈ ఎన్నికల్లో ఇంకో ముఖ్య విషయం కూడా ఉంది. జగన్ సోదరి షర్మిల కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి తన అన్నకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు.మొదట తెలంగాణలో సొంత పార్టీ స్థాపించి ఎన్నికల ముందు వరకూ పోరాడిన షర్మిల అనూహ్యంగా ఆంధ్రలో అడుగుపెట్టారు. తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి ఈ పార్టీ పగ్గాలు చేపట్టారు. జగనన్న వదిలిన బాణం అని చెప్పుకున్న ఆమె.. ఆయన వైపే దూసుకు వెళుతున్నారు. జగన్ పాలనతో పాటు.. తమ కుటుంబంలో జరిగిన చిన్నాన్న హత్య కేసు విషయంలో జగన్ ను టార్గెట్ చేశారు. అయితే దీనిపై పెద్దగా స్పందించని జగన్ ... ఓ చానెల్ ఇంటర్వ్యూలో మాత్రం వివరంగానే స్పందించారు.షర్మిల కాంగ్రెస్ పార్టీ ద్వారా తనను టార్గెట్ చేయడంలో చంద్రబాబు రేవంత్ పాత్ర ఉందని జగన్ ఆరోపించారు. తెదేపా అధినేత చంద్రబాబు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ద్వారా షర్మిలను తనకు వ్యతిరేకంగా మలిచారని చెప్పారు. తన సోదరిలిద్దరూ చంద్రబాబు చెప్పినట్లు నడుచుకుంటున్నారు అని ఆరోపించారు. తమ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టిన, తన అన్నను జైలులో పెట్టిన కాంగ్రెస్ పార్టీతో చేతులు కలపడం కన్నా దారుణం ఏముంటుందన్నారు.ఇదే ఇంటర్వ్యూలో జగన్ మరికొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక రాజకీయ కుటుంబంలో ఒక తరానికి ఒకరే నాయకత్వం వహిస్తారని .. ప్రస్తుతం వైఎస్ వారసుడిగా తాను ఉన్నందున షర్మిల రాజకీయాల్లోకి రాకుండా వ్యాపారాలు చూసుకుంటే బాగుండేదన్నారు. ఒకరు పార్టీకి నాయకత్వం వహిస్తున్నప్పుడు మరొకరు ఒకే కుటుంబం నుంచి వస్తే.. అది రాజకీయ పార్టీగా ఉండదని.. కుటుంబ ట్రస్ట్‌గా మారిపోతుందన్నారు. కుటుంబంలో మరొకరు పోటీగా వచ్చినప్పుడు అది కుటుంబ బంధాలను నాశనం చేస్తుందని.. మా విషయంలో ఇది రుజువైందన్నారు. ఈ విషయాన్ని షర్మిల కు చెప్పడానికి ఎప్పుడైనా ట్రై చేశారా అని ప్రశ్నించగా.. ఆవిడ చంద్రబాబు మాట వింటుంటే తాను ఎలా చెప్పగలను అన్నారు. ప్రతీ విషయం చంద్రబాబుతో సంబంధం ఉందని ఎలా చెప్పగలరు అంటే.. తాను నా చెల్లెలు.. నాకు తెలుసు కదా.. అని బదులిచ్చారుషర్మిల ప్రచారం, కాంగ్రెస్ పార్టీ వల్ల తనకు ఎలాంటి నష్టం ఉండదని జగన్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి నోటా కంటే ఒక్క ఓటు కూడా ఎక్కువ రాదని ..ఈ విషయాన్ని నోట్ చేసుకోవాలంటూ సూటిగా చెప్పారు. వైఎస్ వివేకా హత్య కేసు విషయంలోనూ.. చంద్రబాబు మాటలు నమ్మి చెల్లెల్లు రాజకీయం చేస్తున్నారని.. 2019 ఎన్నికల్లో వీళ్లు అవినాష్ తరపున ప్రచారం చేశారని.. 2024 వచ్చే సరికే ఏమైందని ప్రశ్నించారు.

ఈ ఎన్నికల్లో బీజేపీ టీడీపీతో కలిసి వెళ్లడంపై జగన్ ఎలాంటి ప్రతికూల వ్యాఖ్యలు చేయలేదు. ఓ రాజకీయ పార్టీగా అది వాళ్లిష్టం అని.. తమను మాత్రం పొత్తులోకి రావాలని బీజేపీ కోరలేదన్నారు. వ్యక్తిగతంగా తాను రాహుల్ గాంధీ కన్నా.. మోదీ వైపే మొగ్గు చూపుతానని.. రాహుల్ తన పట్ల వ్యవహరించిన తీరుకు తాను ఆయన కన్నా ఏ నాయకుడినైనా ఉన్నతంగానే భావిస్తా అన్నారు.

## లోకేష్ ఎక్కడున్నా మనసంతా మంగళగిరిపైనే!



మంగళగిరి, సూర్య ప్రధాన ప్రతినిధి : యువనేత నారా లోకేష్ గత వారం రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేస్తూ యువగళం సభలతో సమరభేరి మోగిస్తున్నారు. రాబోయే ఎన్నికలపై నిర్వహించాల్సిన పాత్రపై యువతను చైతన్య పరుస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో అనివార్యంగా మంగళగిరికి దూరంగా ఉంటున్నప్పటికీ ఆయన మనసంతా మంగళగిరిలోనే ఉంటోంది. తాజాగా రాజమండ్రలో జరిగిన ప్రధాని మోదీ సభలో ప్రధాని నరేంద్ర మోదీని మంగళగిరి చేనేత కండువాతో సత్కరించి చేనేతలపై తన ప్రేమను చాటుకున్నారు. తమపై లోకేష్ చూపుతున్న అభిమానం, ప్రత్యేక శ్రద్ధకు మంగళగిరి చేనేతలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. మంగళగిరి చేనేతలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించి, వారిని పేదరికం నుంచి బయటకు తీసుకురావాలన్న ఉద్దేశంతో రెండేళ్ల క్రితమే సొంతనిధులతో వీవర్స్ శాలను ఏర్పాటుచేశారు. అక్కడ అధునాతన మగ్గాలపై చేనేతలకు శిక్షణ ఇవ్వడంతోపాటు టాటాసంస్థతో ఒప్పందం చేసుకుని, మంగళగిరి వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. మంగళగిరి చేనేతకు మళ్లీ గతవైభవం తేవాలన్న లక్ష్యంతో స్థానిక చేనేత కార్మికులను ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుతం వెయ్యికి లోపు ఉన్న చేనేత మగ్గాలను 5వేలకు పెంచడమే తన లక్ష్యమని ప్రకటించి, ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందుకు లోకేష్ తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి కూడా తమవంతు కృషిచేస్తున్నారు.

## మేనిఫేస్టో మోసగాడు..మాయలోడు..చంద్రబాబు

- డోన్‌లో వార్ వన్ సైడ్..వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికల వెల్లువ
- అభివృద్ధిప్రదాతతో అడుగులు వేసేందుకు భారీగా వలసలు
- డోన్ మండలంలో టీడీపీని వీడి వైఎస్ఆర్సీపీలోకి వచ్చిన 300 కుటుంబాలు
- పట్టణంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సరళిని పరిశీలించిన మంత్రి బుగ్గన



డోన్, నంద్యాల జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం, బీజేపీ ముట్టుకోని కూటమి మేనిఫెస్టో అమలు సాధ్యమా అని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రశ్నించారు. మేనిఫెస్టో పుస్తకం మీద మోదీ బొమ్మ లేకపోవడం, బీజేపీ ఏపీ ఇంచార్జ్ సిద్ధార్థ్ సింగ్ మేనిఫెస్టో బుక్ లెట్ ను కనీసం ముట్టుకోకపోవడం సామాన్య ప్రజలకు అనుమానాలు రేకెత్తిస్తుందన్నారు. ఇంట్లో పెద్దన్న ఒప్పుకోకుండా ఆడపడచు లాంఛనాలు నిశ్చయించినట్లు..మేనిఫెస్టో అమలు జరగదని మంత్రి పేర్కొన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో చదవడానికి తప్ప అమలు జరగడం అసాధ్యమన్నారు. తాత్కాలిక వాగ్దానాలతో ఎలాగైనా ఎన్నికల్లో గట్టెక్కాలనే ఆలోచన తప్ప నిజంగా వాటిని అమలు చేయడం చంద్రబాబు వల్ల కాదన్నారు. మేనిఫెస్టో మోసగాడు..నెరవేర్చని హామీల మాయలోడు చంద్రబాబని విమర్శించారు. డోన్ పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో సోమవారం మంత్రి బుగ్గన గిరిజనులతో ఆత్మీయ సమావేశం నిర్వహిచారు. డోన్ లో అభివృద్ధి వల్ల ప్రతి వర్గానికి మేలు జరుగుతుందన్నారు. కేంద్రీయ విద్యాలయం రావడం వల్ల ఎస్సీ,ఎస్టీ చిన్నారులకు ఎక్కువ మేలు జరుగుతుందన్నారు. డోన్ లో ఏర్పాటైన ఐటీడీఆర్ ప్రాజెక్టు వలన ఎక్కువ మంది యువతకు ఉద్యోగవకాశాలు దక్కుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లోనే ఆదర్శవంతంగా డోన్ ఐటీఐ హాస్టల్ ను నిర్మించినట్లు ఆయన పేర్కొన్నారు. డోన్ ఐటీఐ కాలేజ్ లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కూడా ఎంతో మందికి ఉపాధినిస్తుందన్నారు. ప్రజలకు అందు బాటులో ఉండడం అంటే ఏ లోటు రానీయకుండా అభివృద్ధి చేయడం కాదా అని మంత్రి ప్రశ్నించారు. అనంతరం డోన్ పట్టణం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ స్టేషన్ ను మంత్రి బుగ్గన సందర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు జరుగుతున్న పోస్టల్ బ్యాటింగ్ ప్రాంతంలో పోలింగ్ సరళిని మంత్రి బుగ్గన పరిశీలించారు. డోన్ నియోజకవర్గానికి సంబంధించిన వివరాలను సంబంధిత మండలాల ఎంఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలం నేపథ్యంలో ఓ ఫ్యాను తిరగకపోవడాన్ని గమనించి దాన్ని వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. అంతకుముందు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత సుందర్ సింగ్ కాలనీలో క్రైస్తవ మత పెద్దలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మంత్రి గెలుపునకు మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం రాచర్ల గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నాయి. అనంతరం పట్టణంలోని 30 కుటుంబాలు మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్ఆర్ సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఆ తర్వాత కాశీం వలి కట్టెల డిపో వీధి నుంచి మంత్రి బుగ్గన తన ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రజలతో మంత్రి బుగ్గన మమేకమయ్యారు. చిన్నారులకు చేయి ఊపుతూ పుర ప్రజలకు అభివాదం చేస్తూ హుషారుగా ప్రచారం నిర్వహించారు. ఫ్రిడ్జ్ ఇంతియాజ్ వీధి, సీపీఐ కార్యాలయ వీధి, చిగరమాను పేట మసీదు వీధి, 17వ వార్డు పిండి జిన్ను వీధి ప్రాంతాలలో మంత్రి బుగ్గన ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు.

సంపాదకీయం
editpage@suryaa.com

ప్రభుత్వం నెల నెల టంచన్ గా అందించే వేలాది రూపాయల జీతాలతో ఎంతో హుందాగా ఉండాల్సిన,బాధ్యతగా మెలగాల్సిన కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు నెల విడిచి సాము చేస్తూ తమ దగ్గరకు ఏదేని పని నిమిత్తమై వచ్చిన సామాన్య ప్రజల నుంచి,చిన్న,సన్న కారు రైతుల నుంచి తమకు కావలసినంత సొమ్మును ముక్కుపిండి మరీ వసూలు చేస్తూ తమ వికృత,నికృష్ఠ నైజాన్ని చాటుకుంటుండటం తీవ్ర హేయమైన, ఆక్షేపణీయ-ౖమైన విషయం. ఆ విధంగా కొంతమంది ప్రభుత్వ ఉద్యోగుల డబ్బు పిచ్చి ఏ విధంగా తయారు అయ్యింది అంటే ' అయ్యా గారికి లంచం ఇస్తేనే కంచం కదిలేది ' లాగా, కాస్తో, కూస్తో ' సామాన్య ప్రజల నుంచి కాసులు గుంజనిదే ' వారికి ఆ రోజు నిద్రపట్టేలా లేదు అన్నట్లుగా. ఒక విధంగా చెప్పాలంటే ఒక వేటగాడు తన కడుపు నింపుకోవడానికి ఏదేని జంతువును ఎలా వెంటాడి వెంటాడి వేటాడతాడో ఆ తరహా లో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు సామాన్య ప్రజలను ఒక జలగల లాగా పీక్కుతుంటూ వారి నుంచి బలవంతంగా అయిన దానికి కాని దానికి కాసులు దండుకుంటుండటం అత్యంత జుగుస్సకరం, సిగ్గు చేటైనా విషయం. కొన్ని సందర్భాలలో వీరి అవినీతి, లంచాలు శృతి మించి, సామాన్య ప్రజలకు వెర్రేత్తి వీరి

## ఆశ చెడ్డది, దురాశ దుఃఖానికి చేటు!

బాగోతాన్ని ఏసీబీ అధికారులకు చేరవేస్తే వారు అఘా మేఘాల మీద వచ్చి వీరి మీద పడి వీరిని అత్యంత అవమానకరంగా సస్పెండ్ చేస్తున్నప్పటికీ వీరి వక్ర బుద్ధి లో ఏ మాత్రం మార్పు రాకపోవడం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి అత్యంత బాధాకరమైన,దురదృష్టకరమైన విషయం.
ఏదిఏమైనా వీరికి ఏ మాత్రం పేద, నిరుపేద ప్రజలపై, సామాన్య రైతులపై జాలి, దయ, సానుభూతి అంటూ ఏ మాత్రం, ఏ కోశానా ఉండదు. ఎంతసేపు వీరి బొక్కసాలను నింపుకోవడం పైనే వీరి దృష్టి అంతా. ఏమి చేస్తాం వీరికి ఎంతసేపు డబ్బు సంపాదన పై తీరని వ్యామోహం తప్పించి వీరిలో మానవత్వం ఇసుమంతైనను కానరాదు. ' పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు' కొంతమంది నిజాయితీ గల ప్రభుత్వ ఉద్యోగులు సైతం వీరిని చూసి అవినీతికి, లంచాలకు కేర్ ఆఫ్ అడ్రస్ గా మారే ప్రమాదం సైతం పొంచి వుంది. ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు. ఏమైనా ఆ కాలమే వీరి దుర్బుద్ధిని, వక్ర స్వభావాన్ని మార్చాలి తప్ప వీరు మారరు గాక మారని దురాశపరులు, లంచాలను అడుగడుగున రుచి మరిగిన బొత్తిగా వ్యక్తిత్వం లేని దనాశపరులు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని రూపుమాపెందుకు మనమంతా ఒక యుద్ధ ప్రాతిపదికన ఉద్యమిద్దాం, అవినీతి, లంచం అనే మహమ్మారి ని తరిమి తరిమి కొడదాం! అవినీతి రహిత సమాజ రూపకల్పనకు మన వంతుగా పాటుపడదాం! జయహో భారత్!హమారా భారత్ మహాన్!

# ఓటుకు నోటు... సమాజం ఎటు?

"అన్నల్లారా అక్కల్లారా తమ్ముళ్ళారా తాతల్లారా అవ్వల్లారా అందరికి వందనం.... ఇగ ఇంటింటికి వస్తారు పైసల్ పట్టుకొని... కానీ ఒక్కటి గుర్తు పెట్టుకొండి ఎవరు ఎన్ని పైసల్ ఇచ్చిన తీసుకోండి కానీ ఓటు నాకే ఎయ్యాలి." "డబ్బులు యిస్తే తీసుకోండి, ఓటు మా పార్టీకే వేయండి" . "ఎన్ని డబ్బులిచ్చిన తీస్కోండి కానీ ఆలోచించి ఓటు మాకే వేయండి" . "అసలే పేదవాళ్లం, మనకు డబ్బులు అవసరం కాబట్టి పక్క పార్టీ వాళ్ళు ఎంత ఇస్తే అంత తీస్కోండి కానీ నన్ను గెలిపించండి"...... అంటూ సాగిపోయే రాజకీయ నాయకుల ఎన్నికల ప్రసంగాలు. వాటిని పట్టించుకోకుండా ఉండడానికి అవేవి కింది స్థాయి నేతలో, గల్లీ కార్యకర్తల వ్యాఖ్యలో కాదు... సాక్షాత్ రాష్ట్ర గతి, స్థితులను మార్చే సత్తా ఉన్న రాజకీయ మేధావులు, మంత్రులు, ముఖ్యమంత్రుల స్థాయి వ్యక్తుల ప్రసంగాలు. ఇలాంటి వ్యాఖ్యలే ఇలాంటి ప్రసంగాలే బీద,మధ్య తరగతి ప్రజలు నోటుకు ఓటును అమ్ముకునే పరిస్థితులను కలగజేస్తుంది. ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలన్న తమ స్వార్థస్వలాభాల కోసం డబ్బు అస్త్రాన్ని బయటకు తీసిన రాజకీయ నాయకుల ప్రసంగాలతో బీద మధ్య తరగతి ప్రజలే కాదు మొత్తమ్ వ్యవస్థ భ్రష్టుపట్టే స్థాయికి వెళ్లింది. వీరి ప్రసంగాలని బట్టే ఊహించుకోవచ్చు ఎన్నికల కోసం ఒక్కో అభ్యర్థి ఎన్ని కోట్లు ఖర్చుచేస్తున్నారో! ప్రజాస్వామ్యం ఎంత ప్రమాదంలో ఉందో చెప్పడానికి మొన్న జరిగిన హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికలే ఓ తార్కాణం. నేతల వ్యాఖ్యలకు దీటుగా 'మా ఇంట్లో నాలుగు ఓట్లు ఉన్నాయి, పది వేలే ఇచ్చారు, ఇంకా రెండు ఓట్లకు డబ్బులు రాలేదని' ఓటర్లు బహిరంగంగానే నాయకులతో వాగ్వాదం దిగడం అన్ని ప్రముఖ వార్త ఛానెల్స్, పత్రికల్లో చూసాం. ఇలాంటివన్నీ కూడా ప్రజాస్వామ్య విలువల్ని కూని చేస్తూ డబ్బు ఉన్నోడిదే రాజ్యధికారం అన్నచందంగా, సేవ భావంతో రాజకీయల్లోకి రావాలనుకున్న పేద మధ్య తరగతి వారి ఆసక్తి, ఆశయాలు ఆలోచన దశలోనే అంతమవుతున్నాయి.
ఓటర్లు డబ్బులు తీసుకొని ఓటు వేయడం ఎంత తప్పో, డబ్బులు ఇస్తే తీసుకోమ్మని చెప్తున్న రాజకీయ నేతలది అంతే తప్పు. ఏది ఏమైనప్పటికి చివరికి నష్టపోయేది కూడా బీద మధ్యతరగతి ప్రజలేనన్నది గుర్తించలేని సత్యం!!

**ఎన్నికల కమిషన్ నిర్లక్ష్యం:**
ఎన్నికల్లో అనేక ప్రలోభాల్లో ప్రధానమైన డబ్బు, మద్యం లాంటి వాటిని కట్టడిచేసి నిష్పాక్షికంగా బాధ్యతతో ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్, వారి యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తుంది. మన ఎన్నికల్లో అంతర్భాగమైన చీకట్లో పంచే ధన ప్రవాహానికి అడ్డుకట్ట వేయకపోయినా... కనీసం ఇలా బహిరంగంగా 'ఓటుకు డబ్బులు ఇస్తరు, డబ్బులు ఇస్తే తీస్కోండి' అనే రాజకీయ నాయకుల ప్రసంగాల మీద అయిన ఈసీ కఠినంగా వ్యవహరిస్తే, కోన ఊపిరిలో ఉన్న ప్రజాస్వామ్యంలో సమర్థ నాయకులని ఎన్నుకుని అభివృద్ధి పథంలో ముందు వరసలో నిలవవచ్చు.

**దిడ్డి శ్రీకాంత్ 8686865759**

# శత్రుదేశంతో దిగుమతులు ఫుల్లు- ఎగుమతులు నిల్లు

**డా.కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

- వాట్సప్ యూనివర్సిటీ గ్రూపు వారియర్స్ ఉత్సాహానికి హద్దేది?
- సొంత మీడియా వార్తా ప్రసారాలు.కథనాలు,చర్చలు సరే సరి
- 'మేకిన్ ఇండియా,' 'మేడిన్ ఇండియా', 'ఆత్మనిర్భరత' నినాదాలు
- చైనాకు మనమిచ్చిన ఫారిన్ ఎక్స్ఛేంజి అక్షరాలా 50 లక్షల కోట్ల పైమాటే
- విశ్వగురువు ఇలా చేశారంటే నమ్మలేని వీర భక్తులు ఎందరో

మన బీజేపీ ప్రభుత్వం ప్రతి సందర్భంలో చైనా మనకు ప్రధమ శత్రు దేశమనీ, దానిని ధీటుగా ఎదుర్కొంటామని ప్రముఖ నేతలు అంటూ ఉంటారు. పార్టీలో చోటా,మోటా నాయకులు దానికి వంత పాడుతారు. ఇక వాట్స ప్ యూనివర్సిటీ గ్రూపు వారియర్స్ ఉత్సాహానికి హద్దే లేదు. దానికి తగినట్లు సొంత మీడియా ఛానళ్ళ 24ఐ7 వార్తా ప్రసారాలు.కథనాలు,చర్చలు సరే సరి. జనాభాలో చైనాను అతిక్రమించాం. త్వరలోనే గ్లోబల్ గా అన్నిరంగాల్లో చైనాను వెనక్కునెట్టి ఆర్థికంగా, పారిశ్రామికంగా ఎదిగి, గ్లోబల్ జీడీపీ ఇండెక్స్ లో 3వ స్థానం చేరుకుంటా మనే మాటల ప్రకటనలు ఈ మధ్య మీడియాలో బాగా వినిపిస్తున్నాయి.ఇలాంటి ఆశాభావం ఉండటం మంచిదే. ప్రతి భారతీయుడు గర్వించాల్సిందే.
కానీ, ఈ ఛాలంజీ మాటలు కోటలు దాటినా, చేతలు మాత్రం గడపదాటడం లేదు. గత పదేండ్లుగా 'మేకిన్ ఇండియా,' 'మేడిన్ ఇండియా', 'ఆత్మనిర్భరత' వంటి నినాదాల హోరు జోరందకుంది. కానీ అవి ఆచరణలో నినాదాలుగానే మిగిలాయి. అయితే గత దశాబ్ధ కాలంలో మన దేశం శత్రు దేశంగా ముద్ర వేసిన చైనా నుండి వివిధ దిగుమతుల చేసుకుంది. ఫలితంగా చైనాకు మన దేశం సమర్పించిన ఫారిన్ ఎక్స్ఛేంజి మొత్తం ఎంతో తెలుసా ? అక్షరాల 50 లక్షల కోట్ల రూపాయలకు పైమాటే. అవునా అంటూ నోరెళ్ళ బెట్టకండి. ఇది నిజమే. తమ విశ్వగురువు మోదీ జీ ఇలా చేశారంటే వీర భక్తులు అసలు నమ్మరు. కానీ ఇది చేదు నిజం. నమ్మక తప్పదు. అంతే కాదు.గత పదేళ్ళలో చైనాతో మన వాణిజ్య లోటు 614 బిలియన్ డాలర్లు. ముఖ్యంగా గత ఐదేండ్లలో 387బిలియన్. డాలర్లు. ఒక బిలియన్‌కు వంద కోట్లు. అంటే, 61,400 కోట్లు. ఒక డాలర్‌కు మన రూపాయి మారకం విలువ ఎంతో తెలుసా ? ప్రస్తుతం రూ. 83.47 ఉంది. ఈ లెక్కన చైనాకు మనం సమర్పించుకు న్న మొత్తం రు.51,25,058 కోట్లు. ఈ వివరాలను 2024 ఫిబ్రవరి 29న "ఫైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్ " పత్రికలో విశ్లేషణ రాసిన గ్రూప్ కెప్టెన్ 'ప్రవీర్ పురోహిత్' (ఐఎఎఫ్ విశ్రాంత ఉద్యోగి) పేర్కొన్నారు." ఆ విశ్లేషణ వ్యాసం పేరు తెలుగులో "చైనాతో పెరుగుతున్న భారత వాణిజ్యలోటు వ్యూహాత్మక దుర్బలత్వం " ఇలా ప్రతి ఏడూ చైనా నుంచి దిగుమతులను పెంచుకుంటూనే, మరోవైపు చైనా నుంచి భారత్ కు ముప్పు పొంచి ఉంది. అంటారు. అందుకే అమెరికా నుంచి ఆయుధాలు కొనుగోలు చేయాలి అంటూ, జనాన్ని తప్పు దారి పట్టిస్తున్న మోదీజీ విధానాలను ఎలా ! అర్థం చేసుకోవాలి ? అందు కోసం మన దేశ రక్షణ రంగ ఉత్పత్తులకు విదేశీ కంపెనీలను ఆహ్వానించటం మంచిదేనా? ప్రపంచంలో ఏ దేశం కూడా రక్షణ రంగ అంతర్గత విషయాల్లో విదేశీ జోక్యాన్ని సహించవు.
"మన దేశం ఇతర దేశాలతో పోటీ పడి వృద్ధి చెందాలి" అని, మన్ కీ బాత్ లో మోదీజీ ఉపన్యాసాలు ఇస్తారు.మరి చేతలేవి? కొత్త పరిశ్రమలు పెట్టరు పేద నిరుద్యోగ యువతకు ఉపాధి చూపించరు. పైగా ఉన్న కొద్ది పాటి ప్రభుత్వ రంగ సంస్థలనే కార్పోరేట్లకు అమ్మివేస్తారు.దేశంలో ఉద్యోగ,ఉపాది ఉంటేనే ప్రజలకు కొనుగోలు శక్తి పెరుగుతుంది. దానితో వారు వస్తువులను కొనుగోలు చేస్తారు. మన పరిశ్రమలకు,వ్యాపారులకు లాభాలు వస్తాయి.తిరిగి అవి పెట్టుబడులుగా మారి క్రమంగా దేశ ఆర్థిక అభివృద్ధికి దోహాదం చేస్తుంది.దేశంలో మతం పేరుతో,ధర్మం పేరుతో ప్రజల భావోద్వేగాలను రేకెత్తించటం మీద ఉన్న శ్రద్ధ .అభివృద్ధి మీద ఏది?. ఇంత వరకు తమ సరకులను దిగుమతి చేసుకోవాలని చైనా ఏ దేశాన్నీ దేబిరించటం లేదు.అలాగే తమ ఊళ్లో 'చైనా బజార్ ' పేరుతో దుకాణం తెరవాలని గ్రామస్తులు ఎవరినైనా వేడుకుంటారా ? ఉన్న దుకాణానికి తోడు కొత్తది చైనా బజార్ పేరుతో , చైనా రెస్టారెంట్ పేరుతో వెలిస్తే అక్కడ చౌక ధరలకు సరుకులు దొరికితే జనం అక్కడే కొనుక్కుంటారు. ఇప్పుడు ప్రపంచ మార్కెట్‌లో ఎప్పటినుంచో ఉన్న అమెరికా, జపాన్, జర్మనీ,బ్రిటన్ సరసనే చైనా కూడా దుకాణాలు తెరిచింది. సరసమైన ధరలకు తమ ఉత్పత్తులను ఇస్తున్నందున ప్రపంచ దేశాలన్నీ చైనా ప్రోడక్ట్స్ ను ఎగబడి కొంటున్నాయి.
మన దేశ నేతలు మాటలు చెబుతారే గానీ,మన దేశ ప్రజల అవసరాలకు తగిన ఫ్యాక్టరీలు,కర్మాగారాలు స్థాపించరు. ప్రజలకు ఉద్యోగ,ఉపాది అవకాశాలు కల్పించరు.మన యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వరు. చౌక ధరలకు నాణ్యమైన వస్తువులను అందించరు. పైగా మా దేశంలో పెట్టుబడి పెట్టండి. పరిశ్రమలు స్థాపించండి అని విదేశాల చుట్టూ మన ప్రధానీ, ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులు క్యూ కడతారు. మీ ఉత్పత్తులు కొంటాం అంటే ఆలాభాలు ఎవరికి పోతాయి? మన సోమ్ము ఎక్కడికి పోతుంది? మన దేశ ప్రజలకు విదేశీ వస్తు వ్యామోహం పెరగటానికి కారణం ఎవరు? మన ప్రభుత్వాలే కదా! రాజకీయ పార్టీలు వేరు కావచ్చు కానీ అనుసరిస్తున్న ఆర్థిక,పారిశ్రామిక విధానాలు అవేకదా! విధానాలు మారనప్పుడు.. ప్రభుత్వాలు మారితే ప్రయోజనం ఏముంది.?
2014 లో మోదీ అధికారంలోకి వచ్చిన కొత్తలో "చైనా వస్తువులను బహిష్కరించాలి" అంటూ మనదేశంలో చాలా మంది వాట్సాప్ గ్రూపు ల ద్వారా అనేక సందేశాలు పంపారు.అందులో పెద్ద జోకేమిటంటే అందుకోసం వారు ఉపయోగించింది 'చైనా ఫోన్ల' నే వాడారు.ఇప్పటికీ వాడుతూనే ఉన్నారు. తాజాగా, గ్లోబల్ ట్రేడ్



రీసెర్చ్ ఇనీషియేటివ్(జీటీఆర్ఐ) అనే సంస్థ వెల్లడించిన సమాచారం ప్రకారం పదిహేను సంవత్సరాల క్రితం మనం దిగుమతి చేసుకున్న పారిశ్రామిక దిగుమతు లలో చైనా వాటా కేవలం 21శాతం ఉంటే... ఇప్పుడు 30శాతానికి పెరిగింది. ఇక మన దేశ భక్తి ,మేకిన్ ఇండియా ఏమైనట్లు? 2014 లో అధికారంలోకి రాగానే ఉత్పత్తుల కోసం మనం విదేశాల మీద ఆధార పడకూడదంటూ, ప్రత్యేకించి చైనా ఉత్పత్తులను, సెల్ ఫోన్ యాప్ లను నిషేధించాలి. మనమే ప్రపంచానికి ఎగుమతులు చేద్దామంటూ మన ప్రధాని మోడీజీ ఎంతో హడావుడి చేసారు.కొన్ని యాప్లను నిషేధించారు కూడా. అయినా, దిగుమతుల తంతు కొనసాగుతూనే ఉంది.
గత 5 ఏండ్లలో చైనాకు మన ఎగుమతులు ఏటా 16బిలియన్ డాలర్లు ఉంటే, అక్కడి నుంచి దిగుమతులు 70.3 నుంచి 101 బి.డాలర్లకు పెరిగాయి. ఇది మన సమర్థతా, అసమర్థతకు చిహ్నామా ? చైనా మీద ఆధారపడటం పెరుగుతున్న తీరు ఆందోళనకరంగా ఉందని జీటీఆర్ఐ తన ఆందోళన వ్యక్తం చేసింది. దేశం కోసం, ధర్మం కోసం అంటూ రామాలయం మీద,దాని ద్వారా ఓట్లు దండుకోవాలన్న యావలో కొంచెమైనా పారిశ్రామికీకరణ మీద శ్రద్ధ చూపించారా ? రాజ్యసభలో వైసిపి సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి చైనాతో పెరుగుతున్న మనదేశ వాణిజ్య లోటు గురించి ఒక ప్రశ్న అడిగితే దానికి 2023 డిసెంబరు ఎనిమిదిన కేంద్ర ప్రభుత్వం ఒక సమాధానమిచ్చింది.దానిలో గడచిన తొమ్మిది సంవత్సరాల్లో ఎంతో మార్పు వచ్చిందంటూ గాలిపోగేసి రోజూ చెప్పే కబుర్లనే పునరుద్ఘాటించారు తప్ప అసలు సంగతి విపులంగా చెప్పలేదు.పైగా మన ఎగుమతులు ఎందుకు పెరగటం లేదో... దిగుమతులు రికార్డు స్థాయిలో ఎందుకు పెరుగుతున్నాయో చెప్పలేక పోయారు.
మనకు అవసరమైన వస్తువులు లేదా ముడి పదార్ధాలను చైనా నుంచి దిగుమతి చేసుకోవాలా,లేదా మరొక దేశం నుంచా అన్న అంశం మీద కూడా చర్చ జరుగుతుంది. మనవి కానపుడు ఎక్కడి నుంచి దిగుమతి చేసుకున్నా ఒకటే. ప్రపంచ వాణిజ్య సంస్థలో చేరాం గనుక చైనా నుంచి కొన్ని దిగుమతులు చేసుకోక తప్పదు అంటూ కొందరు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. అదే వాస్తవమైతే పాకిస్తాన్ కూడా దానిలో సభ్యరాలే కదా ? అక్కడి నుంచి ఎందుకు దిగుమతులు చేసుకోవటం లేదు? పూర్తిగా చైనా మీద ఆధారపడితే ప్రపంచ రాజకీయాల్లో తేడా వస్తే, అక్కడి నుంచి దిగుమతులు నిలిచిపోతే పరిస్థితి ఏమిటని కొందరు అంటున్నారు. అసలు అలాంటి ఆలోచనలు ఎందుకు వస్తున్నాయి. మన విధానాలు సరిగా ఉంటే ఎవరితో నైనా వివాదాలు ఎందుకు వస్తాయి. అమెరికా లేదా దాని కనుసన్నలలో పనిచేసే దేశాల మీద ఆధారపడినా జరగేది అదేకదా ? గతంలో అంతర్జాతీయంగా తమ కూటమిలో చేరకుండా ఉన్నందుకే కదా పరిశ్రమలు, అంతరిక్ష ప్రయోగాలకు సహకారం అందించేందుకు అమెరికా నిరాకరించింది. ఆ కారణంగానే మన దేశం సోవియట్ వైపు మొగ్గింది. చైనాను మనదేశం శత్రుదేశంగా భావించిన పక్షంలో ఏ ప్రధానీ కలవనన్ని సార్లు చైనా నేతలను రికార్డు స్థాయిలో మన నరేంద్రమోదీజీ ఎందుకు కలసినట్లు ? ఇరు నేతలూ అటు ఊహాన్ ఇటు మహాబలిపురంలో కలసి ఉయ్యాలలూగారు. గాల్వన్‌లోయ ఉదంతాల తరువాత చైనా నుంచి వచ్చే పెట్టుబడులు మనదేశానికి ముప్పు తెస్తాయంటూ కేంద్ర అనుమతి లేకుండా అంగీకరించకూడదని గిరిగీసుకున్నది మనమే కదా?. దానికి ప్రతిగా చైనా మన దిగుమతుల మీద లేదా అక్కడి నుంచి వస్తు దిగుమతుల మీద ఎలాంటి ఆంక్షలు పెట్టలేదు.
పోనీ చైనా మీద ఆధారపడటాన్ని తగ్గించారా అంటే అదీ లేదు.పైగా మరింత పెరిగాయి. ఇతర దేశాలతో పోలిస్తే చైనా నుంచి దిగుమతుల వేగం 2.3రెట్లు పెరిగింది. 2023-24 మనదేశం ఇతర దేశాల నుండి చేసుకున్న మొత్తం 677.2 బిలియన్.డాలర్ల మేర దిగుమతులు చేసుకుంటే దానిలో 101.8 బిలియన్.డాలర్లు చైనా నుంచి అంటే 15శాతం ఉన్నట్లు జీటీఆర్ఐ నివేదిక పేర్కొన్నది. కీలక రంగాలలో దిగుమతులు ఎక్కువగా ఉన్నట్లు కూడా తెలిపింది. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జనవరి మధ్య మనదేశం మొత్తం 67.8 బిలిన్ డాలర్ల మేర ఎలక్ట్రానిక్స్, టెలికాం, ఎలక్ట్రికల్ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటే వాటిలో చైనా నుంచి చేసుకున్న వాటి మొత్తం విలువ 26.1 బిలియన్ డాలర్లు. (38.4శాతం). యంత్రాల దిగుమతిలో కూడా అక్కడి నుంచి 39.6 శాతం, రసాయనాలు, ఫార్మా ఉత్పత్తులలో 29.2 శాతం ఉంది.మొత్తం దిగుమతుల్లో 50శాతం యంత్రాలు, ఇతర ఉత్పాదక సంబంధమైనవే ఉన్నాయి. శత్రు దేశమంటూ మన మీడియా, సంఘపరివార్‌కు చెందిన సంస్థలు సామాజిక మాధ్యమాల్లో దుమ్మెత్తి పోస్తున్నా లాభాలు వస్తున్నాయి కనుక చైనా వాటిని పెద్దగా పరిగణనలోకి తీసుకోవటం లేదు. జపాన్ తదితర దేశాల సముద్ర ఉత్పత్తులను తిరస్కరించినట్లుగా, ఆస్ట్రేలియా ఉత్పత్తుల మీద ఆంక్షలు విధించినట్లుగా చైనా మన వస్తువులను తిప్పిపంపిన దాఖలాలు లేవు. చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులు ఇతర దేశాల్లో కూడా దొరుకు తాయి. అయితే, అంత చౌకగా దొరకవు. కనుక మోడీ ప్రభుత్వ మెదలు వంచి దిగుమతిదారులు, పారిశ్రామికవేత్తలు విదేశీమారకద్రవ్యాన్ని కేటాయింప చేసుకొని వస్తు దిగుమతులు చేసుకుంటున్నారు. మన దేశంలో చిన్న పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఇస్తున్నట్లు మన కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నారు.మినిస్ట్రీ ఆఫ్ మైక్రో,స్మాల్,మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఇ )సంస్థలు మనదేశంలో ఉత్పత్తి చేయగలిగిన వస్త్రాలు, దుస్తులు,గాజువస్తువులు, ఫర్నీచర్, కాగితం, చెప్పులు, బొమ్మలను కూడా దిగుమతి చేసుకుంటున్నట్లు జీటీఆర్ఐ నివేదిక తన ఆవేదనను వెలిబుచ్చింది. రానున్న రోజుల్లో మనదేశ రోడ్ల మీద తిరిగే ప్రతి మూడు విద్యుత్ వాహనాల్లో ఒకటి చైనా సంస్థలు లేదా వాటితో భాగస్వామ్యం కుదుర్చుకున్న కంపెనీ దిగుమతి చేసుకున్నవే ఉంటాయని జీటీఆర్ఐ పేర్కొంది.మన మార్కెట్‌లోకి చైనా సంస్థలు ప్రవేశిస్తే వాటి ఉత్పత్తులకు అవసరమైన విడిభాగాలన్నింటినీ చైనా నుంచి దిగుమతి చేసుకొనేందుకే ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉన్నందున దిగుమతులు మరింతగా పెరుగుతాయని కూడా హెచ్చరించింది. మన జీడీపీలో పారిశ్రామిక ఉత్పత్తి ఇప్పుడున్న 17 లేక 18శాతం స్థితి నుంచి 25శాతానికి పెరగాలంటే చైనా నుంచి మరిన్ని దిగుమతులు అవసరమని కూడా పారిశ్రామికవేత్తలు చెబుతున్నారు.
అమెరికా ప్రారంభించిన వాణిజ్య యుద్దంలో భాగంగా చైనా నుంచి దిగుమతి చేసుకున్న వస్తువుల మీద భారీ మొత్తంలో దిగుమతి పన్ను విధిస్తున్నారు. ఆ మొత్తం అక్కడి వినియోగదారుల మీదనే మోపుతున్నారు తప్ప దిగుమతులను నిలిపివేయలేదు. ప్రత్యక్షంగా వాణిజ్య పోరుకు దిగినట్లు ప్రకటించకపోయినా మనదేశం కూడా చేస్తున్న పని కూడా అదే. రెండుదశాబ్దాల క్రితం ప్రపంచ వాణిజ్య సంస్థలో చైనా ప్రవేశించినపుడు మనదేశంతో వాణిజ్య లావాదేవీల విలువ 3.6బిలియన్ డాలర్లు మాత్రమే ఉండేది. దానిలో మనలోటు కేవలం 0.19 బిలియన్.డాలర్లు మాత్రమే. అదే 2022లో ద్విపక్ష వాణిజ్యం 136 బిలియన్.డాలర్లకు చేరగా మనలోటు 101బిలియన్.డాలర్లుగా ఉంది. 2023 లో కూడా పరిస్థితి అలాగే ఉంది.దిగుమతుల వల్ల మన దేశ పరిశ్రమలు, వాణిజ్యం మీద ప్రతికూల ప్రభావం పడటంతో కేంద్ర ప్రభుత్వం 2016 నుంచి దిగుమతి పన్ను 500 రెట్లు పెంచింది. అయినా ఎక్కడా తగ్గిందే లేదు. అంటే పెంచిన పన్ను మొత్తాలను భరిస్తున్నది మన వినియోగదారులే. మన దేశంలోనే వస్తూత్పత్తి చేసి మన ప్రజలకు ఉపాధితో పాటు చౌకగా సరకులను అందించాల్సిన బాధ్యత దేశ ప్రధానిగా నరేంద్రమోదీ పై ఉంది .అయితే దిగుమతి చేసుకున్న వస్తువుల మీద కూడా పన్నులు మోపి మన దేశ వినియోగదార్ల జేబులు గుల్లచేస్తున్నారు.రష్యా నుంచి చౌకగా దిగుమతి చేసుకున్న ముడి చమురు మీద కూడా టాక్స్ భారీగా వేస్తున్న సంగతి తెలిసిందే.వినియోగదారులకు ఒక్క పైసా కూడా ధరలు తగ్గించ లేదు.
ఫార్మాదిగుమతులపై పన్ను పెంపును మనదేశంలోని పరిశ్రమ వర్గాలు వ్యతిరేకించటంతో 76 ఔషధాలపై పెంపుదలను వెనక్కు తీసుకున్నారు. అనేక వస్తువులపై దిగుమతి పెంపును ఉత్పత్తిదారులు స్వాగతిస్తే దిగుమతిదారులు వ్యతిరేకించారు. ఆర్థికశాఖ తీసుకున్న నిర్ణయాలను ఇతర మంత్రిత్వశాఖలు వ్యతిరేకించాయి.ఈ ఏడాది తాత్కాలిక బడ్జెట్‌కు ముందు అనేక వస్తువులపై పన్నులను తగ్గించారు. ఉత్పాదకత ఎగుమతులతో ముడిపెట్టిన ప్రోత్సాహక పథకం (పిఎల్ఐ) రాయితీలను ఉపయోగించుకున్న సంస్థలు పన్నెండింటిలో పదకొండు చైనా సరఫరా గొలుసు భాగస్వాములు. లేదా సేవలు అందించే సంస్థలున్నట్లు వార్తలు వచ్చాయి. గత పది సంవత్సరాల కాలంలో అనేక ప్రోత్సాహకాలు, రక్షణ చర్యలు చేపట్టినా మన పారిశ్రామిక ఉత్పత్తి వాటా జిడిపిలో 15శాతం చుట్టూ తిరుగుతున్నది తప్ప పెరగటంలేదు. గాల్వన్ ఉదంతాల తరువాత మనదేశం నుంచి ఎగుమతులు నిలిపివేస్తే చైనా మన కాళ్లదగ్గరకు వస్తుందని అనేక మంది కలలు గని అలాంటి పిలుపులే ఇచ్చారు. మొత్తం చైనా చేసుకునే దిగుమతుల్లో మనదేశ వాటా కేవలం మూడు శాతమే, అదే మనం దిగుమతి చేసుకుంటున్నది 15 శాతం ఉన్నాయి.చెరువు మీద అలగటం మంచిది కాదని చివరికి మన విధాన నిర్ణేతలకు అర్థమైంది.

# సవరించిన పేటెంట్ నిబంధనలతో మందుల ధరలు పెరిగే ప్రమాదం



బహుళజాతి ఫార్మాస్యూటికల్ కంపెనీలు భారతీయ మార్కెట్లో అధిక ధరలకు అనేక ఔషధాలను సులభతరంగా అమ్మడానికి కేంద్ర ప్రభుత్వం తన పేటెంట్ నిబంధనలను సవరించింది. పేటెంట్ అనేది కొత్తగా కనిపెట్టిన ఉత్పత్తులపై పెట్టుబడిదారీ కంపెనీలు అనుభవిస్తున్న గుత్తాధిపత్యం యొక్క ఒక రూపం.ఒక ఫార్మా కంపెనీ కొత్త ఔషధం కోసం పేటెంట్ పొందినప్పుడు, ఆ ఔషధాన్ని ఉత్పత్తి చేసి విక్రయించే ఏదైనా ఇతర కంపెనీ లేదా వ్యక్తి విక్రయించిన ప్రతి యూనిట్‌కు రాయల్టీ అని పిలువబడే రుసుమును పేటెంట్ హోల్డింగ్ కంపెనీకి చెల్లించాలి. అందువలన, పేటెంట్లు పెట్టుబడిదారీ కంపెనీలు సృష్టించే ఏదైనా కొత్త ఉత్పత్తిపై గుత్తాధిపత్యాన్ని కొనసాగడానికి ఉపయోగ పడుతాయి విపరీతమైన ధరలను వసూలు చేయడం సమాంతర దిగుమతులను నిషేధించడం (చట్టబద్ధంగా విదేశాల్లో ఉత్పత్తి చేయబడిన పేటెంట్ ఉత్పత్తిని దిగుమతి చేసుకోవడం), ప్రత్యేకమైన లైసెన్సింగ్ ఒప్పందాల ద్వారా సరఫరాను పరిమితం చేయడం, ఆవిష్కరణలను కనిష్టంగా సవరించడం ద్వారా అసలు పేటెంట్ యొక్క జీవితకాలానికి మించి పేటెంట్లను కొనసాగించడం, పేటెంట్ హోల్డర్లు తమ గుత్తాధిపత్యాన్ని నిలుపుకోవడం కోసం సాధారణంగా చూసే పద్ధతులు.ఔషధ పరిశ్రమలో, ఇటువంటి పేటెంట్ విధానాలు ఔషధ తయారీదారులు దిగుమతి చేసుకున్న మందులకు అధిక ధరను వసూలు చేయడానికి వీలు కల్పిస్తాయి.వారు జనరిక్ ఔషధాల ఉత్పత్తికి అదనపు అడ్డంకులను సృష్టిస్తారు, ఇది దేశంలో ఔషధాల ధరలకు దారితీసే అవకాశం ఉంది.పేటెంట్ యొక్క జీవితకాలం ముగిసినప్పుడు, ఇతర తయారీదారులు వారి స్వంత సాంకేతికతను ఉపయోగించి అదే ఔషధాన్ని ఉత్పత్తి చేయవచ్చు. ఇటువంటి మందులను జెనరిక్ మందులుగా సూచిస్తారు మరియు ఇప్పుడు ఉత్పత్తిపై గుత్తాధిపత్యం ఏ ఉత్పత్తిదారుడు కలిగి ఉండనందున చాలా చౌకగా ఉంటాయి. పేటెంట్ నిబంధనలకు ఇటీవల చేసిన సవరణ జెనరిక్ ఔషధ ఉత్పత్తికి అదనపు అడ్డంకులను సృష్టించింది,తద్వారా పేటెంట్ హోల్డింగ్ కంపెనీలు ఎక్కువ కాలం పాటు గుత్తాధిపత్య ధరలను వసూలు చేయడానికివీలుకల్పిస్తుంది.స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌లాండ్ మరియు యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ తో భారత ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పై సంతకం చేసిన ఐదు రోజుల తర్వాత, సవరించిన నియమాలు 15 మార్చి, 2024న నోటిఫై చేయబడ్డాయి.బహుళజాతి ఫార్మా కంపెనీలు పేటెంట్ కొరకు భారత ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి.భారతదేశంలోని పేటెంట్ వ్యవస్థ ఏదైనా భారతీయ పౌరుడు మరియు ఇతర దేశాల వారు కూడా పేటెంట్ మంజూరు కాకముందే వ్యతిరేకతను దాఖలు చేయడానికి అనుమతిస్తుంది. దీన్నే 'ప్రీ గ్రాంట్ ప్రతిపక్షం' అంటారు.బహుళజాతి ఫార్మా కంపెనీలు ముందస్తు మంజూరు వ్యతిరేకతను అనుమతించడం ఇష్టం లేదు.కొత్త పేటెంట్ నియమాలు ఈ నిబంధనను గణనీయంగా తగ్గించాయి.ప్రతి సంవత్సరం సమాచారాన్ని అందించడానికి బదులుగా, పేటెంట్ పొందిన వ్యక్తి దానిని మూడు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే సమర్పించాలి. ఆర్జించిన ఆదాయంపై సమాచారం ఇవ్వాలనే నిబంధన పూర్తిగా తొలగించబడింది. అలాగే ఔషధం దిగుమతి చేసుకున్నదా అనే సమాచారం ఉంది. పేటెంట్ పొందిన వ్యక్తి భారతదేశంలో పేటెంట్ పని చేసిందో లేదో సూచించే పెట్టెను టిక్ చేయాలి. ఇది తప్పనిసరి లైసెన్సింగ్‌ను మరింత కష్టతరం చేస్తుంది.పేటెంట్ నిబంధనలలో ఇటీవలి సవరణలు భారతీయ ప్రజల ఖర్చుతో బహుళ జాతి కంపెనీల లాభాలను పెంచి మన దేశంలో అవసరమైన మందుల ధరలను గణనీయంగా పెంచే అవకాశం ఉంది.

**ఆళవందార్ వేణు మాధవ్, 8686051752**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది
చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి
గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## సౌత్ ఇండియాలో డీ బీర్స్ ఫరెవర్ మార్క్‌కు డిమాండ్

హైదరాబాద్ : ప్రముఖ డైమండ్ బ్రాండ్ డీ బీర్స్ ఫరెవర్ మార్క్ ఈ అక్షయ తృతీయకు దేశంలో అత్యుత్తమ వినియోగ కనబరిచే మార్కెట్ గా ఉంది. బ్రాండ్ ఈ ప్రాంతంలో వినియోగదారుల డిమాండ్ లో గణనీయమైన పెరుగుదలను గమనించింది. ఈ ధోరణిని దాని వినూత్న ఆఫర్లతో మరియు స్థానిక ప్రాధాన్యతలపై లోతైన అవగాహనతో ముందుకు నడిపించింది. ఈ సందర్భంగా డీ బీర్స్ ఫరెవర్ మార్క్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ ప్రతిహారి మాట్లాడుతూ, దక్షిణ భారతదేశం యొక్క శక్తివంతమైన మరియు సాంస్కృతికంగా వైవిధ్యభరితమైన పండుగలు మన వజ్రాలకు ప్రత్యేకమైన మార్కెట్ గా మారాయి. ఇక్కడ నగలు కేవలం అలంకరణ మాత్రమే కాదు, ఇది సంస్కృతి మరియు భావోద్వేగాల యొక్క లోతైన వ్యక్తీకరణ దీనిని గుర్తించి ప్రేమ, శాశ్వతత్వం మరియు శ్రేయస్సుకు చిహ్నంగా ఉన్న వజ్రాలు ముఖ్యంగా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ట్రెడిషనల్ సెట్టింగ్ కలెక్షన్ 18కె బంగారంతో సునిశితంగా రూపొందించబడిరది అరుదైన, అందమైన మరియు బాధ్యతాయుతంగా సేకరించిన సహజ డీ బీర్స్ ఫరెవర్ మార్క్ వజ్రాలతో అలంకరించబడిరది. ఇది లగ్జరీ మరియు వారసత్వం యొక్క పరాకాష్టకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది కాలాతీత సౌందర్యం మరియు సమకాలీన సొగసు రెండిరటినీ గౌరవించే ఆధునిక భారతీయ మహిళను ఆకర్షించడానికి రూపొందించబడిరది.



## లాభాల నుంచి నష్టాల వైపు పయనం



ముంబయి: దేశీయ స్టాక్ సూచీలు సోమవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మన సూచీలకు అండగా నిలుస్తున్నాయి. ఉదయం 9:25 గంటల సమయంలో సెన్సెక్స్ 202 పాయింట్ల లాభంతో 74,080 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 35 పాయింట్లు వుంజుకొని 22,511 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 83.42 వద్ద ప్రారంభమైంది.

సెన్సెక్స్-30 సూచీలో మార్కెట్ ఓపెనింగ్ టెమ్లో, సెన్సెక్స్ 30 ప్యాక్లో 20 షేర్లు లాభపడగా, 10 షేర్లు క్షీణించాయి. సెన్సెక్స్ టాప్ గెయినర్స్... కోటక్ మహీంద్రా బ్యాంక్ అత్యధికంగా 4.45 శాతం లాభపడిరది. బ్రిటానియా 2.84 శాతం పెరిగింది. టీసీఎస్, ఇండస్ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా కన్స్యూమర్, సన్ ఫార్మా, ఎం ఎం, ఐషర్ మోటార్స్ షేర్లు రైజింగ్లో ఉన్నాయి. మరోవైపు... టైటన్ షేర్లు 4.12 శాతం పతనమయ్యాయి. కోల్ ఇండియా, ఎస్బీఐ, బజాజ్ ఆటో, అదానీ ఎంటర్ప్రైజెస్, అదానీ పోర్ట్స్ షేర్లు కూడా నష్టపోయాయి.

నిఫ్టీ50 ప్యాక్లో.. 30 షేర్లు బలపడగా, 20 షేర్లు డీలాపడ్డాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, టీసీఎస్, బ్రిటానియా, ఐషర్ మోటార్స్, జేఎస్డబ్ల్యూ స్టీల్ షేర్లు నిఫ్టీ టాప్ గెయినర్స్గా నిలిచాయి. టైటన్ షేర్లు 4 శాతం క్షీణించాయి. శ్రీరామ్ ఫైనాన్స్ షేర్లు కూడా నష్టపోయాయి.రంగాల వారీగా చూస్తే.. ఐటీ, ఎఫ్ఎంసీజీ, బ్యాంక్, ఆటో, రియల్టీ, హెల్త్కేర్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగాలు పచ్చగా కళకళలాడుతున్నాయి. ఆర్థిక సేవలు, మీడియా, మెటల్, ఫార్మా, పీఎస్యూ బ్యాంక్ సెక్టార్లు వడలిపోయాయి.

## ఆస్ట్రేలియన్ వీసా ప్రయోజనాల కోసం ఇంగ్లీష్ టెస్ట్ ఆఫ్ ఫారిన్ లాంగ్వేజ్ ఐబిటి టెస్ట్ స్కోర్




న్యూఢల్లీ : ఈటిఎస్, గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ టాలెంట్ సొల్యూషన్స్ ఆర్గనైజేషన్, మే 5, 2024 నుండి అమలులోకి వస్తుంది, ఇంగ్లీష్ టెస్ట్ ఆఫ్ ఫారిన్ లాంగ్వేజ్ ఐబిటిఅన్ని ఆస్ట్రేలియన్ వీసా ప్రయోజ నాల కోసంచెల్లుబాటు అయ్యేది గా గుర్తించబడు తుందని ప్రకటించింది. ఈ ముఖ్యమైన అభివృద్ధిఇంగ్లీష్ టెస్ట్ ఆఫ్ ఫారిన్ లాంగ్వేజ్ ఐబిటి పరీక్ష ద్వారా వారి ఆంగ్ల ప్రావీణ్యాన్ని ప్రదర్శించేందుకు వీలుగా, ఆస్ట్రేలియాకు అధ్యయనం, పని లేదా వలస వెళ్లాలనుకునే వ్యక్తులకు అవకాశాలను అందిస్తుంది.ఇంగ్లీష్ టెస్ట్ ఆఫ్ ఫారిన్ లాంగ్వేజ్ ఐబిటి, అకడమిక్ ఇంగ్లీష్ ప్రావీణ్యం యొక్క అత్యంత విస్తృతంగా ఆమోదించబడిన పరీక్ష, మరియు 160 దేశాలలో ప్రపంచవ్యాప్తంగా 12,500 పైగా సంస్థలు మరియు 100% ఆస్ట్రేలియన్ విశ్వవిద్యాలయాలు ఆమోదించబడుతూనే ఉన్నాయి.

ఈ పరిణామంపై ఈటిఎస్ భారతదేశం %డ% దక్షిణాసియా కంట్రీ మేనేజర్ సచిన్ జైన్ మాట్లాడుతూ, మమా ప్రపంచ స్థాయి మదింపుల ద్వారా ప్రపంచ ఉన్నత విద్య మరియు చలనశీలతను సులభతరం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. గత సంవత్సరం ఆస్ట్రేలియాలో 120,000 కంటే ఎక్కువ మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారు, భారతీయ విద్యార్థులు మరియు పని చేసే నిపుణుల కోసం ఆస్ట్రేలియా ప్రాధాన్యత ఎంపికగా ఉంది. అంతేకాకుండా, తాజా క్యూఎస్ వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్ ప్రకారం టాప్ 100 గ్లోబల్ యూనివర్శిటీలలో 9 ఆస్ట్రేలియన్ విశ్వవిద్యాలయాలతో, ఆస్ట్రేలియా ప్రపంచ స్థాయి ఉన్నత విద్య మరియు పోస్ట్ స్టడీ వర్క్ అవకాశాలను అందిస్తుంది. అని వివరించారు.

నిషిదర్ బొర్రా, అసోసియేషన్ ఆఫ్ ఆస్ట్రేలియన్ ఎడ్యుకేషన్ రిప్రజెంటేటివ్స్ ఇన్ ఇండియా ప్రెసిడెంట్ %డ% మేనేజింగ్ డెరెక్టర్ – అట్లాస్ ఎడ్యుకేషన్ కూడా అభివృద్ధి గురించి ఇలా వ్యాఖ్యానించారు, ఆస్ట్రేలియన్ వీసాల కోసం ఇంగ్లీష్ టెస్ట్ ఆఫ్ ఫారిన్ లాంగ్వేజ్ ఐబిటి స్కోర్లను అంగీకరించడం పరీక్ష యొక్క కఠినత మరియు ఔచిత్యానికి గణనీయమైన ధృవీకరణ. ఇది ఆస్ట్రేలియాలో జీవితాన్ని లక్ష్యంగా చేసుకున్న విద్యార్థులు మరియు నిపుణులకు వారి భాషా నైపుణ్యాలను ప్రపంచంలో అత్యంత విస్తృతంగా గుర్తించబడిన మరియు గౌరవనీయమైన పరీక్షలలో ఒకటిగా అంచనా వేయబడుతుందని భరోసా ఇస్తుంది. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా విద్యా మరియు వృత్తిపరమైన పురోగతికి కీలకమైన సాధనంగా ఇంగ్లీష్ టెస్ట్ ఆఫ్ ఫారిన్ లాంగ్వేజ్ స్థితికి నిదర్శనంఅని వివరించారు.

## టయోటా ఇన్నోవా క్రిస్టా జీఎక్స్ ప్లస్ వచ్చేసింది




బెంగుళూరు : టయోటా కిర్లోస్కర్ మోటార్ ( ఇన్నోవా క్రిస్టా లైనప్లో కొత్త గ్రేడ్, జీఎక్స్ ప్లస్ ని పరిచయం చేస్తున్నట్లు ప్రకటిం చింది. కస్టమర్ సెంట్రిసిటీపై కంపెనీ దృష్టితో ప్రేరణ పొందింది, కొత్త గ్రేడ్ మెరుగైన ఫీచర్లను కలిగి ఉంది, తద్వారా కస్టమర్ ప్రాధాన్యతలకు అనుగుణంగా అత్యుత్తమతను అందించడంలో నిబద్ధతను ప్రతిబింబిస్తుంది . ఇన్నోవా క్రిస్టా లైనప్ను పునరుజ్జీవింపజేస్తూ, కొత్తగా ప్రవేశపెట్టిన ఇన్నోవా క్రిస్టా జీఎక్స్ ప్లస్ గ్రేడ్ 14 అదనపు ఫీచర్లతో లోడ్ చేయబడిరది, శ్రావ్యంగా ఫంక్షనల్ మరియు సౌందర్య మెరుగుదలలను మిళితం చేసి, మొత్తం డ్రైవింగ్ అనుభవాన్ని పెంచుతుంది.

కొత్త పరిచయంపై వ్యాఖ్యానిస్తూ, టొయోటా కిర్లోస్కర్ మోటార్, సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్, శబరి మనోహర్ మాట్లాడుతూ, 2005లో ఇన్నోవా బ్రాండ్ లాంచ్ అయినప్పటి నుండి ఇండస్ట్రీ బెంచ్మార్కులను సెట్ చేయడం ద్వారా సెగ్మెంట్ లీడర్గా తిరుగులేని ఖ్యాతిని పొందింది. . నాణ్యత మరియు నమ్మకానికి పర్యాయపదం గా, ఇన్నోవా తరాల భారతీయుల విభిన్న చలనశీలత అవసరాలను అందించింది మరియు అదే ఆకాంక్ష విలువను కలిగి ఉంది. మా కస్టమర్-సెంట్రిక్ విధానానికి అనుగుణంగా, అభివృద్ధి చెందుతున్న కస్టమర్ ట్రెండ్ల ఆధారంగా బ్రాండ్ను సంబంధితం గా మరియు బహుళ-ఫంక్షనల్గా ఉంచడమే టిఎంకేలో మా ప్రయత్నం అన్నారు.

# ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ బిజినెస్ సొల్యూషన్ సూట్




ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ తన బిజినెస్ సొల్యూషన్ సూట్ను అందుబాటు లోకి తీసుకురాగా, ఇది దేశవ్యాప్తంగా ఉన్న తన మర్చెంట్ భాగస్వాములకు బ్యాంకింగ్, చెల్లింపు అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చేందుకు రూపొందించారు. వినూత్న సూట్ బ్యాంకింగ్, చెల్లింపు కార్యాచరణలను సమగ్రత కలిగిన ఒక ప్లాట్ఫారమ్పై సరళంగా అనుసంధానిస్తూ, వ్యాపార భాగస్వాములకు అసమానమైన సౌలభ్యాన్ని, సామర్థ్యాన్ని అందిస్తుంది.

బిజినెస్ బ్యాంకింగ్ సొల్యూషన్ సూట్ అనేది ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ కరెంట్ అకౌంట్ ప్రయోజనాలను, కాంప్లిమెంటరీ ఇన్సూరెన్స్ ప్రయోజనాలను అందించే ప్లాన్గా ఉంటుంది. కొత్తగా అందుబాటులోకి తీసుకువచ్చిన సౌండ్బాక్స్ ద్వారా వినిపించే చెల్లింపు నిర్ధారణతో క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లింపులను స్వీకరించే సామర్థ్యాన్ని మిళితం చేసే సమగ్ర ప్యాకేజీ. ఇంకా, బ్యాంక్ విశ్వసనీయ భాగస్వాముల నుంచి రుణాల కోసం దరఖాస్తు చేసుకునే సామర్థ్యంతో ఈ సూట్ వ్యాపారులకు సాధికారతను ఇస్తుంది.

ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ మేనేజింగ్ డెరెక్టర్ రియు సీఈఓ అనుబ్రత బిశ్వాస్ మాట్లాడుతూ ఈ బిజినెస్ సొల్యూషన్ సూట్ను అందుబాటులోకి తీసుకురావడం మాకు చాలా ఆనందంగా ఉంది. దీనితో మా మర్చంట్ భాగస్వాముల బ్యాంకింగ్, పేమెంట్ అవసరాలను తీర్చడానికి నిజమైన వినూత్నమైన, విభిన్నమైన మరియు సంబంధిత ఆఫర్గా దీన్ని రూపొందించాము. వినియోగదారు-అవసరాన్ని కేంద్రీకరించి, విస్తృతమైన పరిశోధన తర్వాత అభివృద్ధి చేయడం, చిన్న మరియు మధ్య-తరహా వ్యాపారుల మధ్య డిజిటల్ బ్యాంకింగ్ను స్వీకరించడాన్ని ప్రోత్సహించడానికి రూపొందించిన ఈ పరిష్కారం పరిశ్రమలో ప్రత్యేకంగా నిలుస్తుంది. దీని పరిచయం డిజిటల్ ఇండియా దార్శనికతను ముందుకు తీసుకువెళడంలో మా నిబద్ధతను చాటి చెబుతుంది అని పేర్కొన్నారు.

# మారుతి సుజుకీ ఎపిక్ న్యూ షిఫ్ట్ ప్రీ-బుకింగ్స్




న్యూఢల్లీ : మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్, దేశంలో ప్రముఖ కారు తయారీదారు, ఎంతగానో ఆశించిన 4వ తరానికి చెందిన ఎపిక్ న్యూ షిఫ్ట్ కోసం ప్రీ-బుక్కింగ్స్ ప్రారంభాన్ని రూ. 11,000/-కి ప్రకటించింది. ఈ సరికొత్త తరంలో, ఎపిక్ న్యూ షిఫ్ట్ తమ ఉల్లాసంగా డ్రైవ్ చేసే అంశం మరియు చురుకుదనం పెంచుతూనే తమ ఎంతగానో ప్రేమించబడే సిగ్నేచర్ స్పోర్టీ డిజైన్ ను రూపొందించింది.

మారుతి సుజుకీ స్విఫ్ట్ భారతదేశంలో నంబర్ 1 ప్రీమియం హ్యాచ్ బ్యాక్ గా నిలిచింది. ఇది ప్రారంభించిన నాటి నుండి ఇప్పటి వరకు 29 లక్షల మంది యజమానులు ఆనందంగా స్వంతం చేసుకున్నారు. ఆరాధించే అభిమానులతో, ఈ స్పోర్టీ ప్రీమియం హ్యాచ్ బ్యాక్స్ స్పోర్టీ మరియు చురుకైన డ్రైవింగ్ పనితీరు కోసం నిరంతరంగా విభాగంలో పునః నిర్వచించబడిరది. ఇప్పుడు, ఎపిక్ న్యూ షిఫ్ట్ ఈ సుసంపన్నమైన వారసత్వంపై రూపొందడానికి సిద్ధమైంది!

ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, శ్రీ. పార్థో బెనర్జీ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మార్కెటింగ్ %డ% సేల్స్, మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్, ఇలా అన్నారు, స్విఫ్ట్ మారుతి సుజుకీ కోసం దిగ్గజపు బ్రాండ్, కస్టమర్ అంచనాలను పునర్నిర్వచించడానికి మారుతున్న సమయంతో పాటు అభివృద్ధి చెందింది. దీని 29 లక్షల శక్తివంతమైన కస్టమర్ బేస్ మరియు అసంఖ్యాకమైన అవార్డ్స్ %డ% ప్రశంశలు దిగ్గజపు స్విఫ్ట్ ఏ విధంగా శక్తి నుండి శక్తికి మారిందో తెలియచేయడానికి ఒక నిరూపణగా నిలిచాయి. ద ఎపిక్ న్యూ స్విఫ్ట్ అత్యంత తక్కువ ఉద్గారాలతో పర్యావరణానుకూలమైన ఆధునిక అంచనాలను సమతౌల్యం చేస్తూనే తమ ఎంతో ప్రేమించబడే స్పోర్టీ డీఎన్ఏకి వాస్తవంగా నిలిచింది. ఎల్లప్పటి వలే, ఆధునిక స్విఫ్ట్ ప్రీమియం హ్యాచ్ బ్యాక్ విభాగంలో సరికొత్త ప్రమాణాలను సృష్టించింది మరియు తనదైన సొంత హక్కులో సంచార ఆనందం యొక్క భావనను మరింత పెంచింది.

### అంతరించి పోతున్న గిరిజన తెగలకు బాసటగా

# హ్యుందాయ్ మోటర్ ఇండియా ఫౌండేషన్ కృషి




హ్యుందాయ్ మోటర్ ఇండియా ఫౌండేషన్ (హెచ్ఎంఐఎఫ్) భారతదేశ గొప్ప సాంప్రదాయ వారసత్వాన్ని ఉద్ధరించే, సంరక్షించే మరియు ప్రచారం చేసే కార్యక్రమాల ద్వారా భారతదేశం , సమాజ అభివృద్ధి పట్ల తన నిబద్ధతను కొనసాగిస్తోంది. ఫౌండేషన్ ప్రయత్నాలు గిరిజన సంక్షేమం మరియు పరిరక్షణకు దోహదపడే అనేక రంగాలపై దృష్టి సారించాయి, ముఖ్యంగా తమిళనాడులోని ఇరుంగట్టుకోట్టైలోని ఇరుల తెగ మరియు ఆంధ్ర ప్రదే శ్లోని కర్నూల్లోని చెంచు తెగ వంటి స్థానిక మరియు బలహీన గిరిజన సంఘాల అభివృద్ధికి కృషి చేస్తుంది. 165 గిరిజన కుటుంబాలు హెచ్ఎం ఐఎఫ్ యొక్క సామాజిక కార్యక్రమాలలో భాగంగా దాని అడవుల పెంపకం ప్రయత్నాలకు సంరక్షకులు గా చేర్చబడ్డాయి.

అంతరించిపోయే దశలో ఉన్న, అంతరించి పోతున్న సాంస్కృతిక కళారూపాల పరిరక్షణకు కూడా తన ప్రయత్నాలను హెచ్ఎంఐఎఫ్ అంకితం చేసింది. తమిళనాడులోని కట్టైక్కుట్టు సంగం థియేటర్, పశ్చిమ బెంగాల్కు చెందిన సోహ్రాయ్ వాల్ ఆర్ట్, కేరళకు చెందిన ఒట్టం తుల్లాల్ డ్యాన్స్, కర్ణాటకకు చెందిన కవండి మేకింగ్ వంటి వాటి పరిరక్షణకు హెచ్ఎంఐఎఫ్ చేస్తున్న ప్రయత్నాలు దీనికి నిదర్శనం.

ఈ పరిరక్షణ ప్రయత్నాల ప్రభావంపై హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ కార్పొరేట్ వ్యవహారాల ఏవీపీ వర్టికల్ హెడ్ పునీత్ ఆనంద్ మాట్లాడు తూ, గిరిజన సంఘాల అభ్యున్నతికి , భారతదేశం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి ప్రయత్నాలను చేస్తున్నాము, హ్యుందాయ్ మోటర్ ఇండియా ఫౌండేషన్ తమ సామాజిక బాధ్యత మరియు హ్యుందాయ్ యొక్క ప్రపంచ లక్ష్యం మానవత్వం కోసం పురోగతి నిబద్ధతలో స్థిరంగా ఉంది. చెంచు మరియు ఇరుల తెగల సభ్యులను దాని అటవీ ప్రయత్నాలలో భాగం చేయడం , వారిని సంరక్షకులుగా నియమించటం ద్వారా, మేము వారి అభ్యున్నతికి, ఆర్థికంగా మరియు సామాజికంగా దోహదపడుతున్నాము. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి భాగస్వామ్యాలు మరియు కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ పై హ్యుందాయ్ యొక్క నమ్మకాన్ని మా ప్రయత్నా లు నొక్కి చెబుతున్నాయి.. అని అన్నారు.

తమ ప్రయత్నాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్లో చెంచు తెగకు చెందిన 150 కుటుంబాలు నివసించే ఐదు గ్రామాలను హెచ్ఎంఐఎఫ్ గుర్తిం ఛి వారికి వ్యవసాయ నైపుణ్యాలు అందించటం , 250 ఎకరాల భూమిలో విస్తరించి ఉన్న ప్రాంతంలో జీవనోపాధి కల్పన కార్యకలాపాల వారికి సాధికారత కల్పించడానికి ప్రయత్నిస్తుంది.

# ఆక్సాలియన్ యాక్టివ్‌తో వినూత్న ఎఫికాన్ కీటకనాశిని



హైదరాబాద్ : గుచ్చి తిను మరియు రసంపీల్చు పురుగులు భారతదేశంలోని వ్యవసాయ పంటలకు గణనీయంగా ముప్పు కలిగిస్తున్నాయి. పంట ఉత్పాదకతకు మరియు దిగుబడికి ఇవి కలిగించే నష్టం 35 నుంచి 40% ఉంటోంది. ఇవాళ ప్రారంభించబడిన బిఎఎస్ఎఫ్ కొత్త కీటకనాశిని ఎఫికాన్తో భారతీయ రైతులు ఈ ఇప్పుడు ఈ సవాలును అధిగమించవచ్చు. బిఎఎస్ఎఫ్ కొత్త క్రియాశీల పదార్థం ఆక్సాలియాన్తో ప్రత్యేక ఫార్ములేషన్లో ఎఫికాన్ శక్తివంతమైంది.తన యొక్క ప్రత్యేక కార్యాచరణ పద్ధతితో, పూర్తిగా కొత్త శ్రేణి కీటకనాశినిలను (గ్రూప్ 36-పైరిడాజెన్) సూచిస్తున్న కొత్త ఐఆర్ఎసి గ్రూప్ 36 కింద ప్రవేశపెట్టిన మార్కెట్లోని మొట్టమొదటి కాంపౌండ్లలో ఎఫికాన్ కీటకనాశిని ఒకటి. మార్కెట్లో ఇప్పుడున్న ప్రోడక్ట్లతో దీనికి తెలిసిన క్రాస్-రెసిస్టెన్స్ లేదు, కాబట్టి దీనిని సర్వోత్తమ కీటకనాశిని నిరోధకత నిర్వహణ పనిముట్టుగా చేస్తోంది.

ఆసియా పసిఫిక్. , బిఎఎస్ఎఫ్ అగ్రికల్చరల్ సొల్యూషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సిమోన్ బర్గ్ మాట్లాడుతూ బిఎఎస్ఎఫ్లో, మేము చేసే ప్రతి ఒక్కటి వ్యవసాయంపై ప్రేమతోనే. రైతుల అవసరాలను అర్థంచేసుకునేందుకు వాళ్ళు చెప్పేది వినడానికి మరియు వాళ్ళతో కలిసి పనిచేసేందుకు మేము కట్టుబడ్డాము. కాబట్టి భూమిపై అతిపెద్ద పని అయిన కీటకాల నుంచి పంటలను రక్షించడం మరియు ఉత్పాదకతను పెంచడమే భారీ సవాలును విజయవంతంగా ఎదుర్కొనేందుకు సహాయప డటా నికి మానైపుణ్యాన్నివినియోగిస్తాము, అన్నారు , అనేక రకాల ఇప్పుడున్న రసంపీల్చు కీటకాలను అదుపుచేయడంలో హద్దుల లోపు రైతులకు సహాయపడేందుకు ఈ నవీకరణ బిఎఎస్ఎఫ్ నిబద్ధతను పునరుద్ఘాటిస్తోంది. ప్రత్తి కూరగాయలు లాంటి అనేక రకాల పంటల్లో చీడ పీడలపై సమర్థవంతంగా మరియు సుదీర్ఘ కాలం రక్షణ కల్పిం చేందుకు భారతీయ రైతులకు ఎఫికాన్ సహాయ పడుతుంది. లేబుల్ సూచనల ప్రకారం అప్లై చేసినప్పుడు, పరాగసంపర్కాలతో సహా, లక్ష్యంకాని జీవరాశులు మరియు మిత్ర కీటకాలకు కూడా ఎఫికాన్ అత్యధికంగా అనువైనది అంటున్నారు బిఎఎస్ఎఫ్ ఇండియా. బిజినెస్ డెరెక్టర్ అగ్రికల్చరల్ సొల్యూషన్స్, గిరిధర్ రణువ.

# మైక్రాన్ ఫౌండేషన్ మరియు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ భాగస్వామ్యం




హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థల నుండి 60 మంది తెలివైన విద్యార్థులకు స్కాలర్షిప్లను అందించడానికి మైక్రాన్ ఫౌండేషన్ ఇప్పుడు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ (యూడబ్ల్యుహెచ్ )తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. తద్వారా వారికి అకడమిక్ ఎక్సలెన్స్ మరియు ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. యూనివర్శిటీ రీసెర్చ్ అలయన్స్ మైక్రాన్ (యుఆర్ఏఎం) కార్యక్రమంలో భాగంగా అందించబడే ఈ స్కాలర్షిప్, ప్రతి విద్యార్థికి తమ సామర్థ్యాన్ని చూపడానికి , ఎంచుకున్న అధ్యయన రంగాలను కొనసాగించడానికి మరియు కెరీర్ జర్నీని పూర్తి చేయడానికి అవకాశం ఉండేలా చేయడంలో సహాయపడతాయి. ఈ స్కాలర్షిప్ ప్రత్యేకంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, మరియు ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్ ఇంజనీరింగ్ రంగాలలో విద్యార్థులకు తమ బి టెక్ (బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ) మూడవ సెమిస్టర్ మరియు ఎం టెక్ (మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ) మొదటి సంవత్సరంలో మద్దతు ఇవ్వడానికి రూపొందించబడ్డాయి. ఈ 60 మంది విద్యార్థుల్లో , 16 మంది మహిళలు ఉన్నారు, మరియు 10 మంది వికలాంగుల (గ్రా) విభాగంలో వున్నారు. ఇది సమ్మిళితకకు మైక్రాన్ యొక్క అంకితభావం మరియు స్కాలర్షిప్ ప్రోగ్రామ్ ద్వారా ప్రతిభ ను పెంపొందించాలనే ప్రయత్నంను ప్రతిబింబిస్తుంది.

ఈ విద్యార్థులు ఐఐటి ఢిల్లీ, ఐఐఐటి బెంగళూరు, ఐఐటి గాంధీనగర్, ఐఐఐటి హైదరాబాద్, బిట్స్ పిలానీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కర్ణాటక, సూరత్కల్, ఇందిరా గాంధీ ఢిల్లీ టెక్నికల్ యూనివర్శిటీ ఫర్ ఉమెన్ , నిట్ తిరుచ్చి మరియు జెఎన్టియుహెచ్ కళాశాలతో సహా భారతదేశంలోని కొన్ని ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## అక్షయ తృతీయకు ఫోన్‌పే క్యాష్‌బ్యాక్ ఆఫర్

దేశంలోని ప్రముఖ ఫిన్టెక్ ప్లాట్ఫారమ్ ఫోన్పే , ఈ సంవత్సరం అక్షయ తృతీయ యొక్క సంతోషకరమైన మరియు సంపన్నమైన సందర్భం కోసం ఈ రోజు ఒక అద్భుతమైన ఆఫర్ను ప్రకటించింది. 10 మే 2024న, వినియోగదారులు ఫోన్పే యాప్లో కనిష్ట ఆర్డర్ విలువ రూ.1000పై రూ.2000 వరకు హామీ ఇవ్వబడిన క్యాష్బ్యాక్ను పొందవచ్చు. ప్రత్యేకంగా ఫోన్పే లో లభ్యమయ్యే ఏకైక ఆఫర్, 24కె డిజిటల్ గోల్డ్ని ఒక పర్యాయ కొనుగోలుపై మాత్రమే వర్తిస్తుంది. వినియోగదారులు యుపిఐ, యూపిఐ లైట్, క్రెడిట్ డెబిట్ కార్డ్లు, వాలెట్ మరియు గిఫ్ట్ కార్డ్ల వంటి బహుళ చెల్లింపు మోడ్ల ద్వారా చెల్లించడానికి ఎంచుకోవచ్చు.


గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC

EE డివిజన్-29, సికింద్రాబాద్, GHMC

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన

నిట్ నెం.04/EE-Div.29/SBZ/GHMC/2024-25, తేది: 06-05-2024

పని పేరు: 1 (BMF) & హామీ ఇవ్వబడిన కనీస సౌకర్యాలు (AMF) వార్డులు 145 - సీతాఫల్‌మండి, 146 - బౌధనగర్ సికింద్రాబాద్, GHMCలో అందుబాటులో ఉన్న ఎన్నికల కోసం 08 లోపు 70-సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి HOP (లోక్ సభ -2024) సాధారణ ఎన్నికల దృష్టిలో - సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గానిక (1) ప్రాథమిక కనీస సౌకర్యాలను అందించడం ) పనుల సంఖ్య - 2 (3వ రీకాల్). **అంచనా వ్యయం రూ. లక్షలలో : 6.20 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/ఆఖరి తేది మరియు సమయం** : 07-05-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి 10-05-2024 ఉ॥ 11.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-29, GHMC, సికింద్రాబాద్, సెల్: 9963550657. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ - 29, సికింద్రాబాద్, GHMC

DIPR.RO.No.12051-PP/CL/Advt/1/2024-25 , Dt : 06-05-2024



AU SMALL FINANCE BANK

**Registered Office :** 19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001.
**www.aubank.in**

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **13 May 2024 between 11:00 AM - 3:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink https://gold.samil.in)**

**ACHAMPET** - 23660001335772 23660002190935 | **ARMOOR** - 23660001210057 23660001233293 23660001242306 23660001933116 23660002159465 | **BANSWADA** - 23660001256750 23660001328535 23660001706804 23660001924663 23660001930642 | **BHUPALPALLY** - 23660001279536 23660001283328 23660001289587 23660001295685 23660001319673 23660001431591 23660001503396 23660001813923 23660001895636 | **BODHAN** - 23660001892092 | **CHITYALA** - 23660001285754 | **GAJWEL** - 23660001215378 23660001241018 23660001242446 23660001253735 23660001279876 23660001287481 23660001915931 23660002194948 | **GHANPUR** - 23660001253715 23660001302074 23660001331669 23660001420522 23660001572884 23660001886653 | **HANAMKONDA CIRCUIT HOUSE ROAD** - 23660001297802 23660001314172 23660001850632 23660002039542 23660002039872 23660002193390 | **HANAMKONDA KUC ROAD** - 23660001202763 23660001221686 23660001276212 23660001276522 23660001276932 23660001293999 23660001307955 23660001308633 23660001312175 23660001329003 23660001342128 | **HUSNABAD** - 23660001322056 23660001322536 | **HUZURABAD** - 23660001214020 23660001224371 23660001263236 23660001295165 23660001318034 23660001322726 23660001336300 23660001339684 23660001350743 23660001356282 23660001606483 23660001796033 23660001829023 23660001911958 23660001925482 23660001931920 | **HYDERABAD- BANJARA HILLS** - 23660001345853 | **HYDERABAD- KUKATPALLY** - 23660001509975 23660001510063 23660002312418 | **JAGTIAL** - 23660001198618 23660001283478 23660001314802 23660001799197 23660001810148 23660001921269 | **JANGAON** - 23660001253355 23660001320850 23660001324703 23660001391604 23660001469589 23660001859705 | **JOGIPET** - 23660001286563 23660001313043 23660001322756 23660001847978 | **KAMAREDDY** - 23660001259464 23660001277730 23660001323684 23660001337618 23660001793318 23660001810548 23660001816107 23660001848096 23660001924763 | **KARIMNAGAR** - 23660001317656 23660001801555 23660001844473 | **KHAMMAM** - 23660001315290 23660001321828 23660001775843 23660001924593 23660001928286 | **KODAD** - 23660001254393 23660001267209 23660001318044 23660001808583 23660001905290 23660001975656 23660002020697 | **KONDAMALLEPALLI** - 23660001305369 23660001336130 23660001779885 | **KORUTLA** - 23660001330491 | **KOTHAGUDEM** - 23660001227485 23660001289197 23660001639690 | **MADHIRA** - 23660001242506 23660001306847 23660001568773 23660001836169 23660001887572 23660002258499 | **MAHABUBABAD** - 23660001197230 23660001261110 23660001266421 23660001284186 23660001285914 23660001311717 23660001313833 23660001318214 23660001322706 23660001325441 23660001348347 23660001864405 23660001890205 23660001915161 23660001924613 23660002038563 | **MAHBUBNAGAR** - 23660002328218 | **MANUGURU** - 23660001225469 23660001259244 23660001301936 23660001320980 23660001321388 23660001808253 23660001815259 | **MIRIYALGUDA** - 23660001319193 23660001826588 23660001924933 23660002145162 24660000035152 | **MOTHKUR** - 23660001733443 | **NAGARKURNOOL** - 23660001274475 23660001312015 23660001339344 23660001345693 23660001763025 23660002150912 | **NALGONDA** - 23660001896684 | **NARAYANKHED** - 23660000620463 23660001252437 23660001320410 23660001861771 | **NARSAMPET** - 23660001254923 23660001295445 23660001323804 23660001722663 23660001833434 23660001895316 23660001919953 23660001921869 23660001928216 23660002179167 23660002260514 | **NIZAMABAD** - 23660001205127 23660001205187 23660001207723 23660001214640 23660001222934 23660001237636 23660001240610 23660001243964 23660001279416 23660001281692 23660001284436 23660001342238 23660001342908 23660001348617 23660001514055 23660001525754 23660001559010 23660001886273 | **PARKAL** - 23660001205697 23660001229562 23660001299778 23660001301156 23660001322786 23660001328925 23660001662765 23660001844453 23660001867340 23660001868728 23660001919753 | **PEDDAPALLI** - 23660001192869 23660001194695 23660001201164 23660001207113 23660001217254 23660001221666 23660001229692 23660001237586 23660001264184 23660001274495 23660001274685 23660001276592 23660001303363 23660001303423 23660001327997 23660001330521 23660001332907 23660001342398 23660001350713 23660001419614 23660001452701 23660001540585 23660001672546 23660001823383 23660001896124 23660001919023 23660002252010 23660002329366 | **RAMAYAMPET** - 23660001284386 | **SANGAREDDY** - 23660001217034 23660001326989 23660001882421 23660001903723 | **SATHUPALLY** - 23660001320820 | **SIDDIPET** - 23660001204619 23660001213182 23660001248375 23660001328885 23660001866322 23660001889358 | **SURYAPET** - 23660001344714 23660001905030 23660002123243 23660002220351 | **THALLADA** - 23660001309412 23660001914513 | **THORRUR** - 23660001224861 23660001227025 23660001268067 23660001332957 23660001858597 | **VANASTHALIPURAM** - 23660002058255 | **VEMULAWADA** - 23660001019157 23660001218003 23660001226377 23660001258436 23660001283208 23660001302824 23660001331919 23660001340542 23660001747816 23660001799877 23660001864185 23660001865253 | **WANAPARTHY** - 23660001272959 23660001301176 23660001879747 23660001888970 23660002256853 | **YADADRI-BHONGIR** - 23660001272099 23660001332497 23660001827846 23660002133374 | **ZAHIRABAD** - 23660001257928 23660001323604 23660001336960 |

Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
Manager
AU Small Finance Bank Limited



# ఎమ్మెల్సీ ఎల్ రమణ ఇంటికి కెసిఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర తెలంగాణలో ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎమ్మెల్సీ ఎల్ రమణ ఇంటికి వెళ్లారు. నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ లను గెలిపించాలని ఉత్తర తెలంగాణలో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా జగిత్యాల లో గల ఎల్ రమణ ఇంటికి కేసీఆర్ వెళ్లారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల రమణ ఆయన సతీమణి కుమారుడు కార్తీకేయ లు కెసిఆర్ కు పూల బొకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా కెసిఆర్ ఎమ్మెల్సీ ఎల్ రమణ ఇంట్లోనే విందు ఆరగించారు. కెసిఆర్ వెంట నిజామాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, పెద్దపల్లి పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా పరిషత్తు మాజీ చైర్ పర్సన్ తుల ఉమా తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్‌ను బిజెపికి తాకట్టు పెట్టారు

- మోడీ తెలంగాణకి ఇచ్చింది ఏమీ లేదు గాడిద గుడ్డు తప్పితే
- కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా పనిచేసినా సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేయలేదు
- కనీసం బతుకమ్మ కుంట నైనా బాగు చేయలేదు
- అంబర్ పేట అంటే హనుమంత్ అన్న హనుమంత్ అన్న అంటే అంబర్ పేట
- కెసిఆర్ ఈటల పగలు కుస్తీ రాత్రి దోస్తీ
- ఎంపీ ఎన్నికల్లో టిఆర్ఎస్ దిష్టిబొమ్మలను పెట్టారు
- నామమాత్రంగా పోటీ చేస్తుంది
- సికింద్రాబాద్‌లో దానంను, మల్కాజ్ గిరిలో సునీత మహేందర్ రెడ్డిని గెలిపించండి
- ఈటల రాజేందర్ కెసిఆర్‌తో కలిసి తెలంగాణను విధ్వంసం చేయలేదా
- దొంగలకు సద్దులు కట్టింది ఈటల రాజేందర్ కాదా?
- పదేళ్లు మంత్రిగా ఉండి ఎప్పుడైనా ఉప్పల్ వచ్చావా
- దేశంలో అధికారంలోకి రాబోయేది ఇండియా కూటమియే
- సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితిని భారతీయ జనతా పార్టీకి తాకట్టు పెట్టిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అంబర్ పేట్ కార్నర్ కార్నర్ మీటింగ్ లో మాట్లాడారు. పదేళ్లుగా మోదీ అధికారంలో ఉన్నా... కిషన్ రెడ్డి అంబర్ పేట్ బ్రిడ్జి ఎందుకు పూర్తి చేయించలేదు? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్ నగరంలో వరదలు వస్తే అణా పైసా పేదలకు ఇప్పించలేదు అన్నారు. బండి పోతే బండి ఇస్తానన్న అరగుండు జాడ లేకుండా పోయారు. కిషన్ రెడ్డి మళ్లీ ఎంపీ అయినా హైదరాబాద్ నగరానికి, అంబర్ పేట్ కు ఒరిగేదేం లేదు..కాంగ్రెస్ హయాంలోనే ఈ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందింది. ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం జరిగింది కాంగ్రెస్ హయాంలోనే..అంబర్ పేట్ అంటే హనుమంతన్న.. హనుమంతన్న అంటే అంబర్ పేట్వ చ్చే బతుకమ్మ పండుగ అంబర్ పేట్ బతుకమ్మ కుంటలోనే జరిగేలా చేసే బాధ్యత నాది..కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయం.. రాహుల్ ప్రధాని కావడం ఖాయం..దానం నాగేందర్ ను లక్ష మెజార్టీతో గెలిపించండి...నాగేందర్ ను కేంద్ర మంత్రిని చేసే బాధ్యత నాది.. మోదీ గ్యారంటీకి వారంటీ అయిపోయింది..మన దేశంలో ఆకలి కేకలు ఎక్కువని సర్వేలు తేల్చాయి.. బీఆరెస్ పని అయిపోయింది.. అది చచ్చిన పాముతో సమానం..కాంగ్రెస్ ఏమీ చేయలేదని కేటీఆర్ అంటుండు..కేటీఆర్..నువ్ చీర కట్టుకుని ఆర్టీసీ బస్సు ఎక్కు...నిన్ను టికెట్ అడిగితే కాంగ్రెస్ గ్యారంటీలను అమలు చేయనట్లు... అడగకపోతే గ్యారంటీలు అమలు చేసినట్లు తండ్రి, కొడుకులు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. మోసాల కాలం చెల్లింది.. ఇక మిమ్మల్ని నమ్మేవారు ఎవరూ లేదు. అనంతరం ఉప్పల్ కార్నర్ మీటింగ్ లో ముఖ్యమంత్రి మాట్లాడారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పదేళ్లుగా తెలంగాణ నుండి లక్షలాది కోట్ల రూపాయల నిధులు తీసుకొని తెలంగాణ అభివృద్ధికి ఇచ్చింది గాడిద గుడ్డు తప్పితే మరేమీ లేదని విమర్శించారు.



బీఆరెస్ మల్కాజిగిరి పార్లమెంట్ ను బీజేపీకి తాకట్టు పెట్టిందని, బీఆరెస్ ఒక దిష్టిబొమ్మను ముందు పెట్టింది తప్ప ఎన్నికల్లో పోటీ చేయడంలేదు. అయ్యా.. ఈటెల రాజేందర్..2001 నుంచి 2021 వరకు ఇరవైఏళ్లు కేసీఆర్ తో కలిసి తెలంగాణను విధ్వంసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు.మీకు పంపకాల్లో పంచాయితీతో విడిపోయారు తప్ప ప్రజల కోసం కాదు..2021లో వరదలు వచ్చి ఈ ప్రాంతం ముంపుకు గురైతే ఆనాడు ఈటెల పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.పదేళ్లు మంత్రిగా ఉండి ఏనాడైనా ఉప్పల్ కు వచ్చావా..?

నువ్ ఏం చేశావని.. ఏం తెచ్చావని మల్కాజిగిరి ప్రజలను ఓటు అడుగుతావ్ మల్కాజిగిరి ప్రజలను ఓటు అడిగే హక్కు నీకు లేదు..రాజేందర్, కేసీఆర్ వేర్వేరు కాదు.. నాణానికి బొమ్మా బొరుసు లాంటి వారు..కేసీఆర్ కాళేశ్వరం పేరుతో దోచుకుంటుంటే ఆర్థిక మంత్రిగా నిధులు విడుదల చేసింది నువ్వు కాదా రాజేందర్..కరోనా సమయంలో సంతోష్ రావు కోట్లాది రూపాయలు వెనకేసుకుంటుంటే.. వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఉన్నది నువ్వు కాదా రాజేందర్..నువ్వే కదా దొంగలకు సద్దులు మోసింది రాజేందర్.. అప్పుడే మర్చిపోయావా? హైదరాబాద్ చుట్టు భూములను దోచుకుంటుంటే.. చూస్తూ ఊరుకుంది నువ్వు కాదా? గద్దర్ ను అవమానించిన నాడు ఎందుకు ప్రశ్నించలేదు.. కేసీఆర్ అవినీతిపై ఈటెల ఏనాడైనా అమిత్ షా, మోదీకి పిర్యాదు చేశారా? ఈటెల, కేసీఆర్ ది పగలు కుస్తీ.. చీకట్లో దోస్తీ.. అని ఆరోపించారు. ఈటెలకు పదవి, పరపతి తప్ప.. తెలంగాణ ప్రజల సంక్షేమం పట్టదు. రిజర్వేషన్లు రద్దు చేసే బీజేపీ వైపు ఉంటారో... ఎస్సీ,ఎస్టీ,బీసీల వైపు ఉంటారో రాజేందర్ తేల్చుకోవాలి..అంగీ మార్చినా, రంగు మార్చినా.. ఎన్ని వేషాలు వేసినా రాజేందర్ ను ప్రజలు నమ్మరు..మోదీ తెలంగాణకు ఇచ్చిందేం లేదు.. గాడిద గుడ్డు తప్ప.. మరేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుంటే భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీలకు నచ్చడం లేదని విమర్శించారు. దేశంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలంగాణ ఇచ్చిన సోనియా గధీకి మ రాష్ట్రంలో 14 సీట్లు ఇచ్చి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ లో సునీతక్కను లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించండి అని ముఖ్యమంత్రి పిలువునిచ్చారు.

# మోడీతోనే దేశం రూపురేఖలు మారింది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారత ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశం రూపురేఖలు మారుతాయని మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. యాప్రాల్ లో బ్రేక్ ఫాస్ట్ మీటింగులో పాల్గొన్నారు. మణి ఎంక్లేవ్ లో జరిగిన సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ మోడీ ప్రధాని కావడం కంటే ముందు దేశంలో 76 ఉన్న విమానాశ్రయాలు 153 అయ్యాయని, రైల్వే స్టేషన్లు విమానాశ్రయాల మాదిరిగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. 12 కోట్ల టాయిలెట్స్ కట్టించి పేదవారి బ్రతుకుల గురించి ఆలోచించారు. జీఎస్టీ అమలులో అమలు చేసిన ధీశాలి. అధికారం కోసం కాదు.. ప్రజలకోసం ఆలోచన చేసే వ్యక్తి.ప్రభుత్వం అంటే కేవలం అభివృద్ధి మాత్రమే కాదు.. ప్రజల విశ్వాసాలను కూడా కాపాడాలి. 500 ఏళ్ళ నుండి ఎదురుచూస్తున్న రామమందిరాన్ని నిర్మించారన్నారు. మరోపక్క ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11 వ స్థానంలో ఉన్న భారత్ ను 5 వ స్థానానికి తీసుకువచ్చారు. మళ్ళీ అవకాశం ఇస్తే మూడవ స్థానానికి తీసుకువస్తా అని హామీ ఇస్తున్నారు. ఈ ఎన్నికలను దేశం కోసం, జాతీయత కోణంలో చూడాలి. దేశం సుస్థిరంగా ఉండాలి అంటే, మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలి అంటే అది బీజేపీతోనే సాధ్యం అన్నారు అన్నారు.రష్యా ఉక్రెయిన్ యుద్ధం విషయంలో మోడీని జోక్యం చేసుకోవాలని రష్యా లేఖ రాసింది అంటే అర్థం చేసుకోండి. నేను రాజకీయనాయకుడిని సేవ చేయడానికి వచ్చా రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం కాదన్నారు.మీకు నిత్యం అందుబాటులో ఉంటాను నన్ను సంపూర్ణంగా ఆశీర్వదించండి అని ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డివిజన్ ప్రెసిడెంట్ డా. సత్యనారాయణ, ముదిగంటి రవీందర్ రెడ్డి, ప్రసన్న, రాజు, మిలటరీ కుటుంబాలకు చెందినవారు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే దేశానికి రక్ష




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీతోనే దేశానికి రక్షణ ఉంటుందని ఏఐసీసీ తరవున ఎన్నికల ఇంచార్జ్ , లోక్ సభ ఎం.పీ జ్యోతి మణి సెన్నిమలై

## ఎంపీ జ్యోతిమణి సెన్నిమలై

అన్నారు. సోమవారం మల్కాజ్ గిరి నియోజకవర్గం పరిధిలోని కూకట్పల్లి నియోజకవర్గంలో జరిగిన సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయం లక్ష్యంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సైతం హాజరై పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఆర్ గ్యారంటీల హామీలతో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో కూడా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యర్థి పార్టీలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు బూత్ కమిటీ సభ్యులు ఎన్నికల్లో పోలింగ్ కాంగ్రెస్ వైపు చేయించేందుకు ప్రయత్నించాలన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటిరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి వుప్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగి రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ముఖ్య నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా డివిజన్ అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

### జగన్ ప్రభుత్వంపై

# రేణుకా చౌదరి సెటైర్లు

- మూడు రాజధానులపై రేణుకా చౌదరి సెటైర్
- ఏపీకి జగన్ మూడు రాజధానులు ఏర్పాటు చేశారని వ్యాఖ్య
- డ్రగ్స్, మర్డర్స్, నిరుద్యోగమే ఈ రాజధానులని చురక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్పై తెలంగాణ కాంగ్రెస్ నాయకురాలు, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి విమర్శలు గుప్పించారు. సోమవారం ఆమె హైదరాబాద్లోని గాంధీ భవన్లో మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాజకీయాలపై మాట్లాడిన అనంతరం ఆమె ఏపీలోని వైసీపీ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. మూడు రాజధానులపై ఆమె సెటైర్ వేశారు. ఆంధ్రప్రదేశ్కు జగన్ మూడు రాజధానులు ఏర్పాటు చేశారని వ్యంగ్యంగా అన్నారు. ఈ మూడు రాజధానుల్లో... ఒకటి డ్రగ్స్, రెండు మర్డర్స్, మూడోది నిరుద్యోగం అని ఎద్దేవా చేశారు. ఏపీలో జగన్ ఏర్పాటు చేసింది ఈ మూడింటినే అన్నారు.

# రైతుల పట్ల బాబుకు చిత్తశుద్ధి లేదు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి :రైతుల పట్ల చంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని మల్లాది విష్ణు ఆరోపించారు. పట్టాదారు పాస్ పుస్తకాన్ని చించి తగులబెట్టారంటేనే.. రైతాంగం పట్ల, వ్యవసాయం పట్ల బాబుకు ఉన్న గౌరవం అర్థమవుతోందన్నారు. వ్యవసాయం దండగ అంటూ గతంలోనూ ఇదేరీతిలో అన్నదాతలను బాబు అవమానించారని.. అమరావతి రైతులను సైతం మోసగించారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు బాబుకు ఏమాత్రం పట్టవని మల్లాది విష్ణు విమర్శించారు. ఒక్కసారైనా కేంద్ర పెద్దల వద్ద రాష్ట్ర ప్రయోజనాల గూర్చి ప్రస్తావించారా..? సమాధానం చెప్పాలన్నారు. కూటమికి ఓ అజెండా అంటూ లేదని.. ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపడమే వారి ప్రధాన అజెండాగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళా నేతలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శేరి సతీష్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో పలువురు మహిళ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అల్వాదయ వర్గాలు ఫేస్ 2 లో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనిషా రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీతోపాటు ఫోర్త్ ఫేస్ లోని వెంచర్ 2 లో నెలకొన్న సమస్యలను ఎన్నికల తర్వాత పరిష్కరిస్తామని అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించి కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణలో స్థిర పడిన 26 కులాలను అన్యాయంగా ఓసి జాబితాలో చేర్చారని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి ఆకర్షితులై శెట్టి బలిజ ఉద్యమ నాయకురాలు ధనలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సతీష్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఇతర పార్టీల చెందిన పలువురు మహిళా నాయకురాళ్ళు వుప్ప వేణి, కృష్ణ కుమారి, దేవి, పద్మ, లక్ష్మి వారి అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 26 కులాలకు చెందిన వారిని అన్యాయంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఓసి కులాల్లో చేర్పించడం మూలంగా తమకు తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీలో చేరిన 26 కులాల పోరాట నాయకురాలు ధనలక్ష్మి తెలిపారు. తాము కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సంధ్యారాణి ,టి ప్రవీణ్ కుమార్ , డివిజన్ అధ్యక్షురాలు రజిత, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, మేకలు మైకల్, రాజేష్ గౌడ్, అప్పారావు, సూరిబాబు , అనిల్ రెడ్డి, శేషగిరిరావు, నితీష్ గౌడ్, సుందరి, తదితరులు పాల్గొన్నారు.

# దగా చేసిన జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టాల్సిందే



అనకాపల్లి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్ర భవిష్యత్తుకు ప్రధాని నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. ఇది చూశాక తాడేపల్లి ప్యాలెస్ లో ఎన్ని టీవీలు పగిలాయో. కళకళలాడుతున్న మన సభలు చూసి జగన్ రెడ్డికి పిచ్చి పెరిగిపోయి ఉంటుంది. మూడు పార్టీలు ఎందుకు కలిశాయో అమిత్ షా, నరేంద్ర మోదీ స్పష్టంగా చెప్పారు. సైకో పోవాలి.. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలనే లక్ష్యంతో ఏ త్యాగానికైనా సిద్ధమని పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు. అలాంటి పవన్ కల్యాణ్ విశాఖకు వస్తే ఆటంకాలు సృష్టించి, అడ్డుకుని, విశాఖలో అడుగు పెట్టనీయలేదు. విశాఖ ఏమైనా జగన్ రెడ్డి తాత జాగీరా? ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎంతగానో భరించారు.అయినా తట్టుకుని నిలబడ్డారు. సినిమాల్లోనే కాదు.. ప్రజా జీవితంలోనూ హీరోగా నిలిచారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తో రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తాం. అధికార మదంతో విర్రవీగిన ఈ సైకోని రాష్ట్రం నుండి తరిమికొడదాం. నరేంద్ర మోదీ పదేళ్లు ప్రధానిగా ఉండి ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందించారు. గెలిచాక మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు సంకల్పం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ అనే విజన్ రూపొందించుకున్నారు. అదే సమయంలో మన రాష్ట్రం కోసం కూడా విజన్ రూపొందించాం. వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ అనేది నా కల. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ముందుకు పోవాలి. ప్రపంచంలో భారతీయులు నెంబర్ వన్ కావాలి. భారత దేశంలో ఏపీ ప్రజలు నెంబర్ వన్ కావాలనేది నా విజన్. పేదరికం లేని దేశం, పేదరికం లేని రాష్ట్రం మా కల. అందుకే ఈ కూటమి. కేంద్రంలో మోడీ గ్యారెంటీ, ఏపీలో సూపర్ సిక్స్ ఉన్నాయి. తాజాగా మనం విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో చూసి ఈ సైకోకి మతిపోయింది. 25 పార్లమెంట్లు మనమే గెలుస్తున్నాం. 160కి పైగా అసెంబ్లీ సీట్లు మనం గెలుస్తున్నాం. సైకోని ఇంటికి పంపిస్తున్నాం. 2019కి ముందు జగన్ రెడ్డి పాదయాత్రలో నెత్తిన చెయ్యి పెట్టి, బుగ్గలు నిమిరి, ముద్దులు పెట్టాడు. శుక్రవారం సాయంత్రానికి జేసీబీ తెచ్చి ఎవరో ఒకరి ఇళ్లు కూల్చారు. పోలీసుల్ని గోడలు దూకించి అరెస్టులు చేయించాడు

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు

# ఢిల్లీ కోర్టులో స్వల్ప ఊరట

- భౌతికంగా కోర్టు ఎదుట హాజరుపరచాలన్న కోర్టు
- నేడు కవితను కోర్టులో హాజరుపరిచే అవకాశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఢిల్లీ కోర్టులో సోమవారం స్వల్ప ఊరట లభించింది. ఆమెను భౌతికంగా కోర్టు ఎదుట హాజరుపరచాలని ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ఆదేశించింది. తన జ్యుడీషియల్ రిమాండ్ ముగియనున్న నేపథ్యంలో తనను కోర్టులో ప్రత్యక్షంగా హాజరుపరచాలని కవిత కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం... ఆమె విజ్ఞప్తికి అంగీకరించింది. కవిత జ్యుడీషియల్ కస్టడీ రేపటితో ముగియనుంది. ఆమె మొదటిసారి కోర్టుకు హాజరైనప్పుడు మీడియాతో మాట్లాడటంపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ తర్వాత రెండుసార్లు ఆమెను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించి, జ్యుడీషియల్ రిమాండ్ను పొడిగించింది. ఈ నేపథ్యంలో తనను ప్రత్యక్షంగా కోర్టులో హాజరుపరచేలా ఆదేశాలివ్వాలని ఆమె కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో రేపు ఆమెను కోర్టులో హాజరుపరిచే అవకాశముంది.

# రైతు భరోసా ఇస్తే రాజీనామా చేస్తా

### ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి సీఎం రేవంత్ రెడ్డి ఎవరికైనా రైతు భరోసా ఇస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సవాల్ విసిరారు. సోమవారం నల్గొండ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోదాడ లో జరిగిన రోడ్ షో లో కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా మంత్రులపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నిప్పులు చలరేగారు. జిల్లా లో లక్షల ఎకరాలు ఎండిపోతున్న నీళ్ళు ఇవ్వలేని దద్దమ్మలు జిల్లా మంత్రులు , ఇరిగేషన్ శాఖా మంత్రి సొంత నియోజక వర్గం లో పంటలు ఎండిపోయిన ఉత్తమ్ కుమార్ రెడ్డి కి సోయి లేదన్నారు. రైతు బంధు ఇయ్యలేదు అన్నోడిని చెప్పుతో కొట్టండి అన్న కోమటి రెడ్డి , మీ వ్యవసాయ శాఖామంత్రే నాకు రైతు బంధు రాలె అంటున్నాడు , ఇప్పుడు మీ మంత్రి ని చెప్పుతో కొడ్తావా ? కేసీఆర్ ఇచ్చిన రైతు బందు , కళ్యాణ లక్ష్మి లు కూడా సక్కగ ఇయ్యకుండా ఇంకా కేసీఆర్ మీద ఇష్టం వచ్చినట్టు మాట్లాడ్తుండు ఈ రండ రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి నువ్ ఒక్కరికి అయినా రైతు భరోసా ఇచ్చినట్టు చూపిస్తే నేను నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు.

### రేవంత్ రెడ్డి హిందువుగా చెప్పకోవడాన్ని

# ఖండిస్తున్నాం... క్షమాపణ చెప్పాలి

- సీఎం పవిత్రమైన అక్షింతలను అవమానిస్తున్నారని ఆగ్రహం
- హిందువుల మనోభావాలను దెబ్బతీశాడని మండిపాటు
- రాజ్యాంగానికి విరుద్ధంగా ముస్లిం రిజర్వేషన్లు అంటున్నారని ఆరోపణ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందువుగా చెప్పుకోవడాన్ని తాము ఖండిస్తున్నామని ఆయన హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పవిత్రమైన అక్షితలను అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నైతికంగా ఆయనకు హిందువుగా చెప్పుకునే అర్హత లేదన్నారు. హిందువుల మనోభావాలను ఆయన దెబ్బతీశారన్నారు. శ్రీరాముడన్నా... హిందూ దేవుళ్లన్నా కాంగ్రెస్ పార్టీకి ఎందుకు అంత ద్వేషమో చెప్పాలని ప్రశ్నించారు.రాజ్యాంగానికి విరుద్ధంగా ముస్లిం రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి సమర్థిస్తున్నారని విమర్శించారు. ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ పాకులాడుతోందని విమర్శించారు. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల పట్ల కాంగ్రెస్ నేతలు అసభ్యపదజాలంతో విరుచుకుపడటం సరికాదన్నారు. తెలంగాణలో మాత్రమే కాదని, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు.

**పట్టు నిలువుకునేందుకు బిజెపి యత్నం :** నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సిట్టింగ్ సీటును కాపాడుకునేందుకు ప్రయత్నిస్తోంది. సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు బిజెపి సీట్ ఖరారు చేయగా ఎట్టి పరిస్థితుల్లోనైనా రెండోసారి గెలుపొందాలని యోచిస్తున్నారు ఇందులో భాగంగా అందరికంటే ముందు ప్రచారాన్ని ప్రారంభించారు ధర్మపురి అరవింద్. ఆర్మూర్ నియోజకవర్గంలో మొదట బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ప్రచారం చేపట్టగా వెంటనే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు అక్కడికి చేరుకుని పోటా పోటీగా ప్రచారం చేపట్టారు.

పలు కుల సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. దీంతో రాజకీయం మరింత వేడెక్కింది. భానుడి ప్రతాపానికి ఉమ్మడి నిజామాద్ జిల్లాలో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నా నేతలు మాత్రం వెనక్కి తగ్గకుండా ప్రచారాలు చేస్తూ మరింత వేడి వుట్టిస్తున్నారు.ఒకరిపై ఒకరు మాటల యుద్ధానికి దిగుతున్నారు. సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తనదైన శైలిలో ప్రత్యర్థులపై విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా విరుచుకుపడుతున్నారు. 75 ఏళ్ల రాజకీయ జీవితంలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ప్రజలకు ఏం చేశారని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీలపై రోజు నిలదీస్తూ వస్తున్నారు. కాంగ్రెస్కు ఓటు వేస్తే ఒక వర్గానికే మేలు జరుగుతుందని విస్తృ ఎతంగా ప్రచారం చేస్తున్నారు.

### నేడు బీసీ జర్నలిస్టుల సమావేశం

# విజయవంతం చేయాలి

### సీనియర్ జర్నలిస్ట్ సిలివేరి శ్రీశైలం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఓబీసీ జర్నలిస్టుల సమస్యలపై హైదరాబాద్ లోని లక్డికాపూల్ సెంట్రల్ కోర్ట్ లో బీసీ జర్నలిస్టుల సమావేశం నిర్వహించబడునని సీనియర్ జర్నలిస్ట్ సిలివేరి శ్రీశైలం తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు లకిడికపూల్ సెంట్రల్ కోర్ట్ హోటల్ లో నిర్వహించబడునని సీనియర్ జర్నలిస్ట్ శిల్వేరి శ్రీశైలం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ హాజరవుతారని తెలిపారు. సమాజాన్ని ప్రభావితం చేసే మేధావి వర్గమైన జర్నలిస్ట్ లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ పరిస్థితులను అధిగమించడానికి జర్నలిస్టుల సమస్యలపై చర్చించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నటువంటి పరిస్థితుల్లో సమాజంలో బీసీ జర్నలిస్టుల పాత్ర, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బీసీ జర్నలిస్టులు హాజరై జయప్రదం చేయాలని సిల్వేరి శ్రీశైలం కోరారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
7 మే 2024


# చంద్రబాబు, ఎల్లో మీడియాపై ఈసీకి వైసీపీ బృందం ఫిర్యాదు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల నియమావళికి విరుద్ధంగా బహిరంగ సభలలో మాట్లాడుతున్న చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని వైసీపీ బృఎందం కోరింది. ఈ మేరకు సోమవారం వెలగపూడి సచివాలయం నందు సీఈవో ముఖేష్ కుమార్ మీనాను కలిసి ఫిర్యాదునందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి సీఎం జగన్ పైన, రాష్ట్ర ప్రభుత్వంపైన కూటమి పార్టీలు విషాన్ని కక్కుతున్నాయని మల్లాది విష్ణు మండిపడ్డారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నానాటికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఇసుక, మద్యం, గంజాయి, గొడ్డలి అంటూ బహిరంగ సభలలో నోటికొచ్చినట్లు మాట్లాడుతూ.. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ను ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా ఈనెల 5 వ తేదీన బహిరంగ సభలలో టీడీపీ అధినేత చేసిన వ్యాఖ్యలు జుగుప్సాకరమని మల్లాది విష్ణు అన్నారు. బచ్చా అని, కొమ్ములు విరుస్తానంటూ తంబళ్లపల్లి సభలో.. అమ్మ మొగుడు అంటూ ధర్మవరం సభలో సభ్యసమాజం తలదించుకునేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వీటిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదును అందజేసినట్లు చెప్పారు. అలాగే అభ్యర్థులను పోలుస్తూ పచ్చ పత్రికలలో వస్తున్న టీడీపీ పెయిడ్ ఆర్టికల్స్ పైనా ఈసీకి ఫిర్యాదును అందజేసినట్లు తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా కూటమి అభ్యర్థులతో కలవడంపై ఈసీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ అంశంపై ఇప్పటికే ఎంపీ అవినాష్ రెడ్డి రిటర్నింగ్ ఆఫీసర్ కు ఫిర్యాదును అందజేసినట్లు తెలిపారు. అలాగే ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా, వాస్తవాలకు భిన్నంగా చేస్తున్న ఫేక్ సర్వే రిపోర్టులపైనా ఎన్నికల సంఘం దృాష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు.

# తెలంగాణలో గాడిదగుడ్డు రాజకీయం

- ఆంధ్రాలో అమరావతికి మట్టి మొకాన కొట్టిన మోడీ
- తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చాడని సీఎం రేవంత్ ఎద్దేవా



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణకు బీజేపీ ఏమిచ్చింది ? గాడిదగుడ్డు ఇచ్చింది అని చెప్పండి అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సభల్లో ప్రజలను అడిగి సమాధానం రాబడుతున్నాడు. ఆంధ్రాలో అమరావతికి మట్టి మొకాన కొట్టిండన్న రేవంత్ తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చాడని ఎద్దేవా చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ రేవంత్ వ్యాఖ్యలపై విరుచుకు పడుతున్నది. కాంగ్రెస్ పాలనలో 2 లక్షల రుణమాఫీ, వరికి క్వింటాలుకు రూ.500 బోనస్, కౌలు రైతులకు రూ.15 వేలు రైతుభరోసా, రైతు కూలీలకు రూ.12 వేలు, విద్యార్థులకు రూ.5 లక్షలు, నిరుద్యోగులకు రూ.4 వేలు, మహిళలకు రూ.2500 మొత్తం ఏడు గాడిద గుడ్లు కాంగ్రెస్ ఇచ్చిందని బీజేపీ విమర్శలు గుప్పిస్తున్నది. ఈ మధ్య ప్రతి ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి గుడ్డు అంశాన్ని ప్రస్తావిస్తున్నాడు. ఇక సోషల్ మీడియాలోనూ కాంగ్రెస్ గాడిద గుడ్డును గట్టిగానే ప్రమోట్ చేస్తోంది. జీఎస్టీ రూపంలో తెలంగాణ నుంచి డబ్బులు వసూలు చేసిందని, తిరిగి తెలంగాణకు గాడిద గుడ్డును ఇస్తుందని చెబుతున్నది. మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ కు నిధులు తరలిస్తుందని కాంగ్రెస్ ప్రచారం చేస్తుంది. ఆ నేపథ్యంలో గుడ్డు రాజకీయం ఎక్కడిదాకా వెళ్తుందోనని రాజకీయ విశ్లేషకులు పరిశీలిస్తున్నారు.

## నన్ను చూస్తే రేవంత్ రెడ్డికి అంత కడుపుమంట ఎందుకు?



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తనను చూస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అంత కడుపుమంట ఎందుకని మహబూబ్ నగర్ లోక్ సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. ముఖ్యమంత్రి తనను టార్గెట్ చేస్తూ మాట్లాడటంతో సోమవారం ఆమె తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి స్థాయి మరిచి తనపై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మహబూబ్ నగర్ ప్రాంతానికి వచ్చినప్పుడల్లా తనను అవమానించేలా మాట్లాడుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి తన రక్తం గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఓట్ల కోసం కొత్త కొత్త మాటలతో కాంగ్రెస్ వాళ్లు ప్రజల్లోకి వస్తున్నారని విమర్శించారు. తనకు వస్తున్న ఆదరణను చూసి రేవంత్ రెడ్డి ఓర్వలేకపోతున్నారన్నారు. రైతుల సాగు నీటి కష్టాలు తీర్చడం కోసం గద్వాల నుంచి హైదరాబాద్ వరకు 11 రోజుల పాటు పాదయాత్ర చేశానన్నారు. పాలమూరు అభివృద్ధి కోసం పని చేసిన తనపై రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నారన్నారు.

# డబుల్ బెడ్ రూంల పేరుతో కేసీఆర్ వంచన

- భారత్‌ను నంబర్‌వన్ చేసిన ప్రధాని మోడీ
- ఫార్మా, పెట్రో కెమికల్స్ రంగాల్లో రెండోస్థానం
- దేశంలో 56 వేల కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం
- పెద్దపల్లి ఎన్నికల సభలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా



తెలంగాణ బ్యూరోప్రతినిధిః డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు తెలంగాణ ప్రజల్ని మోసగించారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆరోపించారు. కేంద్రంలో మూడోసారి మోదీ అధికారంలోకి వస్తే కేసీఆర్ ఇచ్చిన డబుల్ బెడ్ రూం హామీని బీజేపీ పూర్తి చేస్తుందని ఆయన తెలిపారు. నాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్ కేంద్రం అందించిన పీఎంజేవై పథకాన్ని వినియోగించుకోలేకపోయారని, ఇప్పుడు కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి కూడా అదేబాటలో నడుస్తున్నారని ఆయన విమర్శించారు. పెద్దపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో జేపీ నడ్డా మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృాఎత్వంలోని భారత్ ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా మారుతుందని ఆయన చెప్పారు.

ఇప్పటికే ఫార్మా, పెట్రో కెమికల్స్ రంగాల్లో మన దేశం రెండో స్థానంలో ఉందని తెలిపారు. ఇదివరకు మొబైల్ ఫోన్లను విదేశాల నుంచి దిగుమతి చేసుకునేవాళ్లమని, కానీ నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన మేకిన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా స్వదేశంలోనే మొబైల్ ఫోన్ల తయారు చేస్తున్నామని తెలిపారు. మేకిన్ ఇండియా ద్వారా తయారైన మొబైల్ ఫోన్లనే మనం వినియోగిస్తున్నట్లు నడ్డా చెప్పారు.

ఇప్పటివరకు దేశంలో 56 వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించామని, 52 వేల కిలోమీటర్ల మేర రైల్వే లైన్ల విద్యుద్దీకరణ పూర్తయిందని వెల్లడించారు. ప్రపంచంలో భారత దేశ ఆర్థిక వ్యవస్థ ఐదోస్థానంలో ఉందని తెలిపారు. దేశంలో విమానాశ్రయాల సంఖ్య 148 కి పెంచామని, లక్షలాది గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పించినట్లు జేపీ నడ్డా చెప్పారు.

## జీహెచ్ఎంసీలో కదలని ఫైళ్లు

- టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ ఫైళ్లు పెండింగ్‌లో
- కాంగ్రెస్ ప్రభుత్వంలో స్తంభించిన వ్యవహారాలు
- కాంట్రాక్టర్లు, నగర వాసుల ఆగ్రహం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః . తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి జీహెచ్ఎంసీ వ్యవహారాలు స్తంభించాయి. ముఖ్యంగా జీహెచ్ఎంసీలో ఫైళ్ల కదలిక పూర్తిగా నిలిచిపోయింది. అన్ని విభాగా చాలా ఫైళ్లు ముందుకు కదలడం లేదు. లోకేశ్‌కుమార్ ఐఏఎస్ కమిషనర్‌గా ఉన్నప్పుడు కొత్త కమీషనర్‌తో పనులు కదలకపోవడం వేరు. టౌన్ ప్లానింగ్ విభాగం, ఇంజినీరింగ్ విభాగం తదితర విభాగాల నుంచి ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయి.ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు ఇప్పుడు సాకు కావచ్చు.. కానీ గత 6 నెలలుగా కాదు. అధికారుల నిర్లక్ష్యమా..లేక ప్రజా ప్రతినిధుల ఒత్తిడి కారణమా తెలియడం లేదు. దీంతోఇంటి నిర్మాణాల కోసం ధరకాస్తు చేసుకున్న నగర వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా నగర మేయర్ అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరిన నాటి నుంచి ఫైళ్లు ఏమాత్రం కదలడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో నగర వాసులు, కాంట్రాక్టర్లు జీహెచ్ఎంసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మే 13న ఎంపీ ఎలక్షన్లు జరుగనున్నాయి. ఆ తరువాత అయినా..ఫైళ్లు కదులుతాయో లేదో అనుమానం వ్యక్తం చేస్తున్నారు నగర వాసులు. కాగా..హెచ్ఎండీఏలో డైరెక్టర్‌గా పనిచేసిన బాలకృష్ణను అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆయన అక్రమంగా సంపాదించిన వందల కోట్లను అధికారులు జప్తు చేశారు. ఆయన ఉద్యోగాన్ని సస్పెండ్ చేశారు. గతంలో ఆయన అక్రమంగా జారీ చేసిన ఫైళ్లపై ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు.

# కేసీఆర్, ముందు నీ భాష మార్చుకో

- దోపిడీ సొమ్మును కక్కించి ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః 'కేసీఆర్ ముందు నీ భాష మార్చుకో... సిగ్గులేకుండా మాజీ సీఎం హోదాలో ఏమిటా మాటలు? దద్దమ్మలు, సన్నాసులు అంటే చూస్తూ ఊరుకోం. నువ్వు దోపిడీ చేసిన సొమ్మును కక్కించి వాటితోనే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తాం' అని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఎన్నికల కోడ్ పూర్తి కాగానే ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపనలు చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... తెలంగాణలో ఒక్క సీటు కూడా గెలవలేని బీఆర్ఎస్ పార్టీ నుంచి నామా నాగేశ్వరరావు కేంద్రమంత్రి ఎలా అవుతారు? ఏ పార్టీ నుంచి అవుతారు? అని ప్రశ్నించారు. దేశ సంపదను ప్రధాని నరేంద్రమోదీ పెట్టుబడిదారులకు పంచిపెడుతున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అడ్రస్ ఉండదన్నారు. కారు షెడ్డు నుంచి ఇక బయటకు రాదన్నారు. ఓట్లు అడగడం వరకే కాదని, కాంగ్రెస్ గతంలో ఎలా సేవ చేసిందో భవిష్యత్తులో కూడా అలాగే చేస్తుందని హామీ ఇచ్చారు. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ చేతిలో పెడితే అప్పులమయం చేశారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక ఒకటో తారీఖునే జీతాలు ఇస్తున్నామన్నారు. తాము ఇప్పటికే 65 లక్షల మందికి రైతుబంధు ఇస్తే... ఇవ్వలేదంటూ కాకి అరిచినట్లు అరుస్తున్నారని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. అబద్ధాల పునాదుల మీద బ్రతికిన కేసీఆర్ లక్ష్యం మాపై బురదజల్లడమేనని విమర్శించారు. రూ.1400 కోట్లతో ప్రాజెక్టులు కట్టి చుక్క నీరు రాకుండా చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు.

## వైసీపీ అవినీతి కోటల్ని బద్దలు కొడతాం

- దేశంలో అమృత ఘడియలు సాగుతుంటే వైసీపీ పాలనలో రాష్ట్రంలో విష ఘడియలు
- వికసిత్ భారత్ కలలో ఐదు కోట్ల ఆంధ్రులు భాగస్వాములవుతాం
- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వస్తుంది
- రాజమండ్రి ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచార సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్



రాజమహేంద్రవరం, సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం మొత్తం అమృాఎత ఘడియలు కొనసాగుతుంటే ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ పాలనలో విష ఘడియలు సాగుతున్నాయి. రాష్ట్రంలో ఎటు చూసినా ఇసుక, మట్టి దోపిడీ, స్కాములే కనిపిస్తున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూటమిని ముందుండి నడిపిస్తే తప్ప ఈ దోపిడీలు ఆగవు. వికసిత్ భారత్ కలలో ఐదు కోట్ల మంది ఆంధ్రులు నిస్వార్థంగా మీ వెంట నడుస్తామని చెప్పిన వెంటనే ఆశీస్సులు అందచేసిన మోదీకి యావత్ ఆంధ్ర ప్రజానీకం తరపున నమస్కారాలు. రాష్ట్రంలో విష ఘడియల్ని అమృాఎత ఘడియల వైపు తీసుకువెళ్ళేందుకు సంసిద్ధులయ్యారని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం రాజమండ్రిలో నిర్వహించిన ఎన్డీఏ కూటమి బహిరంగ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ నిభారత దేశ సమాజానికి అభివృాఎద్ధితో పాటు గుండె ధైర్యం ప్రధాన మంత్రి శ్రీ మోదీ గారు. శత్రు దేశాల మీద పోరాడగలిగే శక్తి, ముందుకొస్తుంటే నిలువరించే శక్తి ఇచ్చారు. కశ్మీర్ భారత దేశంలో అంతర్భాగం అంటూ ఆర్టికల్ 370ని రద్దు చేసిన బలమైన నాయకులు. దశాబ్ద కాలంలో దేశం వైపు ఒక్క ఉగ్రవాది కన్నెత్తి చూడాలంటే భయపడే పరిస్థితి తీసుకువచ్చారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు యావత్ భారత దేశాన్ని ప్రపంచ చిత్ర పటంలో సగర్వంగా నిలబెట్టిన వ్యక్తి మోదీ . గుంటూరు శేషేంద్ర గారి కవిత చదువుతుంటే నాకు మోదీ గుర్తుకు వస్తారు. మోదీ గొంతెత్తితే ప్రతి భారతీయుడి వెన్ను కదులుతుంది. సంక్షేమ, అభివృాఎద్ధి, ప్రతి ఒక్కరికి ఉపాధి, పరిశ్రమలు, సాగునీరు, తాగునీరు దేశ ప్రజలకు కేంద్రం సగర్వంగా అందిస్తోంది. ఓ వైపు శ్రీ మోదీ గారు అన్నీ ఇస్తుంటే ప్రధాన మంత్రి గారు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం వైసీపీ పథకాలుగా ప్రచారం చేసుకుంటోంది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని వైఎస్సార్ బీమా పథకంగా మార్చి ప్రీమియం చెల్లించకుండా రైతుల్ని ముంచారు. నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదు. కిసాన్ సమ్మాన్ నిధి నుంచి కేంద్రం నిధులు విడుదల చేసినా రైతుల్ని నష్టపరిచారు.

## పొట్టిదొర.. ముఖ్యమంత్రిగా ఎన్ని రోజులుంటావ్?

రేవంత్ రెడ్డిపై మోత్కుపల్లి తీవ్రవిమర్శలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు సోమవారం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'రెడ్డి దొర... పొట్టి దొర... రేయ్ పొట్టి దొరా... నువ్వు మమ్మల్ని బెదిరిస్తావా? మోత్కుపల్లి నర్సింహులు ఇండిపెండెంట్‌గా గెలిచాడు అది అర్థం చేసుకోవాలి. మోత్కుపల్లి ఆరుసార్లు గెలిచాడు అది తెలుసుకోవాలి. నువ్వేదో పీకుడుగాని లెక్క మాట్లాడుతున్నావ్' అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నాకు అపాయింట్‌మెంట్ ఇవ్వవా? దుర్మార్గుడా... నువ్వు మొగోనివా? అన్నారు. కులాల ప్రతిపాదికన సీట్ల విషయం ఒకసారి మాట్లాడుతానంటే తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. నువ్వు ముఖ్యమంత్రిగా ఎన్ని రోజులు ఉంటావ్? నా మాదిగ బిడ్డలు నీకు కర్రుకాల్చి వాత పెడుతారు.. గుర్తుంచుకో అని హెచ్చరించారు. ఎవడ్రా నువ్వు... మా జాతిని తొక్కేసే కుట్ర చేస్తున్నావని భగ్గుమన్నారు. ఏబీసీడీ వర్గీకరణ గురించి పార్లమెంట్‌లో మాట్లాడకుండా కుట్ర చేస్తున్నాడని ముఖ్యమంత్రిపై ఆరోపణలు చేశారు. 80 లక్షలున్న మాదిగలకు ఒక్క టికెట్ ఇవ్వకుండా, పట్టుమని 10 మంది లేని వేరే కులాలకు టికెట్ ఇస్తావా అని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ రకంగా ఇది సమన్యాయమో చెప్పాలన్నారు. దీనిని ఏ రకంగా సమర్థించుకుంటావ్? అని ప్రశ్నించారు. పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తాడని... కానీ చేసేది శూన్యమన్నారు. రేవంత్ రెడ్డి చేతకాని వెధవ అంటూ ఘాటు పదజాలం ఉపయోగించారు.

# బీజేపీ తెలంగాణకు చేసింది ఏమీ లేదు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పదేళ్ల పాటు దేశాన్ని పరిపాలించిన బీజేపీ తెలంగాణకు చేసింది ఏమి లేదని.. రాష్ట్రానికి ఇచ్చింది గాడిద గుడ్డు మాత్రమే అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రాముల వారిని కూడా బీజేపీ రాజకీయాల్లోకి తెచ్చిందని విమర్శించారు. తలంబ్రాల పేరుతో మరోసారి అధికారంలోకి రావాలని బీజేపీ కలలుకంటోందన్నారు. 400 సీట్లు బీజేపీకి ఇస్తే రాజ్యాంగాన్ని మార్చుతుందని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చితే రిజర్వేషన్లను ఎత్తివేస్తుందని వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నాయకులు నోరు తెరిస్తే పచ్చి అబద్ధం చెప్తారని మంత్రి మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రజలను ప్రలోభపెట్టి ఏడు లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. భట్టి విక్రమార్క ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల సొమ్ము లక్షన్నర కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర ఉందని విమర్శించారు. కృష్ణా నీళ్లను ఆంధ్రకు ఇచ్చింది నిజమా కాదా అని ప్రశ్నించారు. కరెంట్ ఒక్క నిమిషం కూడా ఎక్కడా పోలేదని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల తరువాత తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఉండదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఏ అధికారంతో ఢిల్లీ పోలీసులు తెలంగాణలో దిగారు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీజేపీపై కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి ఫైర్ అయ్యారు. ఏ అధికారంతో ఢిల్లీ పోలీసులు తెలంగాణలో దిగారు? అని ప్రశ్నించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ తడాఖా ఏంటో చూపిస్తామన్నారు. ఏ హక్కుతో గాంధీ భవన్ వచ్చి తమ వాళ్లపై కేసులు పెడుతున్నారని నిలదీశారు. బీజేపీ వాళ్ళకి దమ్ముంటే ప్రజ్వల్ రేవణ్ణను పట్టుకోవాలన్నారు. నీరవ్ మోదీ, చాక్సీ పారిపోయినట్టే రేవణ్ణ పారిపోయారని తెలిపారు. ప్రజ్వల్‌ను బలపరిస్తే తనను బలపర్చినట్టే అని మోదీ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ నాయకులు ఇంత చేస్తుంటే ఎన్నికల అధికారులు సైలెంట్‌గా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిజ్ భూషణ్ అన్ని అరాచకాలు చేస్తే మళ్ళీ టికెట్ ఇచ్చారన్నారు. దేశంలో ఉన్న ముస్లింలకు మోదీ ప్రధాని కాదా? అని ప్రశ్నించారు. చైనా మన గడప తొక్కి ఇంట్లో ఉంటే మోదీ మాట్లాడడం లేదన్నారు. దొంగ సర్టిఫికెట్లు పెట్టుకొని పార్లమెంట్‌కు వస్తున్నారన్నారు. జవాన్లు, రైతులు అనే రెండు పెద్ద సెక్యులర్ ఫోర్సెస్ దేశంలో ఉన్నాయన్నారు. పెద్ద ఛాతీ ఉండడం కాదు. దానిలో గుండె, మనసు కూడా ఉండాలి అంటూ రేణుకా చౌదరి వ్యాఖ్యలు చేశారు.

## కాంగ్రెస్ 15 ఎంపీ సీట్లను గెలుస్తుంది

- బీఆర్ఎస్ బీసీల ద్రోహి.. బీజేపీ చేసింది ఏమీ లేదు
- చేవెళ్లలో రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం
- జాతీయ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేశ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక ఎంపీ సీట్లు గెలుచుకోవడం ఖాయమని జాతీయ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేశ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీసీల ద్రోహి అని, ప్రధాని నరేంద్రమోడీ బీసీ అయినా..బీసీలకు చేసింది ఏమీ లేదన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే జన గణనలో కుల గణన చేపట్టి..రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇవ్వడంతో బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు చెబుతున్నారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివగంత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వడ్డెర సామాజిక వర్గం అభివృాఎద్ధికి బాటలు వేశారని తెలిపారు. మైనింగ్లో 20% కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. అలాగే వడ్డెర ఫెడరేషన్కు నిధులు కేటాయించి, ఆర్థికంగా బలోపేతం చేశారని తెలిపారు.

స్థానిక సంస్థల కోటాలో రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. ఇక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తమ సామాజిక వర్గం మరింత అభివృద్ధి చెందుతుందని భావించామని, కానీ అందుకు భిన్నంగా మాజీ సీఎం కేసీఆర్ మైనింగ్‌లో వాటా ఇవ్వకుండా అన్యాయం చేశారని విమర్శించారు. ఇక తెలంగాణలోని 12 కుల ఫెడరేషన్లను పట్టించుకోలేదని, బడ్జెట్లో నిధులు కేటాయించినా..వాటిని ఫెడరేషన్లకు విడుదల చేయకుండా.. ఆ నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వడ్డెర సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందన్నారు.బీసీ బంధు పథకాన్ని అమలు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే లాభపడ్డారని ఆరోపించారు. అందుకోసమే గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలిపామని, అణగారిన వర్గాల అండతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిందన్నారు. 6 గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ..ప్రజల మన్ననలను పొందుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి నాలుగు నెలలు గడవక ముందే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విషం చిమ్ముతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 12 స్థానాలకు పైగా ఎంపీ సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న రంజిత్ రెడ్డి అత్యంత భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని వేముల వెంకటేశ్ ధీమా వ్యక్తం చేశారు.

# గులాబీ బాస్‌కు కొత్త టెన్షన్

- కేసీఆర్ మెడకు ఉచ్చుగా మారనున్న కేఎంఆర్ వాట్సప్ గ్రూప్?
- పోన్ ట్యాపింగ్ అంశంపై తెలంగాణ పోలీసులు సీరియస్
- సరికొత్త అంశాల్ని గుర్తిస్తున్న అధికారులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేసీఆర్ మెడకు ఉచ్చుగా మారనున్న కేఎంఆర్ వాట్సప్ గ్రూప్? ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అంతకంతకూ సీరియస్ గా మారుతోంది. ఇటీవల కాలంలో వెలుగు చూస్తున్న కొత్త అంశాలు గులాబీ బాస్ కేసీఆర్ కు కొత్త టెన్షన్ ను తీసుకొచ్చేలా చేస్తున్నాయి. తాజాగా అలాంటిదే మరో కొత్త అంశం వెలుగు చూసింది. పోన్ ట్యాపింగ్ అంశంపై సీరియస్ గా ఫోకస్ చేసిన తెలంగాణ పోలీసులు సరికొత్త అంశాల్ని గుర్తిస్తున్నారు. గత ఏడాది చివర్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ.. నాటి అధికార బీఆర్ఎస్ అభ్యర్థుల్ని నియంత్రించాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఒక వాట్సప్ గ్రూప్ కేసీఆర్ మెడకు చుట్టుకునే ప్రమాదం ఉందంటున్నారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేసిన రెండు స్థానాల్లో ఒకటి కామారెడ్డి. ఆ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ప్రత్యర్థులైన కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి వెంకటరమణా రెడ్డిలకు సంబంధించిన అంశాలపై కన్నేసినట్లుగా గుర్తించారు. ఇందుకోసం కామారెడ్డి (కేఎంఆర్) పేరుతో ఒక వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేయటంతో పాటు.. నాటి స్పెషల్ బ్రాంచ్ కు చెందిన అదనపు ఎస్పీ తిరుపతన్నతో పాటు అతని కింద పని చేసిన పలువురు పోలీసులు సాయంగా నిలిచినట్లుగా గుర్తించారు. ఈ వాట్సప్ గ్రూప్ సాయంతో రేవంత్ రెడ్డికి.. వెంకటరమణారెడ్డికి ఆర్థిక వనరులు అందకుండా చేసే ఉద్దేశంతో ప్రణాళికను రచించినట్లుగా గుర్తించారు. అంతేకాదు.. ఈ ఇద్దరు నేతల ప్రధాన అనుచరుల కదలికలపై కన్నేసి.. ఎప్పటికప్పుడు గ్రూప్ లో చర్చించుకోవటం.. తదుపరి చర్యలు ఏమేం చేయాలన్న దానిపై ప్లానింగ్ జరిగేదన్న విషయాన్ని గుర్తించారు. కామారెడ్డి గ్రూప్ తో పాటు పోల్ 2023 పేరుతో మరో వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి.. అక్రమ సొమ్ము జప్తు అయిన వివరాల్ని షేర్ చేసేవారు. ఎవరిపై నిఘా ఉంచాలన్న దానిపైనా ప్లానింగ్ చేసే వారని గుర్తించారు. బీఆర్ఎస్ ప్రత్యర్థుల ప్రొఫైళ్లను సిద్ధం చేయటం.. వారి ఫోన్లను మానిటరింగ్ చేయటం ప్రణీత్ రావు పని కాగా.. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రత్యర్థుల కదలికలపై తిరుపతన్న టీం పర్యవేక్షణ ఉండేదన్న విషయాన్ని తాజా విచారణలో గుర్తించారు. దీంతో.. కాంగ్రెస్.. బీజేపీలకు సంబంధించిన పార్టీ నేతలు ఎవరైనా సొమ్మును తరలిస్తుంటే.. వెంటనే ఆ సమాచారాన్ని షేర్ చేయటం ద్వారా.. టాస్కుఫోర్సుకు సమాచారం అందించి సొమ్మును జప్తు చేయించినట్లుగా గుర్తించారు. ఈ వాట్సప్ గ్రూపులు ఏర్పాటు.. నెట్ వర్కు పర్యవేక్షణ అంశాలు ఎవరి ఆదేశాలతో జరిగాయన్నది ఇప్పుడు కీలకంగా మారింది. అన్ని ప్రశ్నలకు టాస్క్ ఫోర్సు మాజీ ఓఎస్డీ ప్రభాకర్ రావును ఏ1గా చేర్చారు. ఒక మీడియా సంస్థ అధినేత శ్రవణ్ రావును ఏ6గా చూపించారు. ఏ2గా ప్రణీత్ రావును చూపించారు. ప్రభాకర్ రావు.. శ్రవణ్ రావులు విదేశాల్లో ఉంటున్న నేపథ్యంలో.. తాజాగా వారిని పరారీలో ఉన్న నిందితులుగా చూపటం గమనార్హం. వారిద్దరిపై నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విదేశాల్లో ఉన్న వారిని అరెస్టు చేసేందుకు అనుమతి కోరుతూ వారెంట్ ఇష్యూ చేయాలని కోరుతున్నారు. ఒకవేళ కోర్టు అనుమతి లభిస్తే.. ప్రభాకర్ రావు.. ఒక మీడియా అధినేత శ్రవణ్ రావులపైనా రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసే వీలుందని చెబుతున్నారు.

# హిందూపురం ఓటరన్న ఎటువైపు



**హిందూపురం పార్లమెంటు పరిధిలో హిందూపురం, పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, మడకశిర, పెనుకొండ, రాప్తాడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. 7 నియోజకవర్గాల్లో 16,39, 941 మంది ఓటర్లు ఉన్నారు. హిందూపురం నుంచి తెలుగుదేశం తరపున బీకే పార్థసారథి వైసీపీ నుంచి జె. శాంత బరిలో ఉన్నారు.**

## ఎన్టీఆర్ కుటుంబానికి హిందూపురం కంచు కోట



నందమూరి తారకరామారావు కుటుంబానికి హిందూపురం కంచు కోట. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తరువాత ఒక్కసారి కూడా ఓడిపోని ఈ నియోజకవర్గాన్ని అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎలా కైవసం చేసుకోవాలని ఈ ఎన్నికలలో పట్టుదలతో ఉంది. వెనుకబడిన సామాజిక వర్గ ఓటర్లు అత్యధికంగా ఉన్న నియోజకవర్గం ఇది. 2019 నాటి ఎన్నికల్లో రాయలసీమ జిల్లాల్లోని 52 నియోజకవర్గాల్లో టీడీపీ గెలుచుకున్న మూడు స్థానాల్లో ఇదీ ఒకటి హిందూపురంలో మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నందమూరి బాలకృష్ణ బరిలో నిలిచారు. 2019 ఎన్నికల్లో బాలకృష్ణపై వైసీపీ నుంచి ప్రత్యర్థిగా పోటీ చేసిన మహమ్మద్ ఇక్బాల్ తాజాగా తెలుగుదేశంలో చేరారు. ఇక్బాల్ ఓటమితో హిందూపురం వైసీపీ ఇన్‌ఛార్జిగా నియమిస్తూ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. దీంతో వైసీపీలోనే మూడు అసమ్మతి గ్రూపులు తయారై రాళ్లదాడులు చేసుకునే వరకు వచ్చింది. ఈసారి ఎన్నికల్లో వైసీపీ నుంచి దీపిక పోటీలో నిలిచారు. బెంగుళూరులో ఉంటున్న దీపికకు నియోజకవర్గంపై ఏమాత్రం అవగాహన లేదు. అసమ్మతి నేతలు ఆమెకు పూర్తిగా సహకరించట్లేదు. వైసీపీలో అసంతృప్తి జ్వాలలు రేగుతున్న తరుణంలో బాలకృష్ణ హ్యాట్రిక్ సాధిస్తారని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఇండిపెండెంట్ అభ్యర్థిగా పరిపూర్ణానంద స్వామీజీ నామినేషన్ వేయడంతో త్రిముఖ పోరు మొదలైంది. అయితే పరిపూర్ణానంద స్వామీజీ.. బాలకృష్ణ ఓట్లు చీల్చుతారా, లేక వైసీపీ వర్గీయుల ఓట్లు క్యాష్ చేసుకుంటారా అనేది నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది.



## హిందూపురం నాదంటే నాదే....





2019 ఎన్నికలో ఎంపీగా గెలుపొందిన గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియోల వ్యవహారం వైసీపీను ఇరుకున పెట్టడంతో ఆయన్ను పక్కన పెట్టేశారు. మాధవ్ స్థానంలో కర్ణాటకకు చెందిన శాంతను ఈసారి వైసీపీ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. స్థానికేతరాలు కావడంతో ఈమెపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది.

అయితే బళ్లారి ఎంపీగా ఈమె ఒకసారి గెలిచారు కూడా.. అలాగే ఓటమి చెందారు.. శాంతమ్మ ను ఎంపీ అభ్యర్థిగా తీసుకురావడం వెనుక ఆమె సోదరుడు శ్రీరాములు, గాలి జనార్దన్ రెడ్డి మంత్రాంగం ఉందనే విషయం పై చర్చ కూడా జరుగుతుంది.. నేను కూడా లోకల్ .. నాకు ఈ ప్రాంతం పై అవగాహన ఉంది.. వాల్మీకి సామాజిక వర్గం నుంచి నాకు బంధుత్వం ఉంది అంటూ శాంతమ్మ చెబుతోంది.. నేను బళ్లారిలో పుట్టినా.. నా వివాహం గుంతకల్లు వ్యక్తితో జరిగింది.. కాబట్టి ఆంధ్ర నాకు మెట్టినిల్లు అని తాను చెబుతోంది.. ఇక నియోజకవర్గంలో బీసీ సామాజిక ఓటర్ల పై ఆశలు పెట్టుకున్న ఈమెకు సిట్టింగ్ ఎమ్మెల్యేలే పెద్ద రక్ష.. అందులో ప్రధానంగా వైయస్సార్సీపీ పేదల పార్టీ.. ఆ వర్గాలకు సీఎం జగన్మోహన్ రెడ్డి అందించిన పథకాలే తనకు శ్రీరామరక్ష అంటూ ఎంపీ అభ్యర్థి జల దాసరి శాంతమ్మ ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కురబ సామాజిక వర్గానికి చెందిన బీకే పార్థసారథిని తెలుగుదేశం ఎంపీ అభ్యర్థిగా ప్రకటించింది. పార్థసారథి గతంలో తెలుగుదేశం నుంచి రెండు సార్లు ఎంపీగా, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందా మరొకవైపు 1999 ఎన్నికల్లో కూడా బీకే పార్థసారథి హిందూపురం పార్లమెంటు స్థానం నుంచి ప్రాతినిధ్యం వహించారు.. ఇప్పుడు 2024 ఎన్నికల్లో టిడిపి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈయనకు ఈ నియోజకవర్గంలో పూర్తి అవగాహన పట్టు ఉన్న నేపథ్యంలో బీసీ సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువగా ఆదరిస్తారని విశ్వాసం కూడా వ్యక్తం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంపై బాగా పట్టు ఉండటం, ప్రజల్లో మంచి పేరు ఉండటంతో పార్థసారథికి గెలుపు నల్లేరుమీద నడకేనని శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. హిందూపూర్ లో ఉన్న ఏడు నియోజకవర్గాలలో వైసిపి ఒక నియోజకవర్గంలో మాత్రమే విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## రాప్తాడు పరిటాల పరమేనా?





పునర్విభజనలో భాగంగా హిందూపురం పార్లమెంటు పరిధిలో కొత్తగా ఏర్పాడిన మరో నియోజకవర్గం రాప్తాడు. 2009, 2014 సార్వత్రిక ఎన్నికల్లో తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై పరిటాల సునీత పోటీ చేశారు. పరిటాల సునీత ప్రస్తుతం మహిళా శిశు సంక్షేమ, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసిన. ఆమె అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందారు గత ఎన్నికల ఓటమి చవి చూసిన ఆమె మరోమారు పోటీకి దిగారు. మరోసారి పరిటాల సునీతను తెలుగుదేశం బరిలో నిలిపింది. వైసీపీ ఎమ్మెల్యే తోపుదుర్తి అరాచ కాలను ఎండగడుతూ ప్రజాదరణను పొందడంలో సునీత విజయవంత`మ య్యారు. ఈసారి అన్ని సర్వేలు సునీత గెలుపు తథ్యమని స్పష్టం చేస్తున్నాయి.

## పెనుకొండ వరమయ్యేనా?





ఎన్నికల సమరం హోరాహోరీగా జరుగుతున్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో పెనుకొండ ఒకటి. తెలుగుదేశం తరఫున కురబ సామాజిక వర్గానికి చెందిన సవిత పోటీ చేస్తున్నారు. ఈమె ప్రత్యర్థిగా మంత్రి ఉషశ్రీ చరణ్ బరిలోకి దిగారు. అవినీతి, అక్రమాలకు కేరాఫ్ గా మారిన ఆమెకు కళ్యాణదుర్గంలో ఓటమి తప్పదని గుర్తించిన వైసీపీ అధిష్టానం ఉషను పెనుకొండకు బదిలీ చేసి పోటీలో నిలిపింది. ఉషశ్రీ చరణ్ అవినీతి బాగోతాన్ని ఆయుధంగా మలచుకుని సవిత ప్రచారంతో దూసుకుపోతున్నారు. . పెనుకొండ నియోజకవర్గంలో టిడిపి వైసిపి మధ్య హోరాహోరి పోరు ఉంటుందని, టిడిపికి గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సర్వేలు చెబుతున్నాయి.

## పుట్టపర్తి పగ్గాలెవరికి?





2021లో జిల్లా పునర్విభజన జరిగాక పుట్టపర్తి కేంద్రంగా శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పడింది. య-ువతకు ప్రాధాన్యమివ్వాలనే లక్ష్యంతో అభ్యర్థులను ఎంపిక చేసిన తెలుగుదేశం పల్లె రఘునాథరెడ్డి కోడలు పల్లె సింధూరరెడ్డికి అవకాశం కల్పించింది. విద్యావంతురాలైన సింధూర ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోంది. ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డినే వైసీపీ మరోసారి బరిలోకి దించింది. అయితే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ అసంతృప్తి నేతలు పని చేస్తున్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదనే భావన ప్రజల్లోనూ బలంగా ఉంది. పుట్టపర్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆ భవనాల్లో కార్యాలయాలు నిర్వహించడంపై సాయి భక్తుల్లోనూ అసంతృప్తి గూడుకట్టుకుంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే దుద్దుకుంటను ఇంటికి పంపేందుకు ఓటర్లు సిద్ధమయ్యారు.

## మడకశిరలో రాజు గెలుపు సాధ్యమా?



హిందూపురం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గమైన మడకశిర అన్ని విధాలా వెనుకబడిన ప్రాంతం. వైసీపీ ఈర లక్కప్పను బరిలోకి దించింది. తొలుత వీరన్న కుమారుడు డాక్టర్ సునీల్ కుమార్కు తెలుగుదేశం టికెట్ ఇచ్చింది. మడకశిర ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో ఈ నియోజకవర్గంలో వైసీపీకి విజయ



అవకాశాలు కనిపిస్తుడటంతొ సునీల్‌ను తప్పించి ఎమ్మెస్ రాజును బరిలో దింపారు. అభ్యర్థిత్వం చేజారి పోవడంతో సునీల్ కుమార్ తెలుగుదేశం రెబల్ అభ్యర్థిగా మారారు. సమస్యలపై గళమెత్తుతూ ప్రజల్లో మంచి పేరు ఉండటం ఎంఎస్ రాజుకు కలిసొచ్చే అంశం.

## కదిరి నారసింహుని ఆశీస్సులెవరికి?





"ప్రఖ్యాతిగాంచిన కదిరి లక్ష్మీ నరసింహస్వామి కొలువుదీరిన కదిరిలో ఐదేళ్లు వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న సిద్దారెడ్డి ఏ అభివృద్ధి చేయలేదు. అవినీతి ఆరోపణలు, క్యాడర్‌ను పట్టించుకోవవట్లేదనే కారణాలతో సిద్దారెడ్డిని అధిష్టానం పక్కన పెట్టింది. ఆయన స్థానంలో మగ్బూల్ అహ్మద్‌ను బరిలో దింపింది. బెంగుళూరులో వ్యాపారం చేస్తూ కదిరికి దూరంగా ఉన్న మగ్బూల్‌కు వైసీపీ నాయకులతో కనీస పరిచయాలు లేవు. తెలుగుదేశం తరఫున నన్ను పోటీలో నిలబెట్టారు. కదిరిలో తెలుగుదేశానికి గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయి." – కందికుంట వెంకటప్రసాద్, కదిరి టీడీపీ అభ్యర్థి చెప్పుకొస్తున్నారు. కదిరి నియోజకవర్గం లో టిడిపి వైసిపి మధ్య హోరాహోరీ పోరు ఉంటుందని గెలిచే అవకాశాలు టిడిపికే ఎక్కువగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నా రు.

## ధర్మవరంలో మార్పుతప్పదా?






ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న పరిటాల శ్రీరామ్‌కు టికెట్‌ను ఇస్తారని అంతా భావించారు. అయితే పొత్తులో భాగంగా ధర్మవరం టికెట్‌ను భాజపాకు ఇచ్చారు. ఎన్డీయే కూటమి అభ్యర్థిగా ధర్మవరంలో భాజపా నుంచి బీసీ వర్గానికి చెందిన సత్యకుమార్ యాదవ్ పోటీలో నిలిచారు. భూ కబ్జాలు, ఇసుక, మట్టి మాఫియా వెనుక సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఉన్నారన్న ఆరోపణలు వచ్చినప్పటికీ మరోసారి ఆయనకే వైసీపీ టికెట్ కట్టబెట్టింది. గుడ్ మార్నింగ్ పేరుతో ఖాళీ స్థలాలు కాజేశారనే అపవాదును మూటకట్టుకున్నారు. నేతన్నలు, పట్టు చీరల వ్యాపారులను వేధించారన్న ఆరోపణలూ కేతిరెడ్డిపై ఉన్నాయి. వీటన్నిటి ఫలితంగా ఈ సారి ఓటర్లు మార్పు కోరుకుంటున్నారు


# అందుకే మయాంక్ అగర్వాల్‌ను తీసుకున్నాం

ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా సన్రైజర్స్ హైదరాబాద్తో జరుగుతున్న మ్యాచ్లో ముంబై ఇండియన్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ బౌలింగ్కు అనుకూలంగా ఉంటుందనే ఈ నిర్ణయం తీసుకున్నానని ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. ఇది చాలా ఫ్రెష్ వికెట్. కొత్త బంతితో పేసర్లకు అడ్వాంటేజ్ లభించనుంది. ఈ అవకాశాన్ని అందివచ్చుకోవాలనే బౌలింగ్ ఎంచుకున్నా. మా జట్టు తరఫున యువ ప్లేయర్ అన్షుల్ కంబోజ్ అరంగేట్రం చేస్తున్నాడు. మేం ఆడేది పరువు కోసమే. మా పేరు నిలబెట్టుకోవడానికి. కష్టాల్లోనూ మాకు అండగా నిలిచిన అభిమానులను సంతోషపరిచేందుకు ఆడుతున్నాం.

'అని హార్దిక్ పాండ్యా తెలిపాడు. మరోవైపు తమ జట్టులోనూ కీలక మార్పు చేశామని సన్రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలిపాడు. మయాంక్ అగర్వాల్ తుది జట్టులోకి వచ్చాడని చెప్పాడు. 'మయాంక్ అగర్వాల్ రీఎంట్రి ఇచ్చాడు. అతను మూడో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. ఈ మ్యాచ్లో ద్యూ కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. అయితే మేం బాగా ఆడి భారీ లక్ష్యాన్ని నమోదు చేస్తాం. మాకు ఇంకా నాలుగు మ్యాచ్లు ఉన్నాయి. ప్లే ఆఫ్స్ చేరాలంటే మేం కనీసం రెండు గెలవాలి. అయితే మేం దాని గురించి పెద్దగా ఆలోచించడం లేదు.'అని కమిన్స్ చెప్పుకొచ్చాడు.

**తుది జట్లు:** సన్రైజర్స్ హైదరాబాద్: అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, మయాంక్ అగర్వాల్, నితీష్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్(కీపర్), అబ్దుల్ సమద్, షెహ్బాజ్ అహ్మద్, మార్కో జాన్సెన్, ప్యాట్ కమిన్స్, భువనేశ్వర్ కుమార్, టీ నటరాజన్
ముంబై ఇండియన్స్: ఇషాన్ కిషన్, రోహిత్ శర్మ, నమన్ ధీర్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, టీమ్ డేవిడ్, అన్షుల్ కంబోజ్, పియూష్ చావ్లా, జస్ప్రీత్ బుమ్రా, నువాన్ తుషారా





## ఎస్ఆర్‌హెచ్ వల్ల చాలా బాధపడ్డాను

సన్రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ తన పట్ల వ్యవహరించిన తీరు తీవ్ర బాధకు గురిచేసిందని ఆ జట్టు మాజీ కెప్టెన్, ఆస్ట్రేలియా డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ అన్నాడు. ఆ జట్టుకు దూరమైన అనంతరం తనను సోషల్ మీడియా వేదికగా బ్లాక్ చేశారని, ఇది తీవ్ర ఆవేదనకు గురి చేసిందని చెప్పాడు. ఆ జట్టు ప్లేయర్గా, కెప్టెన్గా సుదీర్ఘ కాలం ఆడానని, ఛాంపియన్గా కూడా నిలబెట్టానని, కనీసం ఆ గౌరవం కూడా లేకుండా బ్లాక్ చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. 2023లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఐపీఎల్ 2023 సీజన్ మినీ వేలంలో ట్రావిస్ హెడ్ను సన్రైజర్స్ హైదరాబాద్ను కొనుగోలు చేయడంతో వార్నర్.. సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపే ప్రయత్నం చేశాడు. అయితే సన్రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ సోషల్ మీడియా వేదికగా తన అకౌంట్ను బ్లాక్ చేసిందనే విషయం తెలిసి వార్నర్ షాకయ్యాడు. అప్పట్లోనే సన్రైజర్స్ తనను బ్లాక్ చేసిందనే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు. తాజాగా ఈ విషయం గురించి రవిచంద్రన్ అశ్విన్తో జరిగిన చిట్చాట్ షోలో మాట్లాడాడు.

'సన్రైజర్స్ బ్లాక్ చేయడం చాలా బాధకు గురి చేసింది. ఎందుకంటే సన్రైజర్స్ హైదరాబాద్ అభిమానులే దానికి కారణం. నా అభిప్రాయం ప్రకారం ఆటగాళ్లకు అభిమానులతో ప్రత్యేకమైన అనుబంధం ఉంటుంది. సన్రైజర్స్ అభిమానులతో ఉన్న నా బంధం అసాధారణమైనది. వారితో ఇంటరాక్ట్ అవ్వడాన్ని నేను ఓ బాధ్యతగా భావించేవాడిని. అయితే సన్రైజర్స్ హైదరాబాద్ నన్ను ఎందుకు బ్లాక్ చేసిందో నాకు తెలియదు. కానీ ఆ విషయం తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నా. ఇది అత్యంత దారుణమైన పని. ఓ కెప్టెన్ను సీజన్ మధ్యలోనే తప్పించి తుది జట్టులోకి తీసుకోకపోవడం ఏం పద్దతి? జట్టులోకి కుర్రాళ్లకు ఇచ్చే సందేశం ఏంటి? ఇతర ఆటగాళ్లు ఏం అనుకోవాలి? మరి ముఖ్యంగా నన్ను బాగా బాధపెట్టిన అంశం ఇతర ఆటగాళ్లు ఏం అనుకుంటున్నారనేదే. ఆటగాడిగా, కెప్టెన్గా సన్రైజర్స్ హైదరాబాద్ నన్ను ఎంతో అవమానించింది.

'అని డేవిడ్ వార్నర్ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్గా మారింది. ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు డేవిడ్ వార్నర్ను జట్టు నుంచి తప్పించిన సన్రైజర్స్ హైదరాబాద్.. అతని కోసం కనీసం బిడ్ కూడా వేయలేదు. ఐపీఎల్ 2021 సీజన్లో అతని పేలవ ప్రదర్శన నేపథ్యంలో సీజన్ మధ్యలోనే కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించిన సన్రైజర్స్.. ఆ తర్వాత తుది జట్టులోకి కూడా తీసుకోలేదు. కనీసం ప్లేయర్ల డగౌట్కు కూడా అనుమతించలేదు. సన్రైజర్స్ హైదరాబాద్కు సుదీర్ఘ కాలం ప్రాతినిధ్యం వహించిన వార్నర్ 2016లో ఆ జట్టుకు టైటిల్ కూడా అందించాడు.

# చివర్లో ప్యాట్ కమిన్స్ దూకుడు

- గౌరవప్రద స్కోరు సాధించిన సన్ రైజర్స్
- ముంబయి వాంఖడే స్టేడియంలో మ్యాచ్
- టాస్ గెలిచి సన్ రైజర్స్‌కు బ్యాటింగ్ అప్పగించిన ముంబయి ఇండియన్స్
- 20 ఓవర్లలో 8 వికెట్లకు 173 పరుగులు చేసిన సన్ రైజర్స్
- ఆఖర్లో 17 బంతుల్లో 35 పరుగులు చేసిన కమిన్స్



ముంబయి ఇండియన్స్ తో పోరులో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు పరుగుల కోసం చెమటోడ్చింది. వాంఖడే స్టేడియం పిచ్ అనూహ్యరీతిలో బౌలర్లకు సహకరించడంతో, సన్ రైజర్స్ బ్యాటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ కు దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 173 పరుగులు చేసింది. చివర్లో కెప్టెన్ ప్యాట్ కమిన్స్ దూకుడుగా ఆడి అజేయంగా 35 పరుగులు చేయడంతో సన్ రైజర్స్ జట్టు గౌరవప్రదమైన స్కోరు నమోదు చేసింది. 17 బంతులు ఎదుర్కొన్న కమిన్స్ 2 ఫోర్లు, 2 సిక్సులు బాదాడు. అంతకుముందు, ఓపెనర్ ట్రావిస్ హెడ్ 30 బంతుల్లో 48 పరుగులు చేశాడు. ఓసారి అవుటైనా నోబాల్ కావడంతో బతికిపోయినా హెడ్, మరోసారి తుషార క్యాచ్ వదలడంతో లైఫ్ అందుకున్నాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (11), మయాంక్ అగర్వాల్ (5), హెన్రిచ్ క్లాసెన్ (2), అబ్దుల్ సమద్ (3) తక్కువ స్కోర్లకే అవుటయ్యారు. తెలుగుతేజం నితీశ్ రెడ్డి 15 బంతుల్లో 20 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. మార్కో యన్సెన్ 17, షాబాజ్ అహ్మద్ 10 పరుగులు చేశారు. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా 3, లెగ్ స్పిన్నర్ పియూష్ చావ్లా 3, జస్ప్రీత్ బుమ్రా 1, అన్షుల్ కాంభోజ్ 1 వికెట్ తీశారు.

## కలర్‌ఫుల్‌గా టీమిండియా జెర్సీ



టీ20 ప్రపంచకప్ 2024కు సంబంధించిన టీమిండియా జెర్సీని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆవిష్కరించింది. జెర్సీ ఆవిష్కరణకు సంబంధించిన వీడియోను సోమవారం సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ధర్మశాల మైదానంలో జెర్సీ ఆవిష్కరణకు సంబంధించి బీసీసీఐ స్పెషల్ వీడియోను రూపొందించింది. ఈ జెర్సీ ఆవిష్కరణ వీడియోలో కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా ఉన్నారు. టీమిండియా జెర్సీలో మైదానంలో ఉన్న వీళ్లు.. హెలీకాప్టర్ శబ్దం విని పైకి చూడగా.. టీమిండియా జెర్సీ కనిపిస్తున్నట్లు ఈ వీడియోను క్రియేట్ చేశారు. అచ్చం 2019 వన్డే ప్రపంచకప్ తరహాలోనే తాజా జెర్సీ ఉంది. బ్లూ, ఆరెంజ్ కలర్స్తో కలిపి ఉన్న ఈ జెర్సీ కాలర్పై భారత జెండా కలర్స్ ఉన్నాయి. భుజాలపై అడిడాస్ స్ట్రిప్స్ ఉండగా.. చెస్ట్పై బీసీసీఐ సింబల్తో పాటు ఒక స్టార్ ఉంది. 2007 టీ20 ప్రపంచకప్ విజయం సూచికగా ఈ స్టార్ను పెట్టారు. ఈ టీ20 ప్రపంచకప్ జెర్సీ నెటిజన్లను బాగా ఆకట్టుకుంది. జెర్సీ అద్భుతంగా ఉందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. జూన్ 1 నుంచి 29 వరకు అమెరికా, వెస్టిండీస్ వేదికగా ఈ టీ20 ప్రపంచకప్ జరగనుంది. గ్రూప్-ఏలో ఉన్న భారత్ పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడాతో పాటు అమెరికాతో తలపడనుంది. భారత్ తన తొలి మ్యాచ్ను ఐర్లాండ్తో జూన్ 5న న్యూయార్క్ వేదికగా తలపడనుంది. జూన్ 9న దాయాదీ పాకిస్థాన్తో న్యూయార్క్ వేదికగానే అమీతుమీ తేల్చుకోనుంది. ఐపీఎల్ 2024 ముగిసిన వెంటనే టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. అయితే ప్రధాన మ్యాచ్లు ప్రారంభమయ్యే సమయానికి భారత ఆటగాళ్లకు కావాల్సిన విశ్రాంతి లభించనుంది. మే 26న ఐపీఎల్ 2024 ఫైనల్ జరగనుంది. ప్లే ఆఫ్స్ చేరని జట్లలోని ఆటగాళ్లతో టీమిండియా స్పెషల్ క్యాంప్ నిర్వహించే అవకాశం ఉంది. జూన్ 12న అమెరికాతో, జూన్ 15న కెనడాతో ఫ్లోరిడా వేదికగా తలపడనుంది. లీగ్ దశలో టాప్లో నిలిచిన జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. సూపర్ -8లో తొలి నాలుగు స్థానాల్లో నిలిచి జట్లు నాకౌట్ మ్యాచ్లు ఆడుతాయి.

# నెమ్మదిగా ఆడే రోజులు పోయాయి

### కోహ్లీ స్ట్రైక్‌రేట్‌పై వసీం అక్రమ్ కీలక వ్యాఖ్యలు

ఈ తరం టీ20 క్రికెట్లో నెమ్మదిగా ఆడే రోజులు పోయాయని, ఎదుర్కొన్న తొలి బంతి నుంచే హిట్టింగ్ చేయాలని పాకిస్థాన్ మాజీ క్రికెటర్ వసీం అక్రమ్ అన్నాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా విరాట్ కోహ్లీ స్ట్రైక్రేట్ వస్తున్న విమర్శలపై వసీం అక్రమ్ తనదైన శైలిలో స్పందించాడు. స్ట్రైక్ రేట్ విషయంలో విరాట్ కోహ్లీని విమర్శించడం సరికాదన్నాడు. అయితే ఆర్సీబీ పరాజయాల నేపథ్యంలోనే విరాట్ కోహ్లీ స్ట్రైక్ రేట్ చర్చనీయాంశం అవుతుందని వసీం అక్రమ్ అభిప్రాయపడ్డాడు. 'ఆర్సీబీ ఓడిపోవడంతోనే విరాట్ కోహ్లీ స్ట్రైక్రేట్పై విమర్శలు వస్తున్నాయి. జట్టు గెలిచినప్పుడు 100, 150 స్ట్రైక్రేట్తో ఆడినా ఎవరు పట్టించుకోరు. కానీ ఓడితే మాత్రం భూతద్దంలో పెట్టి చూస్తూ విమర్శలు గుప్పిస్తారు. ఆర్సీబీ కెప్టెన్గా విరాట్ కోహ్లీ తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. ఇప్పుడు కూడా అలాంటి ఒత్తిడినే ఎదుర్కొంటున్నాడు. అతను పరుగులు చేస్తున్నా.. ఇతరులు రాణించడం లేదు. అయితే ఒక్కడే మ్యాచ్లు గెలిపించ లేడు. అయితే విరాట్ కోహ్లీని విమర్శించడం సరికాదు. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. కోహ్లీ చాలా క్రికెట్ ఆడాల్సి ఉంది. 16 ఏళ్ల అయిన తర్వాత కూడా నిలకడగా రాణించలేకపోతున్న ఆర్సీబీ తమ ప్రదర్శనపై పునరాలోచన చేయాల్సి ఉంది.

బ్యాటింగ్ బాగానే ఉన్నా.. బౌలింగ్ చాలా బలహీనంగా ఉంది. కొందరు చిన్నస్వామి స్టేడియం చిన్నగా ఉందని చెబుతున్నారు. కానీ ఆ స్టేడియం చిన్నదనే విషయం ముందే తెలుసు కదా..? ఆ మైదానానికి తగ్గట్లు ఆటగాళ్లను తీసుకోవాలి కదా..? నేను 1987లో టెస్ట్ మ్యాచ్ ఆడినప్పటి నుంచి ఆ మైదానం అలానే ఉంది. ఎలాంటి మార్పులు జరగలేదు. టీ20 క్రికెట్లో యాంకర్ రోల్ అనేదానికి చోటు లేకుండా పోయింది. జట్లన్నీ 270 పరుగుల భారీ స్కోర్లు చేస్తున్న పరిస్థితుల్లో 150 స్ట్రైక్రేట్తో ఆడుతున్నా.. నెమ్మదిగానే అనిపిస్తోంది. పిచ్లు, బ్యాటింగ్ ప్రదర్శనలు చూస్తుంటే.. ఎదుర్కొన్న తొలి బంతి నుంచి హిట్టింగ్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది.'అని వసీం అక్రమ్ అభిప్రాయపడ్డాడు.





# రసవత్తరంగా ప్లే ఆఫ్స్ రేసు

### 4 స్థానాల కోసం 9 జట్లు పోటీ

ఐపీఎల్ 2024 సీజన్ కీలక దశకు చేరుకుంది. ఇప్పటికే 54 గ్రూప్ స్టేజ్ మ్యాచ్లు ముగిసాయి. లీగ్ దశలో మరో 16 మ్యాచ్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇప్పటికీ ఒక్క జట్టు కూడా అధికారికంగా ప్లే ఆఫ్స్ బెర్త్ను ఖరారు చేసుకోలేదు. అనూహ్యంగా పుంజుకున్న ఆర్సీబీ కూడా పోటీలో నిలిచింది. కానీ ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ మాత్రం అందరి కన్నా ముందు ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంది. ఇక ప్లే ఆఫ్స్ నాలుగు బెర్త్ కోసం మొత్తం 9 జట్లు పోటీ పడుతున్నాయి. టోర్నీలో ఇంకా 16 మ్యాచ్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ 16 మ్యాచ్లే 9 జట్ల భవితవ్యాలను తేల్చనున్నాయి. ప్రస్తుతం పాయింట్స్ టేబుల్లో కేకేఆర్, రాజస్థాన్ రాయల్స్, సీఎస్కే, సన్రైజర్స్ హైదరాబాద్ టాప్-4 కొనసాగుతున్నాయి. ఈ నాలుగు జట్లలో కేకేఆర్, రాజస్థాన్ రాయల్స్ దాదాపు ప్లే ఆఫ్స్ బెర్త్ను ఖరారు చేసుకున్నట్లే. ఈ రెండు జట్లు మరో విజయం సాధిస్తే.. అధికారికంగా ప్లే ఆఫ్స్ బెర్త్ను అందుకుంటాయి. రాజస్థాన్ రాయల్స్.. ఇంకా నాలుగు మ్యాచ్లు ఆడాల్సింది. ఇందులో ఒక్కటి గెలిచినా.. ఎలాంటి సమీకరణం లేకుండా ప్లే ఆఫ్స్ బెర్త్ను దక్కించుకుంది. రాజస్థాన్ రాయల్స్ ఢిల్లీ, చెన్నై, పంజాబ్, కేకేఆర్తో తలపడాల్సి ఉంది. కేకేఆర్ మిగిలిన మూడు మ్యాచ్లో ఒక్కటి గెలిచినా మరే జట్టుతో సంబంధం లేకుండా ప్లే ఆఫ్స్ చేరనుంది. సీఎస్కే, సన్రైజర్స్ హైదరాబాద్తో పాటు ఐదో స్థానంలో కొనసాగుతున్న లక్నో సూపర్ జెయింట్స్ మరో రెండు మ్యాచ్లు గెలవాల్సి ఉంది. విజయం సాధించడమే కాకుండా మెరుగైన రనట్ సాధించాల్సి ఉంది. ఆరో స్థానంలో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ టోర్నీలో మిగిలిన మూడు మ్యాచ్లకు మూడు గెలవాల్సి ఉంది. అద్భుతం జరిగితే తప్పా ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్కు ప్లే ఆఫ్స్ చేరే అవకాశాలు లేవు. టాప్-6లో ఉన్న జట్లు మిగతా మ్యాచ్లో ఓడి వెనుకంజలో నిలిస్తేనే.. ఆర్సీబీ, పీబీకేఎస్ రేసులో నిలుస్తాయి. అయితే ఆ జట్లు టోర్నీలో మిగిలిన మూడు మ్యాచ్లకు మూడు గెలవాల్సి ఉంటుంది.

## ప్లేఆఫ్స్ ముంగిట సీఎస్‌కే బిగ్ షాక్



ఐపీఎల్-2024లో ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగుతోంది. టాప్-2లో ఉన్న కోల్కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ తదుపరి దశకు చేరుకోవడం దాదావు ఖాయమైంది. మిగిలిన రెండు స్థానాల కోసం ముంబై ఇండియన్స్ మినహా మిగిలిన జట్లన్నీ పోటీలో ఉన్నాయి. ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్, సన్రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య తీవ్ర పోటీ నెలకొననుంది. అయితే ఈ కీలక సమయంలో సీఎస్కేకు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ పేసర్ పతిరనా సీజన్ మొత్తానికి దూరం కానున్నాడు.

తొడకండరాల గాయం కారణంగా తిరిగి తన స్వదేశానికి వెళ్లనున్నాడు. ఈ శ్రీలంక స్టార్ బౌలర్ ఐపీఎల్ 2024లో ఆరు మ్యాచ్లే ఆడాడు. కానీ 13 వికెట్లతో సత్తాచాటాడు. ఏ దశలో అయినా ప్రత్యర్థికి కళ్లెం వేసి మ్యాచ్ను మలుపు తిప్పే సామర్థ్యం ఉన్న పతిరనా దూరమవ్వడం చెన్నైకి కోలుకోలేని ఎదురుదెబ్బే. చెన్నై సూపర్ కింగ్స్ పేసర్ మతీషా పతిరణా తొడకండరాల గాయంతో బాధ పడుతున్నాడు. చికిత్స కోసం అతడు తిరిగి శ్రీలంకకు వెళ్తున్నాడు" అని సీఎస్కే ప్రకటన విడుదల చేసింది. అయితే పతిరనా వీసా ప్రక్రియ కోసం ఇటీవలే స్వదేశానికి వెళ్లి తిరిగి జట్టుతో చేరాడు. ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్తో ఆదివారం జరిగిన మ్యాచ్లో పాల్గొనడానికి వచ్చాడు. కానీ గాయంతో అతను దూరమయ్యాడు. సీఎస్కే ఇప్పటికే విదేశీ ఫాస్ట్ బౌలర్ ముస్తాఫిజుర్ను కోల్పోయిన విషయం తెలిసిందే. జింబాబ్వేతో బంగ్లాదేశ్ టీ20 సిరీస్ ఆడుతున్న నేపథ్యంలో ముస్తాఫిజుర్ సీఎస్కే జట్టుకు దూరమయ్యాడు. అతను తిరిగి ఈ సీజన్లో జట్టుతో చేరడం దాదావు అసాధ్యమే. అంతేగాక దీపక్ చాహర్ కూడా ఐపీఎల్ మొత్తానికి దూరమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సొంతమైదానంలో పంజాబ్ కింగ్స్తో జరిగిన మ్యాచ్ మధ్యలోనే చాహర్ నొప్పితో మైదానాన్ని వీడాడు. అనంతరం అతని గాయం తీవ్రమైనదిగా తెలిసింది. పాకిస్థాన్తో సిరీస్ సందర్భంగా ఇంగ్లండ్ ఆల్రౌండర్ మొయిన్ అలీ కూడా జట్టును త్వరలో వీడనున్నాడు. దీంతో ప్లేఆఫ్స్ ముంగిట సీఎస్కేకు వరుసగా ఊహించని షాక్లు ఎదురవుతున్నాయి.

# జడేజా ఆల్‌టైమ్ రికార్డు

### ధోనీని వెనక్కినెట్టి.. యువీతో సమంగా

ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్తో ఆదివారం జరిగిన మ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్ 28 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తమపై వరుసగా అయిదు విజయాలు సాధించిన పంజాబ్ రికార్డుకు చెన్నై ఆల్రౌండ్ షోతో చెక్ పెట్టింది. అంతేగాక ఈ గెలువుతో పాయింట్ల పట్టికలో అయిదో స్థానం నుంచి మూడో స్థానానికి ఎగబాకి ప్లేఆఫ్స్ అవకాశాలు మెరుగుపర్చుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 167 పరుగులు చేసింది. రవీంద్ర జడేజా (46; 26 బంతుల్లో, 34, 26) టాప్ స్కోరర్. రుతురాజ్ గైక్వాడ్ (32; 21 బంతుల్లో, 44, 16), డారిల్ మిచెల్ (30; 19 బంతుల్లో, 24, 16) కీలక పరుగులు సాధించారు. శివమ్ దూబె, ఎంఎస్ ధోనీ ఎదుర్కొన్న తొలి బంతికే పెవిలియన్కు చేరారు. పంజాబ్ బౌలర్లలో రాహుల్ చాహర్ (3/23), హర్షల్ పటేల్ (3/24) చెరో మూడు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం ఛేదనలో 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 139 పరుగులే చేసింది. ప్రభ్సిమ్రాన్ సింగ్ (30; 23 బంతుల్లో, 24, 26), శశాంక్ సింగ్ (27; 20 బంతుల్లో, 44) టాప్ స్కోరర్లు. సీఎస్కే బౌలర్లలో రవీంద్ర జడేజా (3/20) మూడు, సిమర్జీత్ సింగ్ (2/16), తుషార్ దేశ్పాండే (2/35) చెరో రెండు వికెట్లు తీశారు. బ్యాటుతో పాటు బంతితో సత్తాచాటిన జడేజాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది. అయితే ఈ క్రమంలో స్టార్ ఆల్రౌండర్ రవీంద్ర జడేజా అరుదైన రికార్డు సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న ప్లేయర్గా చరిత్రకెక్కాడు. పంజాబ్ కింగ్స్ మ్యాచ్తో కలిపి జడేజా ఖాతాలో 16 అవార్డులు చేరాయి. అంతకుముందు ఈ రికార్డు సీఎస్కే మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ పేరిట మీద ఉండేది. ధోనీ ఇప్పటివరకు 15 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్నాడు. జడేజా, ధోనీ తర్వాతి స్థానాల్లో సురేశ్ రైనా, రుతురాజ్ గైక్వాడ్, మైకేల్ హస్సీ ఉన్నారు. రైనా 12 సార్లు, రుతురాజ్ 11 సార్లు, హస్సీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్నారు.



కాగా, జడేజా మరో రికార్డు నెలకొల్పాడు. ఐపీఎల్లో ఓ మ్యాచ్లో 40+ పరుగులు, 3+ వికెట్లు అత్యధిక సార్లు సాధించిన ఆల్రౌండర్ల జాబితాలో షేన్ వాట్సన్, యువరాజ్ సింగ్లతో కలిసి జడేజా అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ ముగ్గురు ఈ ఘనతను మూడు సార్లు సాధించారు.

## డ్రెస్సింగ్ రూమ్‌లో నాతో గొడవకు దిగారు




లక్నో సూపర్ జెయింట్స్తో జరిగిన మ్యాచ్లో కోల్కతా నైట్ రైడర్స్ 98 పరుగుల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. ఈ గెలువుతో పాయింట్ల పట్టికలో కేకేఆర్ అగ్రస్థానానికి ఎగబాకింది. 11 మ్యాచ్లో ఎనిమిది గెలిచి 16 పాయింట్లతో ప్లేఆఫ్స్ ముంగిట నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్కతా నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 235 పరుగులు చేసింది. సునీల్ నరైన్ (81; 39 బంతుల్లో, ) విధ్వంసం సృష్టించారు. అయితే హ్యాట్రిక్ విజయాలతో జోరుమీదున్న తమ జట్టును ఓ సమస్య వేధిస్తోందని మ్యాచ్ ముగిసిన అనంతరం కేకేఆర్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ చెప్పాడు. గత ఆరు మ్యాచ్లో టాస్ ఓడిపోయామని, దీంతో డ్రెస్సింగ్ రూమ్లో ఆటగాళ్లంతా తనతో గొడవకు దిగుతున్నారని శ్రేయస్ ఫన్నీగా చెప్పాడు. గెలువులో కీలక పాత్ర పోషించిన తమ ఓపెనర్లను కొనియాడాడు. "గత ఆరు మ్యాచ్ సందర్భాల్లో డ్రెస్సింగ్ రూమ్లో విధ్వంసం జరిగింది. టాస్లు వరుసగా ఓడిపోతున్న నేపథ్యంలో మా ఆటగాళ్లంతా నా దగ్గరకు వచ్చి అసలు ఏం జరుగుందని నిలదీశారు. అయితే మేం విజయాలు సాధిస్తున్నాం. అదే ముఖ్యం. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. ఇక్కడ 200 మంచి స్కోరు. మేం కాస్త ఎక్కువ పరుగులే చేశాం" "మా ఓపెనర్లు నరైన్, సాల్ట్ అదిరే ఆరంభాన్ని ఇచ్చారు. అద్భుతంగా ఆడుతున్నారు.

## ముంబై చేతిలో ఎస్ఆర్‌హెచ్ ఓడితే పరిస్థితేంటి?



ఐపీఎల్-2024లో ప్రీక్లైమాక్స్ ఫైట్ మొదలైంది. ప్లేఆఫ్స్కు అర్హత సాధించడం కోసం అన్ని జట్లు తీవ్రంగా పోటీపడుతున్నాయి. ఇప్పటికే 16 పాయింట్లు సాధించిన కోల్కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ తదుపరి దశకు చేరుకోవడం దాదావు ఖాయమైంది.అయితే అంతిమంగా టాప్-2లో నిలవాలని కేకేఆర్, ఆర్ఆర్ భావిస్తున్నాయి. పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిస్తే ఫైనల్కు చేరుకోవడానికి అదనపు అవకాశం లభించనుండటంతో మిగిలిన మ్యాచ్లను కూడా కోల్కతా, రాజస్థాన్ సీరియస్గా తీసుకోనున్నాయి. అయితే మిగిలిన రెండు స్థానాల కోసమే అసలు పోటీ మొదలైంది. చెన్నై సూపర్ కింగ్స్, సన్రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్ తలో 12 పాయింట్లతో సమానంగా ఉన్నాయి. కానీ నెట్ రన్ రేట్ మెరుగ్గా ఉండటంతో పాయింట్ల పట్టికలో లక్నోపైన సీఎస్కే, ఎస్ఆర్హెచ్ వరుసగా ఉన్నాయి. అయితే ఈ మూడు జట్లలో సన్రైజర్స్కే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఎలా అంటే చెన్నై, లక్నో ఇప్పటికే 11 మ్యాచ్లు ఆడాయి. కానీ హైదరాబాద్ 10 మ్యాచ్లు మాత్రమే ఆడింది. ఇవాళ వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్ను ఎదుర్కోనుంది. ఈ పోరులో ముంబైపై ఎస్ఆర్హెచ్ గెలిస్తే ప్లేఆఫ్స్ అవకాశాలు మరింత మెరుగైనట్లే. ఒకవేళ ముంబై చేతిలో ఓటమిపాలైతే సన్రైజర్స్ పరిస్థితేంటని ఆరెంజీ ఆర్మీలో ఆందోళన పెరిగింది. అయితే అనుకోకుండా ఓటమిపాలైనప్పటికీ తెలుగు జట్టుకు ప్లేఆఫ్స్ అవకాశాలు మెరుగ్గానే ఉంటాయి. ఎలా అంటే తర్వాత జరగనున్న మూడు మ్యాచ్లను ఎస్ఆర్హెచ్ సొంతమైదానం అయిన ఉప్పల్ స్టేడియంలోనే తలపడనుంది. సొంతగడ్డపై ఆడటం హైదరాబాద్కు కచ్చితంగా అదనపు బలాన్ని చేకూరుస్తోంది. ముంబైపై గెలవకపోయినా ఉప్పల్లో జరగనున్న మూడు మ్యాచ్లో కనీసం రెండు గెలిచినా 16 పాయింట్లతో మెరుగైన నెట్రన్రేటుతో సులభంగా ప్లేఆఫ్స్కు చేరుకుంది. అంతేగాక మిగిలిన మ్యాచ్లో తలపడే లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్ జట్లతో పోలిస్తే బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఎస్ఆర్హెచ్ ఎంతో బలమైనది. దీంతో మన తెలుగు జట్టు ఈసారి ప్లేఆఫ్స్కు వెళ్లడం దాదావు ఖాయమే.

# దూమ్ ధామ్ గా దర్శకరత్న డి.ఎన్.ఆర్. ఫిల్మ్ అవార్డ్స్



దర్శకరత్న దాసరి 77వ జయంతిని పురస్కరించుకుని శిల్పకళావేదికలో దర్శకరత్న డి.ఎన్.ఆర్. ఫిల్మ్ అవార్డ్స్ ఘనంగా జరిగింది. సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిత్రసీమకు ఎటువంటి సహకారం కావాల్సినా తెలంగాణా ప్రభుత్వం ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. దాసరి లెజండరి పురస్కారాలను ఆయన అందించారు. మరో ముఖ్య అతిథి, దాసరి లెజండరీ నటుడు అవార్డు అందుకున్న డాక్టర్ మోహన్ బాబు మాట్లాడుతూ దర్శకకులానికి గౌరవం తెచ్చిన వ్యక్తి దాసరి. ఆయన పేరిట నెలకొల్పిన అవార్డు అందుకోవడం గర్వంగా భావిస్తున్నాను అన్నారు. ప్రముఖ దర్శకులు కోదండరామిరెడ్డి దాసరి లెజండరి డైరెక్టర్ అవార్డు, లెజండరీ ప్రొడ్యూసర్ అవార్డు అల్లు అరవింద్, లెజండరీ డిస్ట్రిబ్యూటర్ అవార్డు దిల్ రాజు, ప్రముఖ నటులు మురళీమోహన్ దాసరి లెజండరి ఫిలాంత్రఫిస్ట్ అవార్డు, లెజండరీ స్టోరీ రైటర్ అవార్డ్ పరుచూరి బ్రదర్స్ తరవున పరుచూరి గోపాలకృష్ణ, లెజండరీ ఎగ్జిబిటర్ అవార్డు సునీల్ నారంగ్, లెజండరీ లిరిక్ రైటర్ అవార్డు చంద్రబోస్ తరవున వారి సతీమణి సుచిత్ర చంద్రబోస్, లెజండరీ జర్నలిస్ట్ అవార్డు మాడభూషి శ్రీధర్ అందుకున్నారు. దాసరికి ఎంతో ఇష్టమైన పవన్ కళ్యాణ్ కి దాసరి ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయని ఈ సందర్భంగా అల్లు అరవింద్ పేర్కొన్నారు. బంట్రోతు భార్యతో తనను నిర్మాతను చేసింది దాసరి గారే అని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావు, సీనియర్ దర్శకులు ధవళ సత్యం, సీనియర్ నటీమణి రోజా రమణి, ఎస్.వి.కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి, ఎన్. శంకర్, వీరశంకర్, దామోదర్ ప్రసాద్, ప్రసన్నకుమార్, అనిల్ వల్లభనేని, దొరైరాజ్, సి.హెచ్.సుబ్బారెడ్డి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ఆచంట గోపినాద్, మల్లిడి సత్యనారాయణరెడ్డి, సుచిర్ ఇండియా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డైరెక్టర్స్ సమక్షంలో సత్య ట్రైలర్

శివమ్ మీడియా నిర్మాణ సంస్థ నుండి తొలి సినిమా సత్య ట్రైలర్ 8 మంది దర్శకుల చేతుల మీదగా రిలీజ్ అయ్యింది. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లు, టీజర్ కు ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభించింది. ఈ సినిమా మే 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నట్టు చిత్ర బృందం తెలిపారు. డైరెక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ : హమరేష్ చూడడానికి జి.వి. ప్రకాష్ లాంచ్ అయినప్పుడు ఎలా ఉన్నాడో



అలా ఉన్నాడు. నిర్మాత శివ మల్లాల నాకు నా కెరీర్ మొదలుపెట్టినప్పటి నుండి తెలుసు, నన్ను జనాలకి చూపించడానికి ఫొటోస్ తీసేవారు, నా మొహమాటాన్ని కూడా దాటి శివ కోసం ఫొటోస్ దిగేవాడిని. ఆయనకి ఈ సినిమా పెద్ద సక్సెస్ ని తీసుకుని రావాలని కోరుకుంటున్నాను సినిమాలో సరస్వతి ఉన్నారు కాబట్టి, ఈ సినిమాతో మా శివ మల్లాల కి లక్ష్మి కూడా రావాలి అని కోరుకుంటున్నాను అన్నారు.నిర్మాత శివ మల్లాల మాట్లాడుతూ : నేను సినిమా చేస్తున్నప్పుడు నాకోసం ఇంత మంది వచ్చి సపోర్ట్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. జస్ట్ ఈ సినిమా చూసి రివ్యూ చెప్దామని అనుకున్నాను, కానీ సినిమా చూడగానే నాకు బాగా నచ్చింది వెంటనే వాలి మోహన్ దాస్ కి కాల్ చేసి అప్రిషియేట్ చేశాను, తెల్లవారుజామున 4 గంటలకి వాలికి నేను అడ్వాన్స్ ఇచ్చాను. జస్ట్ ట్రైలర్ లాంచ్ అనే మాట చెప్పడం కోసం ఎనిమిది మంది డైరెక్టర్స్ వచ్చారు అంటే చాలా హ్యాపీగా అనిపించింది. నేను ఫోటోగ్రాఫర్ గా స్టార్ట్ అయ్యి ప్రొడ్యూసర్ వరుకు వచ్చాను అంటే అది కేవలం నాకు నా కెరీర్ ముందు నుండి సపోర్ట్ చేసిన వాళ్ళు చాలా మంది ఉన్నారు. నాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్. 10న సత్య సినామా వస్తుంది. అందరూ తప్పకుండా చూడండి అని అన్నారు.

# రాజుయాదవ్ ట్రైలర్ ఎంటర్ టైన్మెంట్, ఎమోషన్స్ అద్భుతంగా వున్నాయి

బుల్లి తెర కమల్ హాసన్గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్ టైనర్ 'రాజు యాదవ్' తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చర్మ్మ డ్రీమ్స్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై కె. ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ను నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, రాజు యాదవ్ చూడు, థిస్ ఈజ్ మై దరిద్రం పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. రాజుయాదవ్ మే 17న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ సినిమా ట్రైలర్ విడుదల చేశారు. సూపర్ హీరో తేజ సజ్జా ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్ని గ్రాండ్గా లాంచ్ చేశారు. కామెడీ, లవ్, ఎమోషనల్ ఎలిమెంట్స్ తో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. రాజు (గెటప్ శ్రీను) క్రికెట్ ఆడుతుండగా మొహానికి బాల్ తగులుతుంది. అప్పటి రాజు మొహం స్మైలీగా మారిపోతుంది. ఎలాంటి పరిస్థితుల్లోనైన



నవ్వు మొహమే వుంటుంది. మళ్ళీ మాములు దశకు రావాలంటే ఆపరేషన్ చేయాలి. దానికి డబ్బు కావాలి. మరి ఆపరేషన్కు సరిపడా డబ్బు సమకూరిందా? స్మైల్ ఫేస్తో రాజు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకున్నాడు? తన లవ్ లైఫ్ ఏమయింది? ఇవన్నీ చాలా హిలేరియస్గా ఎమోషన్ హత్తుకునేలా చూపించబోతున్నారని ట్రైలర్ చూస్తే అర్ధమౌతోంది. గెటప్ శ్రీను పెర్ఫార్మెన్స్ ఎక్స్ ట్రార్డినరీగా వుంది. విలక్షణమైన క్యారెక్టర్ లో చాలా అద్భుతంగా నటించాడు. దర్శకుడు కృష్ణమాచారి కొత్త కాన్సెప్ట్తో హోల్సమ్ ఎంటర్ టైనర్ని రియలెస్టిక్గా అందిచబోతున్నాడని ట్రైలర్ చుస్తే అర్ధమౌతోంది. నేపథ్య సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కెమరా పనితనం, టెక్నికల్ వాల్యూస్ ఉన్నతంగా వున్నాయి. మొత్తానికి ట్రైలర్ సినిమాపై మరింత క్యురియాసిటీని పెంచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ సూపర్ హీరో తేజ సజ్జా మాట్లాడుతూ.. శ్రీనుగారు జాంబిరెడ్డి చిత్రం నుంచి పరిచయం. తను విలక్షణమై నటుడు. జాంబిరెడ్డిలో కళ్ళు మూసుకొని నటించారు. హనుమాన్ లో పళ్ళ సెట్ పెట్టుకొని నవ్వించారు. ఏదైనా ఒక సమస్య వుంటే ఆయన అద్భుతంగా నటిస్తారు. రాజు యాదవ్ లో నవ్వుతూనే వుండాలనే సమస్య వుంది. ఖచ్చితంగా అదరగొట్టివుంటారు. ఇది చాలా మంచి కథ. ఒక అర్ధవంతమైన సినిమాకి కామెడీ జోడిస్తే అది పెద్ద సినిమా అవుతుంది. అర్ధవంతమైన ఎమోషన్స్ తో మీనింగ్ ఫుల్ మూవీ ఇది. ఇలాంటి సినిమా చేసిన టీం అందరికీ అల్ ది బెస్ట్. శ్రీను గారు చాలా మంచి వ్యక్తిత్వం వున్న మనిషి. సినిమా కోసం అహర్నిశలు కష్టపడతారు. పక్కన వున్న నటులని కూడా సపోర్ట్ చేస్తారు.

# సలార్2 ... రిస్కే



రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన సలార్ మూవీకి థియేటర్స్ లో యావరేజ్ టాక్ వచ్చింది. భారీ బడ్జెట్ తో హోంబలే ఫిలిమ్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. మంచి అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకి వచ్చిన సలార్ ఆ క్రేజ్ ను ఎక్కువ రోజులు కొనసాగించలేకపోయింది. బాహుబలి2 తర్వాత ప్రభాస్ నుంచి వచ్చిన చిత్రాలలో ఇది బెస్ట్ అనే అభిప్రాయం వ్యక్తం అయినప్పటికి పూర్తి స్థాయిలో మాత్రం క్లిక్కవ్వలేదు అనే టాక్ వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ 700+ కోట్లకి పైగా కలెక్షన్స్ రాబట్టింది. చిత్ర యూనిట్ వెయ్యి కోట్ల కలెక్షన్స్ వస్తాయని అంచనా వేసింది. ఆ టార్గెట్ ని సలార్ రీచ్ కాలేకపోయింది. ఈ చిత్రానికి పోటీగా షారుఖ్ ఖాన్ డంకీ మూవీ రిలీజ్ అయ్యింది. ఆ సినిమా ఇంపాక్ట్ సలార్ కలెక్షన్స్ పై పడింది. అదే సమయంలో సినిమా కూడా పూర్తిస్థాయిలో ప్రేక్షకులని మెప్పించలేదు. కేజీఎఫ్ సిరీస్ తో ప్రశాంత్ నీలా ఇంపాక్ట్ క్రియేట్ చేశాడు. ఈ కారణంగా సలార్2 పైన భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. ప్రశాంత్ నీల్ మొదటి చిత్రం ఉగ్రం సినిమానే సలార్ గా రీమేక్ చేశారనే టాక్ ప్రచారం అయ్యింది. బడ్జెట్ ఎక్కువ ఖర్చు పెట్టి ఖాన్సార్ అనే ఒక ఫిక్షనల్ మాఫియా సిటీ క్రియేట్ చేసి ఆ బ్యాక్ డ్రాప్ లో సలార్ ని గ్రాండ్ స్కేల్ పై చూపించారని కామెంట్స్ వినిపించాయి. ఇది కూడా సినిమాపై నెగిటివిటీ పెరగడానికి కారణం అయ్యింది. కన్నడంలో అయితే సలార్ మూవీ బిగ్గెస్ట్ డిజాస్టర్ గా మారింది. అయితే ఇప్పుడు సలార్ కి సీక్వెల్ గా శౌర్యంగ పర్వం తెరకెక్కించే పనిలో ప్రశాంత్ నీల్ ఉన్నారు. సలార్ కంటే ఎక్కువ బడ్జెట్ ఈ సీక్వెల్ కి పెట్టాల్సి ఉంటుందంట. సలార్ ఏవరేజ్ కావడంతో సలార్ 2పై ప్రేక్షకులకి పెద్ద ఆసక్తి కనిపించడం లేదు. అందుకే భారీ బడ్జెట్ ఖర్చు పెట్టి సలార్ 2 చేయడం రిస్క్ అవుతుదనే ఆలోచనలో నిర్మాత విజయ్ కిరంగదూర్ ఉన్నారంట. అయితే సలార్ క్లైమాక్స్ లో ప్రశాంత్ నీల్ చాలా ప్రశ్నలకి సమాధానాలు చెప్పకుండా విడిచి పెట్టాడు. ఈ నేపథ్యంలో పార్ట్ 2 కచ్చితంగా హై లెవెల్లో డిజైన్ చేయాలని అనుకుంటున్నారు. మరి బడ్జెట్ విషయంలోనే దర్శక, నిర్మాతల మధ్య చర్చల కారణంగా మూవీ షూటింగ్ ఆలస్యం అవుతుందని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోన్న మాట. మరి ప్రశాంత్ నీల్ పార్ట్2తో ఇటు నిర్మాతను అటు అభిమానులను సాటిస్ఫై చేయగలడా వేచి చూడాలి మరి.



# యూరప్ ట్రిప్‌లో సమంత

ఫోటోషాప్, మార్ఫింగ్ పర్యవసానం నటీమణులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెడుతున్న సంగతి తెలిసిందే. టెక్నాలజీ వృద్ధితో ఇది మరింత సమస్యాత్మ కంగా మారింది. నేడు పాపులర్ స్టార్ లకు సంబంధించిన అశ్లీల ఫోటోలు, వీడియోలు అంతర్జాలంలో వైరల్ అవుతుంటే అది అభిమానుల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. ఏఐ టెక్నా లజీ రాకతో ఇది మరింత పరాకాష్టకు చేరుకుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పుడు అందాల సమంత రూత్ ప్రభు మార్ఫింగ్ ఫోటో ఒకటి అంతర్జాలంలో వైరల్గా మారింది. ఈ ఫోటోని వీక్షించిన అభిమానులు తమ కోపాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మయోసైటిస్ నుంచి కోలుకున్న సమంత తనకు జరిగిన చికిత్స గురించి ప్రజ లను ఎడ్యుకేట్ చేస్తున్నారు. ఫార్ ఇన్ఫ్రారెడ్ సౌనా అనే వైద్య విధానం, అధునా తన సాంకేతికతతో ఆరోగ్యాన్ని తిరిగి బూస్టప్ చేయడం ఎలానో సామ్ ఇన్స్టా మాధ్యమంలో వెల్లడించారు. కండరాల పనితీరు మెరుగవ్వడానికి అవసర మైన మెరుగైన చికిత్స ఇది. శరీరంలో కొవ్వును తగ్గించి, అనవసర కండ పుష్టిని కరిగించి శరీరాన్ని పునరుజ్జీవింపజేసే ప్రక్రియ ఇది. అదనపు చెమటలు, కీళ్లు, కండరాల నొప్పులను తగ్గిస్తుంది. అయితే ఈ చికిత్సా విధానం గురించి వెల్లడించిన సమంత బాత్ టవల్తో ఉన్న ఫోటోను పోస్ట్ చేయగా, దీనికి మార్ఫింగ్ వెర్షన్ ఫోటో అంతర్జాలంలో వైరల్గా మారింది.

# భలే ఉన్నాడే ఖచ్చితంగా అందరినీ ఎంటర్‌టైన్ చేస్తుంది: హీరో రాజ్ తరుణ్

ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్తో పాన్ ఇండియా సినిమా 'రాజా సాబ్' రూపొందిస్తున్న దర్శకుడు మారుతీ, రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్పై ఎన్వి కిరణ్ కుమార్ నిర్మాణంలో జె శివసాయి వర్ధన్



దర్శకత్వంలో హీరో రాజ్‌తరుణ్ అప్ కమింగ్ మూవీ 'భలే ఉన్నాడే'కి ప్రజెంటర్‌గా వ్యవహరిస్తు న్నారు. మేకర్స్ ఇంతకుముందే ఆహ్లాదకరమైన ఫస్ట్ లుక్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సినిమా టీజర్ను విడుదల చేశారు. దర్శకుడు మారుతి ఈ టీజర్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. చీర కట్టే వృత్తిని ఎంచుకున్న రాధగా రాజ్ తరుణ్ పాత్రను పరిచయం చేయడంతో టీజర్ ప్రారంభమవు తుంది. అతను అమ్మాయిలకు ఆమడ దూరంలో ఉంటాడు. బైక్పై అబ్బాయిలా కూర్చోవడాన్ని కూడా ఇష్టపడడు. అయితే, మనీషా కంద్కూర్ అతనిని ఇష్టపడుతుంది. తనతో ప్రేమలో పడుతుంది. ఈ ప్రేమకథ ఎక్కడ ముగుస్తుంది అనేది కథలో కీలకాంశం.జె శివసాయి వర్ధన్ ఒక యూనిక్ సబ్జెక్ట్ని ఎంచుకుని, రాజ్ తరుణ్ని హిలేరియస్ పాత్రలో ప్రజెంట్ చేశాడు. ఇలాంటి సబ్జెక్ట్ని ఎంచుకున్నందుకు రాజ్ ని అభినందించాలి. అతని కామిక్ టైమింగ్ అద్భుతంగా వుంది. మనీషా కంద్కూర్ కూడా తన గ్లామర్, నటనతో ఆకట్టుకుంది. రాజ్ తరుణ్ స్నేహితుడిగా హైపర్ ఆది కనిపించాడు.

# అబితాబ్ తరువాత నేనే

కంగనా రనౌత్ తన ఎన్నికల ప్రచార ప్రసంగంలో తనను తాను లెజెండ్ అమితాబ్ బచ్చన్తో పోల్చుకుంది. ప్రస్తుతం ఈ టాపిక్ హాట్ టాపిక్గా మారింది. ఇది ఆన్లైన్ చర్చలకు దారితీసింది... క్వీన్ కంగనా రనౌత్ ఎన్నికల ప్రచరంలో తనదైన దూకుడు కొనసాగిస్తోంది. హిమాచల్ ప్రదేశ్ -మండి నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ (బిజెపి) తరవున లోక్సభ ఎన్నికలలో పోటీ చేస్తున్న ఉత్సాహంలో ఉన్న కంగన తన నోటికి ఎదురే లేకుండా పని చెబుతుండడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. రాజకీయారంగేట్రం నేపథ్యంలో క్వీన్ చెలరేగుతోంది. ఉత్సాహభరితమైన ప్రచారం.. సూటిగా మాట్లాడే తత్వంతో ప్రజల్ని విశేషంగా ఆకర్షిస్తోంది. ముఖ్యంగా ఇటీవల జరిగిన ర్యాలీ ప్రసంగం తర్వాత తనను తాను బాలీవుడ్ లెజెండరీ నటుడు అమితాబ్ బచ్చన్తో ధైర్యంగా పోల్చుకుంది. ఆ మేరకు ప్రఖ్యాత బాలీవుడ్ హం గామా ఒక కథనంలో వివరాలను వెల్లడించింది. "సారా దేశ్ హేరాన్ హై, కి వో కంగనా, చాహే రాజస్థాన్ చలీ జౌ, చాహే మై వెస్ట్ బెంగాల్ చలీ జౌ, చాహే మై ఢిల్లీ చలీ జౌ, చాహే మై మణిపూర్ చాలీ జౌ, ఐసా లగ్తా హై కి మైనే ఇత్నా ప్యార్ ఔర్ ఇత్నా సమ్మాన్ ... మే దావే సే హు కే అమితాబ్ బచ్చన్ జీ కే బాద్ ఆజ్ కిసీకో ఇండస్ట్రీ మే మిల్తా హై తో వో ముఝే మిల్తా హై" అని హిందీలో స్పీచ్ ఇచ్చింది కంగన. దీని సారాంశం ఇలా ఉంది. "దేశమంతా ఆశ్చర్యంగా ఉంది... నేను రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ లేదా మణిపూర్ ఎక్కడికి వెళ్లినా అక్కడ చాలా ప్రేమ, గౌరవం ఉన్నట్లు అనిపిస్తుంది. నేడు అమితాబ్ బచ్చన్ తర్వాత పరిశ్రమలో ఎవరికైనా అలాంటి ప్రేమ, గౌరవం లభిస్తే అది నాకే అని నమ్మకంగా చెప్ప గలను" అని ర్యాలీ సందర్భంగా కంగన ఉటంకిం చింది. తన ప్రసంగంలో ఎక్కడా తొట్రు పాటు లేకుండా కంగన ఆశ్చర్యకరమైన వ్యాఖ్యలు చేసింది. క్వీన్ కామెంట్కి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్గా మారింది. నెటిజన్ల నుండి రకరకాల అభిప్రాయాలు దీనిపై వ్యక్తమయ్యాయి. అయితే ఇటీవల వరస బాక్సాఫీస్ డిజాస్టర్లను ఎదుర్కొంటున్న కంగన బాలీవుడ్లోని అత్యంత గౌరవనీయమైన లెజెండరీ నటుడితో తనను తాను పోల్చుకోవడంపై చాలా మంది ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఒక నెటిజన్ ఇలా వ్యాఖ్యానించారు. "కంగన చివరి హిట్ చిత్రం 2015లో వచ్చింది. ఆ తర్వాత హిట్టన్నదే లేదు. ఇటీవల విడుదలైన ధాకడ్ ఘోరంగా ఫ్లాపైంది. ఇంతలోనే ఇప్పుడు రాజకీయ నాయకురాలి అవతారం ఎత్తింది.



# త్వరలో స్ట్రీమింగ్‌కు రెడీ విద్య వాసుల అహం

కొత్తగా పెళ్ళైన కపుల్ డ్రామాలు తెలుగులో ఇప్పటికే కొన్ని వచ్చినప్పటికీ ఈ సినిమా మాత్రం కొంచం ప్రత్యేకం అని చెప్పొచ్చు, రాహుల్ విజయ్ వాసు గా, శివాని రాజా శేఖర్ విద్య పాత్రలో భార్య భర్తలు అని పోస్టర్ లో తెలుస్తుంది. టైటిల్ లో కూడా వివాహం అనే ది హైలైట్



అయ్యేలా ఉంది. ట్యాగ్ లైన్ లాంగ్ లాంగ్ ఈగో స్టోరీ అని ఉంది. ఈ మోడ్రన్ డేస్ లో పెళ్ళైన కూపుల్ మధ్యన ప్రేమతో పాటు ఈగో కూడా మంచి రోల్ ప్లే చేస్తుంది. పోస్టర్ లో చూస్తుంటే భార్య భర్తలు ఇద్దరూ వారీ వివాహ బంధంలో వచ్చే ఈగోలని టిట్ ఫర్ టాట్ గా ప్రయోగిస్తూ ఉంటారు అన్నట్టు అర్థమౌతుంది. ఎటర్నిటీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ లో నవ్య మహేష్, ఏం రంజిత్ కుమార్ కొడాలి, చందనా కట్టా నిర్మాతలుగా, మణికాంత్ గెల్లి దర్శకత్వంలో ఆహా లో త్వరలో రిలీజ్ కాబోతుంది అని చిత్ర యూనిట్ వెల్లడించింది.

# అందాల నందిని వనం



**మిస్ హైదరాబాద్ గా, మిస్ ఆంధ్రప్రదేశ్, మిస్ పాంటలూన్స్ ఫ్రెష్ ఫేస్ ఆఫ్ ది ఆంధ్రప్రదేశ్ గా.. ఇలా ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ నందిని రాయ్. మోడలింగ్ లో సుదీర్ఘ కాలం పాటు రాణించి సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి అలరిస్తుంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా కూడా ఆశించిన స్టార్‌డం దక్కలేదు. అయితే సోషల్ మీడియాలో ఈ అమ్మడు పోస్ట్ చేసే అందాల ఆరబోత ఫోటోలు రెగ్యులర్ గా నెట్టింట వైరల్ అవుతూనే ఉంటాయి.**

అన్ని వర్గాల వారిని నందిని రాయ్ ఆకట్టుకుంటూ ఉంది. తాజాగా మరోసారి నందిని ఇలా బ్లూర్ అండ్ రెడ్ డ్రెస్ కాంబోలో కన్నుల విందు చేసింది. క్లీ వేజ్ షో తో మతి పోగొట్టడంతో పాటు నడుము అందాలను చూపించడం ద్వారా ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఏసీలో కూర్చుని ఉన్నా కూడా ఆ కవ్వించే చూపులతో మతి పోగొడుతుంది. నందిని రాయ్ షేర్ చేసిన అందాల ఫోటో షూట్ వైరల్ అవుతోంది. ఇంతటి అందగత్తెకు నటిగా ఆశించిన స్థాయిలో ఆఫర్లు రాకపోవడం విడ్డూరం. ప్రస్తుతం వెబ్ సిరీస్ ల్లో నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు సీనియర్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు రావచ్చు. బిగ్బాస్ తర్వాత ఈ అమ్మడి జోరు పెరిగింది. ముందు ముందు ఈ అమ్మడు నెట్టింట మరింత వైరల్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.